మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన మనుగడ

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 215 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) గురువారం 5-11-2026 పేజీలు 15 వేల 5/-

అమెరికా కాంగ్రెస్‌లో డెమోక్రాట్‌ల ఆధిపత్యం

వీటో అంటూ ట్రంప్ సంచలన పోస్ట్..



న్యూఢిల్లీ, నవంబర్ 4 : మీడియా టుడే

అమెరికా మధ్యంతర ఎన్నికల్లో డెమోక్రాట్‌లు ఘన విజయం సాధించారు. సెనేట్‌తో పాటు ప్రతినిధుల సభలోనూ మెజారిటీ సాధించి రిపబ్లికన్‌ల ఆధిపత్యానికి తెరదించారు. దీంతో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు రాజకీయంగా కీలక సవాలు ఎదురుకానుంది. వచ్చే రెండేళ్ల పాటు ఆయన ప్రభుత్వ నిర్ణయాలపై డెమోక్రాట్‌లు గట్టి నిఘా పెట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో 'వీటో' అని రాసి ఉన్న ఎరుపు రంగు రిపబ్లికన్ టోపీ ఫొటోను పోస్ట్ చేశారు 2026 నవంబర్ 3న జరిగిన మధ్యంతర ఎన్నికల్లో డెమోక్రాట్‌లు అనూహ్య విజయాలు సాధించారు. తాజా లెక్కల ప్రకారం సెనేట్‌లో 100 స్థానాలకు గాను 53 స్థానాలను గెలుచుకున్నారు. ప్రతినిధుల సభలోనూ మెజారిటీకి అవసరమైన 218 స్థానాల మార్కును దాటి 220 స్థానాలను కైవసం చేసుకున్నారు. దీంతో రెండు సభల్లోనూ డెమోక్రాట్‌లకు ఆధిపత్యం లభించింది. టెక్సాస్, కాన్సాస్, సౌత్ కరోలినా వంటి సంప్రదాయ రిపబ్లికన్ ఆధిపత్య రాష్ట్రాల్లోనూ డెమోక్రాట్‌లు విజయాలు సాధించడం ఈ ఎన్నికల్లో ప్రత్యేకతగా నిలిచింది. నార్త్ కరోలినా, ఒహాయో రాష్ట్రాల్లోనూ సెనేట్ స్థానాలను గెలుచుకున్నారు ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ట్రంప్ సోషల్ మీడియాలో స్పందించారు ఎరుపు రంగు రిపబ్లికన్ టోపీపై 'వీటో' అని రాసి ఉన్న ఫొటోను పోస్ట్ చేశారు. డెమోక్రాట్‌లు తీసుకొచ్చే ప్రతిపాదనల్లో తనకు ఆమోదయోగ్యం కాని వాటిని అడ్డుకునేందుకు అధ్యక్షుడిగా తనకున్న వీటో అధికారాన్ని ఉపయోగిస్తాననే సంకేతాన్ని ఈ పోస్ట్ ద్వారా ఇచ్చారు. కాంగ్రెస్‌లో డెమోక్రాట్‌లకు మెజారిటీ రావడంతో ట్రంప్ ప్రభుత్వానికి పలు అంశాల్లో ఇబ్బందులు ఎదురుకావచ్చు. ప్రభుత్వ నిర్ణయాలపై విచారణలు చేపట్టడం, పరిపాలనా వ్యవహారాలపై ప్రశ్నలు లేవనెత్తడం, కొత్త చట్టాల ఆమోదాన్ని అడ్డుకోవడం వంటి అధికారాలు వారికి ఉంటాయి.

ఆత్మగౌరవం లేని ఢిల్లీ పార్టీలు

కాంగ్రెస్ సంచులు మోసే పార్టీ ! బీజేపీ చెప్పులు మోసే పార్టీ!!

ముఖ్యమంత్రి రేవంత్‌ను ప్రియాంక బౌన్సర్లు నెట్టివేస్తున్నరు!

అమిత్‌షా ముందు బౌన్సర్‌లా కేంద్రమంత్రి బండి పరుగులా?

తనకన్నా చిన్నోడైన అమిత్‌షా కాళ్లకు రాంచందర్‌రావు దండాలా?

ఆ పార్టీలను నమ్మితే ఢిల్లీ, గుజరాత్‌లకు తెలంగాణను అమ్మేస్తరు

తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక



హైదరాబాద్, నవంబర్ 4 : మీడియా టుడే

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఢిల్లీ పెద్దల ముందు తలవంచుతున్నారని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్ర హకుల కంటే తమ రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తూ తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ నాయకత్వాల ముందు తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు. ఢిల్లీలో ప్రియాంకగాంధీ భద్రతా సిబ్బంది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పకకు నెట్టేసిన ఘటనను ప్రస్తావిస్తూ.. 'ఆయనకు కాంగ్రెస్‌లో ఇచ్చే గౌరవం ఏందో ఈ ఘటనతోనే తేలిపోయింది' అని వ్యాఖ్యానించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావు తనకంటే వయసులో చిన్నవాడైన అమిత్‌షా కాళ్లకు నమసరించాల్సిన పరిస్థితి రావడం రాష్ట్ర ఆత్మగౌరవాన్ని దిగజార్చడమేనని కేటీఆర్ దుయ్యబట్టారు. అమిత్‌షా పర్యటనలో బండి సంజయ్ బౌన్సర్‌లా వ్యవహరించారంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌ను సంచులు మోసే పార్టీగా, బీజేపీని చెప్పులు మోసే పార్టీగా అభివర్ణించారు. తెలంగాణ ప్రయోజనాల కంటే అధిష్ఠానాల ఆదేశాలకే ప్రాధాన్యం ఇస్తున్నాయని విమర్శించారు. ఢిల్లీ నాయకుల పర్యటనలు, సమావేశాలు తప్ప రాష్ట్రానికి కొత్త మెట్రో విస్తరణలు, జాతీయ ప్రాజెక్టులు, దవాఖానలు, కళాశాలలు, పాఠశాలలు, అదనపు ఆర్థిక నిధులు ఏవీ తీసుకురాలేకపోయారని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు అవుకు దామోదర్‌రెడ్డి తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరగా, కేటీఆర్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీలపై విమర్శలు గుప్పించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ నాయకుల ముందు తాకట్టు పెట్టే కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలే తగిన సమాధానం చెప్తారని హెచ్చరించారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడే శక్తి బీఆర్ఎస్‌కే ఉన్నదని, కేసీఆర్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, హకుల కోసం కేంద్రాన్ని నిలదీయాల్సిన రాష్ట్ర నాయకులు తమ వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం ఢిల్లీ పెద్దల ముందు మోకరిల్లుతున్నరు. సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావు తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడ్తున్నరు. అందుకే కాంగ్రెస్ సంచులు మోసే పార్టీ, బీజేపీ చెప్పులు మోసే పార్టీ. కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలే తగిన సమాధానం చెప్తారు. ఢిల్లీ నేతల పర్యటనలతో తెలంగాణకు ఒరిగిందేమీ లేదని కేటీఆర్ మండిపడ్డారు. 'అమిత్ షా తెలంగాణకు వచ్చి చేతులూపుతూ వెళ్లడం తప్ప రాష్ట్రానికి ఒక ప్రాజెక్టునైనా తీసుకొచ్చారా? మెట్రో విస్తరణ, జాతీయ ప్రాజెక్టులు, జాతీయ స్థాయి విద్యాసంస్థలు, దవాఖానలు పాఠశాలలు, కళాశాలలు లేదా ప్రత్యేక నిధులు ఏమైనా సాధించారా?' అని ప్రశ్నించారు. రాష్ట్రానికి రావాల్సిన హకులు, నిధులు, ప్రాజెక్టుల కోసం కేంద్రాన్ని నిలదీయాల్సిన రాష్ట్ర నాయకులు తమ వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం పెద్దల ముందు మోకరిల్లుతున్నారని విమర్శించారు. ఇటీవలి అమిత్ షా హైదరాబాద్ పర్యటనలో బండి సంజయ్ వ్యవహరించిన తీరును తప్పుబట్టారు. కేంద్ర మంత్రిగా ఉండాల్సిన గౌరవాన్ని పకనపెట్టి బౌన్సర్‌లా వ్యవహరించారని, కరీంనగర్ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాల్సిన నాయకుడు ఇలా చేయడం సరికాదన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావు వయసులో ఆరేం డ్లు చిన్నవాడైన అమిత్ షా కాళ్లు మొక్కి, అంతటి విధేయత చూపడం ఎందుకని నిలదీశారు. ఢిల్లీలో ప్రియాంకాగాంధీతో సమావేశం సందర్భంగా రేవంత్‌రెడ్డిని ఆమె భద్రతా సిబ్బంది నెట్టివేశారని కేటీఆర్ ఆరోపించారు.

ఎన్నికల కమిషనర్లకు జీవితకాల చట్టపరమైన రక్షణపై

సుప్రీంకోర్టులో పిటిషన్

న్యూఢిల్లీ, నవంబర్ 4 : మీడియా టుడే

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఇతర ఎన్నికల కమిషనర్లకు జీవితకాల చట్టపరమైన రక్షణ కల్పించే నిబంధనను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. 2023 నాటి ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామక చట్టంలోని సెక్షన్ 16 రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ పిటిషనర్ అరుణ్ కుమార్ అగర్వాల్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై స్పందన తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వానికి, భారత ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'చీఫ్ ఎలక్షన్ కమిషనర్ అండ్ అదర్ ఎలక్షన్ కమిషనర్స్ యాక్ట్'లోని సెక్షన్ 16 ఇప్పుడు వివాదానికి కారణమైంది. ఈ నిబంధన ప్రకారం.. సీఈసీ లేదా ఎన్నికల కమిషనర్ అధికారిక విధుల నిర్వహణలో చేసిన లేదా మాట్లాడిన విషయాలపై ఎలాంటి సివిల్, క్రిమినల్ కేసులను కోర్టులు స్వీకరించకూడదు. ఇప్పటికే కొనసాగుతున్న కేసులను కూడా కొనసాగించకూడదు. పదవిలో ఉన్నప్పుడే కాకుండా పదవీ విరమణ తర్వాత కూడా ఈ రక్షణ వర్తిస్తుంది. ఈ నిబంధన ఎన్నికల కమిషనర్లకు అవసరానికి మించిన రక్షణ కల్పిస్తోందని పిటిషనర్లు వాదిస్తున్నారు. అధికారిక విధుల పేరుతో తప్పులు చేసినా, దురుద్దేశంతో వ్యవహరించినా, అధికార దుర్వినియోగానికి పాల్పడినా చట్టపరమైన చర్యలు తీసుకోవడం కష్టమవుతుందని పేర్కొంటున్నారు. ఇది





రాజ్యాంగంలోని 14, 21వ అధికరణాలతో పాటు రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధమని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్లపై విచారణ జరిపింది. ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా, న్యాయవాది అరుణ్ కుమార్ అగర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 18కి వాయిదా వేసింది. ఓటరు జాబితా నుంచి తప్పుగా పేరు తొలగించినా, అభ్యర్థికి అన్యాయం జరిగినా, ఎన్నికల సంఘంలో అవినీతి జరిగినా బాధితులకు న్యాయపరమైన పరిష్కారం లేకుండా పోతుందని పిటిషనర్ ఆవేదన వ్యక్తం చేశారు. తొలుత 2023 బిల్లులో ఎన్నికల కమిషనర్లకు ఇలాంటి సంపూర్ణ రక్షణ కల్పించే నిబంధన లేదని, అనంతరం బిల్లుకు సవరణ ద్వారా సెక్షన్ 16ను చేర్చారని, ఇందుకు తగిన కారణాలను ప్రభుత్వం వెల్లడించలేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష ఎంపీలు పెద్ద సంఖ్యలో సస్పెన్షన్‌లో ఉన్న సమయంలో ఈ రక్షణ నిబంధనతో కూడిన బిల్లును పార్లమెంట్ ఆమోదించిందని పిటిషనర్ పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కే సీపీఐ మద్దతు

ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని ప్రకటన




హైదరాబాద్, నవంబరు 4: మీడియా టుడే

రానున్న రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగట?స్రకే తమ మద్దతు అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రకటించారు.

కాంగ్రెస్ నాయకులు సీపీఐ కార్యాలయానికి వచ్చి మద్దతు కోరారని, పార్టీ అంతర్గత చర్చల అనంతరం రాజకీయ పరిస్థితులను పరిశీలించాక ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బుధవారం సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో పార్టీ నేతలతో కలిసి కూనంనేని మాట్లాడారు. యూనివర్సిటీల్లో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరినట్లు చెప్పారు. తెలంగాణలో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేసేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. అలాగే పేదలకు ఇచ్చే ఇందిరమ్మ ఇళ్లు పార్టీలకు అతీతంగా కేటాయించాలని కోరామన్నారు. వీటన్నింటిపై సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. తాగునీటి కొరత పేరుతో పలు విద్యాసంస్థలు, వసతి గృహాలకు యాజమాన్యాలు సెలవులు ప్రకటిస్తుండటంపై ఏఐఎస్ఎఫ్ ఆందోళన వ్యక్తం చేసింది. బోరు నీరు రాకపోతే ట్యాంకర్ల ద్వారా నీరు తెప్పించి విద్యార్థుల చదువులకు ఆటంకం లేకుండా చూడాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, పుట్టా లక్ష్మణ్ మండిపడ్డారు.

నేతలు కట్టు తప్పడంపై టీపీసీసీ సీరియస్

మంత్రి దామోదర, ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావుకు పిలుపు



హైదరాబాద్, నవంబరు 4 :మీడియా టుడే

కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు వరుసగా వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లోకి ఎక్కడాన్ని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ సీరియస్‌గా తీసుకున్నారు. వివాదాలకు కేంద్ర బిందువులుగా మారిన వారిని గాంధీభవన్‌కు పిలిపించి మాట్లాడాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఇటీవల ఢిల్లీ వేదికగా దుర్భాషలాడుకున్న మంత్రి దామోదర, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావును గాంధీభవన్‌కు రావాలని పిలిచారు. గురువారం గాంధీభవన్‌లో వీరితో భేటీ కానున్నారు. పార్టీకి నష్టం వాటిల్లకుండా ఈ వివాదానికి త్వరితగతిన ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నాల్లో మహేశ్‌గౌడ్ ఉన్నారు. అలాగే బిల్లులు, నిధులకు సంబంధించి ప్రభుత్వంపైనే ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుకు వ్యంగ్యంగా లేఖ రాసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను పిలిపించి వివరణ తీసుకోనున్నట్లు గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి.

ప్రవళిక కుటుంబానికి ప్రభుత్వం అండ

- ప్రవళిక తల్లికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని నిర్ణయం


- ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్న ప్రభుత్వం

- ప్రభుత్వం, ఆర్టీసీ నుంచి రూ.10 లక్షల పరిహారం

- ప్రమాద బీమా కింద మరో రూ.కోటి అందజేత

హైదరాబాద్, నవంబర్ 4 : మీడియా టుడే


ఇటీవల ప్రయాణికులతో జరిగిన వివాదం నేపథ్యంలో బస్సు టైర్ల కిందపడి తీవ్రంగా గాయపడిన మణుగూరు ఆర్టీసీ డిపో మహిళా కండక్టర్ గుండ్ల ప్రవళిక చికిత్స పొందుతూ మృతి చెందారు. హైదరాబాద్‌లోని సాయిసంజీవని ఆసుపత్రిలో చికిత్స పొందిన ఆమె చివరకు ప్రాణాలు కోల్పోయారు. ప్రవళిక మృతితో ఆమె కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం అండగా నిలవాలని నిర్ణయించాయి. కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు భవిష్యత్తులో జీవనోపాధికి ఇబ్బందులు తలెత్తకుండా పలు సహాయక చర్యలు ప్రకటించాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రవళిక కుటుంబానికి సహాయం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రవళిక తల్లికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని నిర్ణయించింది. కుటుంబానికి శాశ్వత ఆదాయ మార్గం కల్పించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోకుండా తగిన సహకారం అందించాలని సంబంధిత అధికారులకు సూచించింది. విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగి మృతి నేపథ్యంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నట్లు ఈ చర్యల ద్వారా స్పష్టమవుతోంది. ప్రవళిక కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సొంత నివాసం లేని కుటుంబాలకు భరోసా కల్పించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వంతో పాటు ఆర్టీసీ యాజమాన్యం కలిసి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించనున్నాయి. ఈ ఆర్థిక సహాయం



కుటుంబానికి తక్షణ అవసరాలు తీర్చుకోవడంలో కొంత ఊరటనివ్వనుంది. ఒకవైపు ఉద్యోగం, మరోవైపు ఇంటి సౌకర్యం కల్పించడంతో బాధిత కుటుంబానికి దీర్ఘకాలికంగా అండగా నిలిచే ప్రయత్నం చేస్తున్నాయి.

స్టీఫెన్‌సన్‌కు హైకోర్టులో ఊరట

ఆయన భూమిని నిషేధిత జాబితాలో చేరుస్తూ ఇచ్చిన జీవోపై స్టే




హైదరాబాద్, నవంబరు 4: మీడియా టుడే

బీఆర్ఎస్ మాజీ ఆంగ్లో ఇండియన్ నామినేటెడ్ ఎమ్మెల్యే ఎల్విస్ స్టీఫెన్‌సన్‌కు హైకోర్టులో ఊరట లభించింది. స్టీఫెన్‌సన్‌కు చెందిన భూమికి మాత్రమే వర్తించేలా జీవో 134పై స్టే విధిస్తూ హైకోర్టు సింగిల్ జడ్జి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. తనతోపాటు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు సహా బీఆర్ఎ?సకు చెందిన 16 మంది నాయకుల భూములను నిషేధిత జాబితాలో చేరుస్తూ ఇచ్చిన జీవో 134ను కొట్టేయాలని కోరుతూ స్టీఫెన్‌సన్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది.

రామంతాపూర్ వెంకట్ రెడ్డి నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో సమస్యలు

పేద ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ అందించడంలో అధికారులు,పాలకులు బాధ్యత మరిచారు



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే,నవంబర్ 04:

మేడ్చల్ మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఉప్పల్ సర్కిల్ రామంతపూర్ నందుగల అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధుల బృందం పరిశీలనకు వెళ్లారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ హాస్పిటల్ నందు తిష్ట వేసుకున్న సమస్యలపై రెండు సంవత్సరముల క్రితమే అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది .ఈరోజుకి కూడా సమస్యలు అలాగే ఉన్నాయి .హాస్పిటల్ నందు– రోగులకు వైద్య నిమిత్తం పది పడకలు, పరీక్షలు చేయుటకు ల్యాబ్ కూడా ఉన్నది .ఆరు నెలల క్రితం ల్యాబ్ ఇంచార్జ్ ట్రాన్స్ఫర్ కావడంతో ల్యాబ్ నందు పరీక్షలు ఆగిపోయాయి, డ్రైనేజీ వ్యవస్థ కుంటుబడిపోయింది, భవనం పై కప్పు చెత్తాచెదారంతో నిండిపోయి వర్షం వచ్చినప్పుడు నీరు నిలిచి అట్టినీరు గదుల్లోకి చేరుకొని స్లాబ్ పాడైపోయింది.ఫాల్ సీలింగ్ ఎక్కడికి అక్కడ విరిగిపోయింది .రూములో నందు నీరు నిలిచి పోవడం వల్ల హాస్పిటల్కు సరియైన రూములు లేకపోవడం వల్ల అధికారులు ఇబ్బందులు పడుతున్నారు .హాస్పిటల్ పైకి వెళ్లడానికి మెట్లు కూడా ఏర్పాటు చేయలేదు .హాస్పిటల్ పైకప్పు పై చెట్లు నిలిచి స్లాబ్ అంతా పాడైపోయింది. రోగులకు త్రాగడానికి మంచినీటి సౌకర్యం కూడా లేకుండా పోయింది. ఇంత మంచి హాస్పిటల్ ప్రజల కోసం ఏర్పాటు చేసి వాటి పర్యవేక్షణను మరిచారు .అసలు డాక్టర్లు సమయానికి వస్తున్నారా లేదా ?ఈ హాస్పిటల్ పై ఏ అధికారులు పర్యవేక్షిస్తారు? అధికారులు నిద్రపోయారే అనుకుందాం కానీ ప్రజల జీవితాలను బాగు చేస్తామని ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన పాలకులు ఏం చేస్తున్నారు? ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రశ్నలకు సమాధానం ఎవరు చెప్తారు.? అంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు .ఇప్పటికైనా అధికారులు పాలకుల సమన్వయంతో సమస్యలను వెంటనే బాగు చేసి రోగులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.ఈ కార్యక్రమంలో ఎర్రం శ్రీనివాస్, గోసుల విజయ్ కుమార్, తెడ్డు రవీందర్,వంపు లక్ష్మయ్య పాల్గొన్నారు.

మహేశ్వరం ప్రభుత్వ మెడికల్ కాలేజీని సందర్శించిన మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి

విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకొని, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని హామీ

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో
రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే నవంబర్ 04 న్యూస్::

ఇబ్రాహింపట్నం నియోజకవర్గంలోని మంగళ్‌పల్లి గ్రామంలో భారత్ కాలేజీలో తాత్కాలికంగా కొనసాగుతున్న మహేశ్వరం ప్రభుత్వ మెడికల్ కాలేజీని మాజీ మంత్రులు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా మెడికల్ కాలేజీలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులతో నేరుగా మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, కాలేజీలో అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, విద్యా సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సావధానంగా విన్న నాయకులు, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. తాత్కాలిక భవనంలో కొనసాగుతున్న మెడికల్ కాలేజీకి బదులుగా, అన్ని రకాల మౌలిక సదుపాయాలతో కూడిన శాశ్వత ప్రభుత్వ మెడికల్ కాలేజీ భవనాన్ని త్వరితగతిన నిర్మించాలని కోరారు. మెరుగైన విద్యా వాతావరణం, అవసరమైన సౌకర్యాలు కల్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై స్పందించిన మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, బీఆర్ఎస్ పార్టీ తరఫున సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర



నాయకులు క్యామ మల్లేష్, పలువురు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో
రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే నవంబర్ 04 న్యూస్

మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ప్రైడ్ కాలనీ సమీపంలో డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులు, గాంధీనగర్ జంక్షన్ నుంచి గాంధీనగర్ బస్‌స్టాప్ వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు, సబితా ఇంద్రారెడ్డి కాలనీ ఫేజ్–2లో సీసీ రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు, ఎంసీఆర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల అవసరాలకు అనుగుణంగా కాలనీల్లో రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మంజూరైన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, కాలనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలి -సిపిఐ ఎమ్మెల్సీ నెలికంటి సత్యం డిమాండ్

టుడే మీడియా ఇబ్రహింపట్నం

తీవ్రమైన వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రంగారెడ్డి జిల్లాలో రైతులు వేసిన పంటలు పూర్తిగా ఎండిపోయి తీవ్ర అవస్థలో ఉన్న రంగారెడ్డి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ నెలికంటి సత్యం డిమాండ్ చేశాడు బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యదర్శి పాలమాకుల జంగయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి మాజీ జిల్లా కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు ఓరుగంటి యాదయ్య కే రామస్వామి ఎం యాదిరెడ్డి.బుద్దుల జంగయ్య టి రామకృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులు సామెడి శేఖర్ రెడ్డి ఎం శ్రీను నాయక్ పల్నాటి యాదయ్య ఎం ప్రభు లింగం.పి శివకుమార్ ఆర్ యాదగిరి వడ్ల సత్యనారాయణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి.తదితర పార్టీ నాయకులతో కలిసి ఈరోజు కేశంపేట మండలం ఇప్పలపల్లి వేముల గ్రామాలను సందర్శించి ఎండిపోయిన. పత్తి మరియు వడ్ల చేను మొక్కజొన్న పంటలను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న తీవ్రమైన కరువు చాయలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ద్వారా రాష్ట్రాన్ని మొత్తం కరువు ప్రాంతంగా ప్రకటించే విధంగా ఒత్తిడి తేవాలని దీనికి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని సమన్వయంతో కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని ఆయన సూచించారు రాబోయే ఆరు నెలలు చాలా తీవ్రమైన గడ్డు పరిస్థితులు ప్రజలు ఎదుర్కొనే పరిస్థితి ఉన్నందున ప్రభుత్వాలు సాగునీటి వసతి కరెంటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే అని ఆయన డిమాండ్ చేశారు అలాగే ఈ ఆరు నెలలు ప్రతి తెల్ల రేషన్ కార్డు ఉన్న పేదవాడికి 10 కిలోల బియ్యం పప్పు దినుసులు సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశాడు ఎండిపోయిన మొక్కజొన్న పంటకు 15 వేల చొప్పున వరి పంటకు 30 వేల చొప్పున పత్తికి 50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు రైతులు బ్యాంకులలో పంటలు వేసుకోవడానికి తీసుకున్న రుణాలను మొత్తాన్ని ఏకకాలంలో రద్దు చేయాలని ఆయన కోరారు సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్టు పూర్తి చేసి ఈ జిల్లాకు సాగునీరు త్రాగునీరు అందించాల్సిన ప్రాజెక్టును కాలేశ్వరం ప్రాజెక్టుతో దీనిని బొంద పెట్టారని ఆయన విమర్శించారు రంగారెడ్డి జిల్లాలో 27 మండలాలు కరువు పరిస్థితుల్లో ఉన్నందున మొత్తం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని జంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు పంటల పరిశీలన సందర్భంగా ఇప్పలపల్లి సర్పంచి మరియు వేముల నర్వ సర్పంచి స్థానిక రైతులు పాల్గొన్నారు

గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై మండల స్థాయి సమావేశం



మీడియా టుడే వలిగొండ నవంబర్ : 04

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కమిషనర్, పంచాయతీరాజ్ శాఖ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 45 రోజుల ార్యాచరణలో భాగంగా మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరిగినది.వలిగొండ మండల ప్రత్యేక అధికారి జగన్నాథరావు మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ సమావేశానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి, తహసీల్దార్ జి. దశరథ నాయక్, మండల పంచాయతీ అధికారి వై. ప్రేమలత, పీఏసీఎస్ ఆరూర్ చైర్మన్ సి. వెంకట రామ్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి ఎస్. భాస్కర్, ఏపీఓ పరశు రాములు, పశువైద్యాధికారి అనిల్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అంజనీ దేవి, ఏఈఈ (పంచాయతీరాజ్) సందీప్ రెడ్డి, ఏఈ విద్యుత్ శాఖ నరసింహ, ఏఈఈ (ఆర్‌డబ్ల్యూఎస్) కీర్తి, మిషన్ భగీరథ ఏఈ సుమిత్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పి. పారిజాత లతో పాటు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తమ తమ శాఖల పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు, గ్రామ పంచాయతీలకు సంబంధించిన అంశాలపై సర్పంచ్ లకు వివరించారు. ప్రత్యేకంగా ఎల్‌నినో ప్రభావాల వల్ల కలిగే పరిణామాలు, వాటిని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, నీటి సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపుదల తదితర అంశాలపై చర్చించారు. గ్రామాల్లో నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు భవిష్యత్తులో తాగునీటి సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ సర్పంచులు తమ తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అవసరాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి చేపట్టాల్సిన పనులు, ప్రాధాన్యతా అంశాలను సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల అవసరాలకు అనుగుణంగా గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలని ఈ సమావేశంలో సూచించారు.

రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇంట్లలో దీపావళి వేడుకలు


లబ్ధిదారులు ,అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలి -రాష్ట్రంలో 2,21,500 ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు పూర్తి

వివిధ నిర్మాణ దశల్లో 1.90 లక్షల ఇందిరమ్మ ఇళ్లు -4 కార్పొరేషన్లలో హైదరాబాద్ తరహా ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: నవంబర్ 04

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదల కోసం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇంతవరకు 2,21,500 ఇళ్లలో గృహప్రవేశాలు పూర్తయ్యాయని ఈ దీపావళి రోజున ప్రతి ఇందిరమ్మ ఇంటిలో దీపావళి వేడుకల జరపాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఆరోజున పేదల ఇంట్లో వెలిగే ప్రతిదీపం తెలంగాణ ప్రజాప్రభుత్వ సంకల్పానికి ప్రతీక కావాలన్నారు.బుధవారం నాడు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి మంత్రి పొంగులేటి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ ప్రజా ప్రభుత్వం ఎన్ని ఆర్థిక అవరోధాలున్నా పేదల ఆత్మగౌరవానికి చిహ్నమైన ఇందిరమ్మ ఇళ్లను నిర్మించేందుకు నిర్ణయించిందన్నారు. భద్రత, భరోసాతో పాటు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్న సంకల్పంతో తొలివిడత 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా ఇప్పటికి 2,21,500 ఇళ్లలో గృహ ప్రవేశాలు పూర్తయ్యాయని, మరో 1.90 లక్షల ఇళ్ళు వివిధ నిర్మాణదశల్లో పూర్తికానున్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. గృహ ప్రవేశాలు జరుపుకున్న ఇళ్లకు దీపావళి రోజున ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఇందిరమ్మ ఇళ్ళ కమిటీ సభ్యులు, ఈ పథకంతో మమేకమైన అందరూ ఆ ఇళ్లకు వెళ్లి వారి ఆనందాల్లో భాగస్వాములు కావాలని కోరారు. దీనికి సూచికగా మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలు అనే పోస్టర్‌ను మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి మంత్రి పొంగులేటి ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా రాష్ట్ర మంత్రి వర్గం ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించాలని కోరుతోందని మంత్రి పొంగులేటి వెల్లడించారు. తొలి విడతగా 4.50 లక్షల ఇళ్లు, రెండో విడత 2.50 లక్షల ఇళ్లతో పాటు హైదరాబాద్ క్యూర్ ఏరియా పరిధిలో లక్ష ఇళ్లను మంజూరు చేశామని చెబుతూ హైదరాబాద్ తరహాలోనే రాష్ట్రంలోని నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ కార్పొరేషన్‌లలో కూడా ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపడతామని ప్రకటించారు. జి౦5 పద్ధతిలో నిర్మించనున్న ఈ టవర్స్ నిర్మాణానికి సంబంధించి దీపావళి లోగా నోటిఫికేషన్ జారీ చేస్తామని తెలిపారు. హైదరాబాద్‌లో నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్ నుంచి వచ్చే ఏడాది బోనాలు ఎత్తిస్తామని మంత్రి పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో రూ. 40 వేల కోట్లతో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ ఆపేదిలేదని స్పష్టం చేస్తూ ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు ప్రతి సోమవారం నేరుగా హైదరాబాద్ నుంచి అవినీతి రహితంగా నిధులను జమచేస్తున్నామని వివరించారు. రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలు, గ్రామాలేగాక మారుమూల ప్రాంతాలు, తండాలలో కూడా ఈ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతోందని ఫలితంగా పేదవారి సొంతింటికల సాకారమవుతోందని మంత్రి పొంగులేటి అన్నారు.



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని లెక్చరర్లకు అవగాహన కల్పించిన సామిడి గోపాల్ రెడ్డి

సన్నాయి హనుమంతరావు ।
జాయింట్ బ్యూరో
రంగారెడ్డి జిల్లా ।
మీడియాటుడే నవంబర్ 04
న్యూస్:



మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కేవీఆర్ గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డికి మద్దతుగా పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 పరిధిలోని బాలాపూర్ చౌరస్తా వద్ద ఉన్న వాగ్దేవి కళాశాలను సందర్శించి, అక్కడి లెక్చరర్లను కలిసి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డికి మద్దతుగా పట్టభద్రులు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వాగ్దేవి కళాశాల చైర్మన్ నర్సింహారెడ్డి, రవీందర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలంగాణ రాష్ట్ర నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఇతర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వీధి కుక్క పిల్లకు ప్రాణం పోసిన కానిస్టేబుల్ మానవత్వం

- ఆపరేషన్ మధ్యలో గుండె పోటుకు గురైనా సి పి ఆర్ తో తిరిగి స్పృహలోకి వచ్చిన కుక్కపిల్ల

కోదాడ, నవంబర్ 04(మీడియా టుడే)–:



కోదాడ పట్టణం లో కానిస్టబుల్ గా పనిచేస్తున్న బి నాగేశ్వరరావు ఇంటిముందర తల్లికుక్క చనిపోగా అనాథగా మారిన కుక్కపిల్లలను అన్నం పెడుతూ వాటి కడుపు నింపుతున్నారు. అనుకోని ప్రమాదవశాత్తు మూడు మాసాలున్న కుక్క పిల్ల వెనుక కాలు విరిగింది. తన పెంపుడు జీవి కాకపోయినా కళ్లముందు పెరుగుతున్న ప్రాణం నొప్పితో విలవిల పాడుతుంటే చూడలేక వైద్యం కోసం స్థానిక పశువైద్యశాలకు తీసుకువచ్చారు. విరిగిన కుక్క కాలును పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్స నిర్వహించి విరిగిన ఎముకల కు రాడ్ వేసి పైనుండి ప్లేట్ బిగించారు. చిన్న వయస్సు కావడంతో మత్తు సరిగా తీసుకోక అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన కుక్కపిల్ల ప్రాణాపాయస్థితిలోకి వెళ్లింది. ఆపరేషన్ నిర్వహిస్తూనే సిపి ఆర్ ద్వారా కుక్కపిల్ల తిరిగి శ్వాసపీల్చుకునేలా శ్రమించి ఎట్టకేలకు విజయవంతంగా శస్త్ర చికిత్స ముగించారు. అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ వీధి కుక్క పి ల్లె కదాని వదిలేయకుండా మానవత్వంతో దానిని వైద్యశాలకు తీసుకువచ్చి ఆపరేషన్ కోసం 5 గంటలు వేచి ఉన్న కానిస్టేబుల్ నాగేశ్వరరావు మానవత్వం అభినందనీయం అన్నారు ఈ చికిత్సలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా సిరిపురపు సురేంద్ర, సిబ్బంది బడేటి శివ, కాంపాటి చంద్రకళ, సాగర్ పాల్గొన్నారు

భారీ వర్షాలకు నేలకొరిగిన వరి పైరు



మీడియా టుడే ఎర్రుపాలెం:

మురుసు తుఫాన్ కారణంగా భారీగా పంటపైలు దెబ్బతిన్నట్లు క్లస్టరీ ఎఇఓ వంశి కృష్ణ తెలిపారు. ఎర్రుపాలెం మండలంలోని జమలాపురం క్లస్టర్ పరిధిలోని జమలాపురం, నారాయణపురం, వెంకటాపురం గ్రామాలలో కంకి దశలో ఉన్న వరి పంట పొలాలు చాలా చోట్ల నేలకొరిగి రైతులకు ఆవేదన మిగిల్చింది. ఈ మేరకు క్లస్టర్ ఏ ఈ ఓబుధవారం ఆయా ప్రాంతంలోని దెబ్బతిన్న పంట పొలాలను రైతులతో కలిసి పరిశీలించి ప్రాథమిక అంచనా వేసి సంబంధిత అధికారులకు నివేదించడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, కర్నాటి సుధాకర్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు

మేట్లకు శిక్షణ.. పనుల నాణ్యత, పారదర్శకతకు పెద్దపీట

వీబీ-గ్రామ్ జీ పథకం కింద 375 రకాల పనులపై అవగాహన


చిన్నంబావి మీడియా టుడే
నవంబర్ 4

చిన్నంబావి: మండలంలోని దగడపల్లి రైతు వేదికలో వీబీ-గ్రామ్ జీ పథకానికి సంబంధించి మేట్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులు నాణ్యతతో, పారదర్శకంగా జరిగేలా మేట్లకు విధులు,బాధ్యతలపై అధికారులు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్, ఏపీఓ ధనుంజయ రాజు హాజరై మాట్లాడుతూ.. పథకం అమలులో మేట్ల పాత్ర ఎంతో కీలకమనిపేర్కొన్నా పనులనిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కూలీల హాజరు నమోదు, పనుల పర్యవేక్షణ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై వివరించారు. వీబీ-గ్రామ్ జీ పథకం కింద చేపట్టే 375 రకాల పనుల గురించి వివరిస్తూ, వాటి అమలు విధానంపై శిక్షణ ఇచ్చారు.ప్రభుత్వనిబంధనలకు అనుగుణంగా పనులు చేపట్టాలని, ఎలాంటిఅవకతవకలకు తావులేకుండా పారదర్శకత పాటించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో మేట్లు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పనుల పురోగతిని నిరంతరంపర్యవేక్షించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూభాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఈసీ వెంకటేశ్వర్లు, టెక్నికల్ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, వీబీ-గ్రామ్ జీ సిబ్బంది,మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మేట్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు దుస్థితి

చెప్పులు లేకుండానే టాయిలెట్స్ వద్ద విద్యార్థులు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి
వైష్ణవ్ నవంబర్ 4





సైదాపూర్ మండల కేంద్రంలోనివెన్కేపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించాలని బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ కొన్నిచోట్ల పరిస్థితులు అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. సైదాపూర్–వెన్కేపల్లి గ్రామంలో పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లు నిర్వహణ అధ్వానంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. అపరిశుభ్రంగా మరుగుదొడ్లు విద్యార్థులకు ఇబ్బందులు పాఠశాలలోని మరుగుదొడ్లను తలుపులు తుప్పు పట్టి ఉండడంతో పాటు లోపల అపరిశుభ్రత నెలకొందని నెలకొందని తల్లిదండ్రులు చెబు తున్నారు. గోడలపై బూజు, నేలపై మురికి పేరుకు పోతున్నట్టు ఆరోపిస్తున్నారు. విద్యార్థులు చెప్పులు లేకుండా మరుగుదొడ్డుల్లో బయటకు వరుసగా నిలబడి తమ వంతు కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉందని వాపోతున్నారు. పట్టించుకోని వారేరి పాఠశాల ఆవరణలో అలాగే వదిలేశరని తల్లిదండ్రులు పేర్కొన్నారు. విద్యార్థులు అనారోగ్యం పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకొని పాఠశాలలో కనీసం వసతులు మెరుగుపరుచుకోవాలని కోరుతున్నారు. తమ పిల్లలకు శుభ్రమైన మరుగుదొడ్లు అందుబాటులోకి తీసుకురావాలని, పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులను తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు సంబంధించి సమస్యలను పరిష్కరించాలని కోరుకుంటున్నారు.

ఎల్‌నినో ప్రభావం తాగునీటికి ముందస్తు కార్యాచరణ

డిసెంబర్ తర్వాత సింగూరు నుంచి నీటి సరఫరా నిలిచిపోయే అవకాశం!

మెదక్ జిల్లాకు రూ.42 కోట్ల నిధులు.. 33 గ్రామాలకు ప్రత్యామ్నాయ నీటి సరఫరా:

కలెక్టర్ ప్రతిమా సింగ్




మీడియా టుడే , నవంబర్ 4:మెదక్

ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజలకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి, నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకునేలా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.హవేలీ ఘన్‌పూర్ మండలం సర్దన గ్రామంలోని చెక్‌డ్యామ్‌ను బుధవారం మిషన్ భగీరథ, రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యామ్నాయ నీటి సరఫరా కోసం రూపొందించిన ప్రణాళికను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.డిసెంబర్ తర్వాత సింగూరు ప్రాజెక్టు నుంచి నీటి సరఫరా నిలిచిపోయే అవకాశం ఉందని, ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం మెదక్ జిల్లాకు రూ.42 కోట్ల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. సర్దన చెక్‌డ్యామ్ వద్ద ప్రత్యేక గ్రిడ్ ఏర్పాటు చేసి, అక్కడి నుంచి జక్కన్నపేట వరకు 3.5 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఈ వ్యవస్థ ద్వారా 33 గ్రామాలకు ప్రతిరోజూ ఒక్కొక్కరికి 55 లీటర్ల చొప్పున తాగునీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు వివరించారు.సర్దనతో పాటు పొడ్చాన్‌పల్లి, కొత్తపల్లి, మిన్‌పూర్ చెక్‌డ్యామ్‌ల వద్ద కూడా గ్రిడ్ వ్యవస్థలు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ నీటి వనరులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న మిషన్ భగీరథ నల్లాలను నిలిపివేసి నీటి వృథాను అరికట్టాలని కలెక్టర్ సూచించారు. గ్రామసభల్లో తీర్మానాలు చేసుకుని సింగిల్, త్రీఫేస్ మోటార్లను నిర్దిష్ట సమయాల్లో మాత్రమే నడిపించాలని, మిగతా సమయాల్లో నిలిపివేయాలని తెలిపారు. దీనివల్ల భూగర్భ జలాల సంరక్షణతో పాటు విద్యుత్ ఆదా అవుతుందని పేర్కొన్నారు.రిజర్వాయర్లలో నీటి నిల్వలు, నీటి వనరుల లభ్యతను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, బోర్ల మరమ్మతులు, ఫ్లషింగ్, డీపెనింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నీటి సరఫరాలో అంతరాయాలు తలెత్తే ప్రాంతాలను ముందుగానే గుర్తించి సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రజలకు నీటి భద్రత కల్పించడమే లక్ష్యంగా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ గ్రిడ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నాగభూషణం, ఈఈ సంపత్ కుమార్, ఇంట్రా డీఈ నరేష్, తహసీల్దార్ సింధు రేణుక, విద్యుత్ శాఖ డీఈ రామేశ్వరస్వామి, సర్పంచ్ వినోద, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మురికి కాలువ కంపుతోవెన్కేపల్లి ప్రజల అవస్థలు

మురికి కాలువలు అధ్వానంగా మారడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 4



సైదాపూర్ మండలంలోని వెన్కేపల్లిగ్రామలో మురికి కాలువలు అధ్వానంగా మారడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో మురుగునీరు నిలిచిపోయి దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో కాలువ పరిసరాల్లో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురుగు నీరు నిల్వ ఉండటంతో దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి.ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మురికి కాలువలను శుభ్రం చేయడంతో పాటు మురుగునీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్,చేస్తున్నారు.గ్రామంలో ఇప్పటికైనా అండర్ గ్రౌండ్ ఏర్పాటు చేసి గ్రామస్తుల బాధను తీర్చాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.గ్రామపంచాయతీ అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుకుంటున్నారు.

పదో తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్లు పంపిణీ చేసిన ఎంఐఎం

ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్, నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు

న్యాయవాది మొహీద్ పటేల్.



నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ జెడ్పీజీహెచ్ఎస్ ఉర్దూ మీడియం పాఠశాలలో సోమవారం ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో సాలారే మిల్లత్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా పదో తరగతి ఉర్దూ మీడియం విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ ఎస్ఎస్సీ మోడల్ టెస్ట్ పేపర్లను ఎంఐఎం సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి, కర్వాన్ ఎమ్మెల్యే జనాబ్ కౌసర్ మొహియుద్దీన్, నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మొహీద్ పటేల్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. యాదవ రెడ్డి, ఎస్.ఏ. మనన్, మొహమ్మద్ పాషా మియా, ఎంఐఎం నాయకులు షేక్ అష్జద్, ముజీబ్ ఖాన్, హబీబ్ అబ్దుల్లా, షేక్ ఫయాజ్, అహద్ పటేల్ తదితరులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

అమిత్ షాకు జగ్గారెడ్డి ఘాటు కౌంటర్

రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే తెలంగాణ కాంగ్రెస్ లక్ష్యం

తెలంగాణలో 17 ఎంపీ స్థానాలకు గాను 14 స్థానాలు గెలిచి తీరుతాం.. సవాల్‌గా తీసుకుంటాం



సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, నవంబర్ 04.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యే అవకాశం లేదంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడాన్ని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఒక సవాల్‌గా తీసుకుంటుందని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలోని 17 ఎంపీ స్థానాలకు గాను 14 స్థానాలను గెలిచి కాంగ్రెస్ అధిష్ఠానానికి కానుకగా అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు.రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారా? లేదా? అన్నది పక్కన పెడితే, ప్రధానమంత్రి పదవే గాంధీ కుటుంబంలో పుట్టిందన్న విషయాన్ని అమిత్ షా గుర్తుంచుకోవాలని జగ్గారెడ్డి సూచించారు. అమిత్ షా అధికారంలోకి రాకముందు దేశంలో జరిగిన రాజకీయ పరిణామాలను ఒకసారి తన కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశ ప్రజలు తొలి ప్రధానిగా జవహర్‌లాల్ నెహ్రూను ఎన్నుకున్నారని గుర్తుచేశారు. 2004లో సోనియా గాంధీ నాయకత్వంలో యూపీఏ ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఎంపీలంతా సోనియా గాంధీ, రాహుల్ గాంధీలలో ఒకరు ప్రధానమంత్రి కావాలని కోరుకున్నారని తెలిపారు. అయినప్పటికీ వారు ఆ పదవిని స్వీకరించకుండా డాక్టర్ మన్మోహన్ సింగ్‌ను ప్రధానమంత్రిగా ఎంపిక చేశారని వివరించారు.మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించాలని కోరిన సందర్భాలు ఉన్నాయని, అయితే రాహుల్ గాంధీ ఆ ప్రతిపాదనను సున్నితంగా తిరస్కరించి మన్మోహన్ సింగ్ నాయకత్వంలోనే పనిచేస్తామని చెప్పారని జగ్గారెడ్డి పేర్కొన్నారు. దేశంలోని పేద, మధ్యతరగతి ప్రజలకు అండగా నిలిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చి కోట్లాది మంది ప్రజలకు ఉపాధి కల్పించిందని గుర్తుచేశారు.రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాలేరని చెప్పడానికి అమిత్ షా ఎవరు? దేశ ప్రజలు ఎవరిని ప్రధానమంత్రిగా ఎన్నుకోవాలో నిర్ణయించే అధికారం ఓటర్లకు మాత్రమే ఉంటుందని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పును శాసించే హక్కు ఎవరికీ లేదని, అమిత్ షా అహంకారపూరిత వ్యాఖ్యలకు తెలంగాణ కాంగ్రెస్ తగిన రాజకీయ సమాధానం చెబుతుందని అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాది ఉందని, బీజేపీకి ఆశించిన స్థాయిలో ప్రజాదరణ లేదని వ్యాఖ్యానించారు. రానున్న ఎన్నికల్లో 17 లోక్‌సభ స్థానాలకు గాను 14 స్థానాలను గెలుచుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు పనిచేస్తాయని తెలిపారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి పీఠంపై కూర్చోబెట్టేందుకు తెలంగాణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేస్తారని ప్రకటించారు.శ్రీరాముడి పేరుతో అధికారంలోకి వచ్చిన బీజేపీ నేతలు ఆయన చూపిన మార్గంలో పాలన సాగించడం లేదని జగ్గారెడ్డి విమర్శించారు. శ్రీరాముడి పేరును కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. ప్రజలకు మంచి పాలన అందించడం, పేదల జీవితాల్లో వెలుగులు నింపడం, సమాజంలో సంతోషాన్ని పెంపొందించడమే నిజమైన రామరాజ్యమని పేర్కొన్నారు .మహాత్మా గాంధీ స్వాతంత్ర్య ఉద్యమ సమయంలోనే 'రఘుపతి రాఘవ రాజారాం, పతిత పావన సీతారాం' అంటూ భజనలు చేశారని గుర్తుచేశారు. అప్పటికి బీజేపీ పార్టీనే పుట్టలేదని, మోదీ, అమిత్ షాలు కూడా రాజకీయాల్లో లేరని వ్యాఖ్యానించారు. రాముడి పేరుతో రాజకీయాలు చేసే హక్కు ఒక్క బీజేపీకే ఉన్నట్లు మాట్లాడటం సరికాదన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరును ఉపయోగించుకొని రాజకీయ లబ్ధి పొందేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని జగ్గారెడ్డి విమర్శించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ కాంగ్రెస్ నాయకుడని, నెహ్రూ మంత్రివర్గంలో కీలక బాధ్యతలు నిర్వహించారని గుర్తుచేశారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేసే చారిత్రక ప్రక్రియలో సర్దార్ పటేల్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.దేశ చరిత్రలో కాంగ్రెస్ నాయకులుగా సేవలందించిన మహనీయులను కూడా తమ రాజకీయ ఖాతాలో వేసుకునేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుల చరిత్రను తమదిగా చెప్పుకోవడం మానుకోవాలని హితవు పలికారు.అమిత్ షా వ్యాఖ్యలను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఒక సవాల్‌గా స్వీకరిస్తుందని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలనే లక్ష్యంతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 17 స్థానాలకు గాను 14 స్థానాలను గెలిచి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆశీస్సులు, కాంగ్రెస్ కార్యకర్తల కృషితో ఈ లక్ష్యాన్ని సాధించి అమిత్ షా వ్యాఖ్యలకు ఎన్నికల ఫలితాల రూపంలో సమాధానం చెబుతామని జగ్గారెడ్డి ప్రకటించారు.

ఐకేపీ కేంద్రాలు ప్రారంభించి ఉంటే రైతు ప్రాణం దక్కేది

మెదక్‌మీడియా టుడే 4 నవంబర్

రోడ్డు ప్రమాదంలో రైతు తిరుపతి కిషన్ మృతి బాధాకరం ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించి డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంటారెడ్డి తిరుపతిరెడ్డిఔరంగాబాద్‌కు చెందిన రైతు తిరుపతి కిషన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీవ్ర బాధాకరమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంటారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం సకాలంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఉంటే రైతులు రోడ్లపై ధాన్యం ఆరబోసే పరిస్థితి వచ్చేది కాదన్నారు. కొనుగోలు కేంద్రాలు అందుబాటులో లేకపోవడంతోనే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ధాన్యం సేకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు.ఆసుపత్రిలో విద్యుత్ సరఫరా, అత్యవసర వైద్య సేవలపై కుటుంబ సభ్యులు చేసిన ఆరోపణల నేపథ్యంలో విధుల్లో ఉన్న వైద్యురాలిని, విద్యుత్ శాఖ అధికారిని కలిసి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర సమయాల్లో రోగులకు తక్షణ వైద్యం అందించాలని, విద్యుత్ అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆసుపత్రి పనితీరుపై జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ప్రమాదానికి కారణమైన వాహనాన్ని వెంటనే గుర్తించి డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోయిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుని తక్షణ ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ



మాజీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్యరెడ్డి, మాజీ కౌన్సిలర్ బిమరి కిషోర్, నాయకులు చంద్రమోహన్ గౌడ్, గంజి నవీన్, సతీష్ రావు తదితరులు పాల్గొన్నారు.

23 రోజులుగా ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల పోరుబాట.. ప్రభుత్వం స్పందించాలి

ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి హరీశ్‌రావు దృష్టికి సమస్యలు తీసుకెళ్తా

ఉద్యోగుల పోరాటానికి బీఆర్ఎస్ అండగా ఉంటుంది:



కంటారెడ్డి తిరుపతిరెడ్డి మీడియా టుడే నవంబర్ 4 మెదక్:

తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం 23 రోజులుగా ఆందోళన చేస్తున్న ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంటారెడ్డి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మెదక్ కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద నిరసన చేపడుతున్న ఉద్యోగులను కలిసి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా ప్రజారోగ్య పరిరక్షణలో కీలక సేవలందిస్తున్న ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు తమ హక్కుల కోసం రోడ్డెక్కడం బాధాకరమన్నారు. ఉద్యోగులందరినీ వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, జీవో 60, జీవో 1195 ప్రకారం పెంచిన వేతనాలను అమలు చేయాలని కోరారు. ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలను రద్దు చేసి ఉద్యోగులను స్టేట్ హెల్త్ సొసైటీ పరిధిలో కొనసాగించాలని, పెండింగ్ వేతనాలు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు.మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలని, ఉద్యోగుల ఇతర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. వారి పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.23 రోజులుగా ఉద్యోగులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వెంటనే ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే సైతం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో మాజీ అధ్యక్షులు శ్యామ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్యరెడ్డి, కౌన్సిలర్ బట్టి ఉదయ్‌కుమార్, నాయకులు మాయ మల్లేశం, ఇందాద్, సాయి, చంద్రమోహన్ గౌడ్, సతీష్‌రావు, శ్రీనివాస్, గంజి నవీన్, స్వామినాయక్, నర్సారెడ్డి, భాను తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

'సంఘం శరణం గచ్ఛామి' నాటక ప్రదర్శనకు మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రశంసలు

అంబేడ్కర్ పోరాటం, త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

నాటకాన్ని మరిన్ని ప్రాంతాల్లో ప్రదర్శించేందుకు సహకారం అందిస్తాం



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 4

హైదరాబాద్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవిత చరిత్ర, ఆయన చేసిన పోరాటాలు, త్యాగాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. అంబేడ్కర్ ఆశయాలు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.రవీంద్రభారతిలో బుధవారం అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో 'సంఘం శరణం గచ్ఛామి' పేరుతో అంబేడ్కర్ జీవిత చరిత్రపై నాటక ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రివివేక్,వెంకటస్వామి, ఎంపీ మల్లు రవి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తదితరులు హాజరై నాటకాన్ని వీక్షించారు. అంబేడ్కర్ బాల్యం, విద్యాభ్యాసం, వివాహం, అణగారిన వర్గాల హక్కుల కోసం చేసిన పోరాటాలు, రాజ్యాంగ రచన, దేశానికి ఆయన చేసిన సేవలను దృశ్యకావ్యంలా ప్రదర్శించిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంది.ఈసందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.అంబేడ్కర్ కృషిని కేవలం రిజర్వేషన్లకే పరిమితం చేయకూడదని, అణగారిన వర్గాలకు అన్ని రంగాల్లో హక్కులు కల్పించేందుకు ఆయన చేసినపోరాటాన్ని గుర్తించాలనిఅన్నార .తీవ్రమైనవివక్షను ఎదుర్కొన్నప్పటికీ అంబేడ్కర్ వెనుకడుగు వేయకుండా సమాజం కోసం పోరాడారని కొనియాడారు. మహాత్మా గాంధీవంట ప్రముఖులతోనూ తన సిద్ధాంతాల కోసం చర్చించి, తన ప్రజల హక్కుల కోసం నిలబడిన గొప్పవ్యక్తి అంబేడ్కర్అనిఅన్నారు. ఒత్తిళ్లుఎదురైనప్పుడు సమస్యలను ఎదుర్కోకుండా వెనుకడుగు వేస్తున్న ప్రస్తుత తరానికి అంబేడ్కర్ పట్టుదల, నిబద్ధత ఆదర్శంగా నిలవాలని మంత్రి అన్నారు. సమాజం కోసం ఏదైనా సాధించాలనే సంకల్పం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు.'సంఘం శరణం గచ్ఛామి' పేరుతో అంబేడ్కర్ జీవిత చరిత్రను అద్భుతంగా రూపొందించిన అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులను మంత్రి అభినందించారు. గతంలో కంటే ఈసారి నాటకాన్ని మరింత మెరుగ్గా తీర్చిదిద్దారని, నటీనటులు అద్భుతంగా ప్రదర్శించారని ప్రశంసించారు. అంబేడ్కర్ జీవిత చరిత్రను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఈ నాటకాన్ని రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో విస్తృతంగా ప్రదర్శించాలని సూచించారు. చెన్నూరు, బెల్లంపల్లిలోనూ పెద్ద ఎత్తున నాటక ప్రదర్శన నిర్వహించేందుకు సహకరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అంబేడ్కర్ ఆశయాలు, సామాజిక న్యాయం, సమానత్వ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అందరూ భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన టీజేఎస్ రాష్ట్ర కమిటీ

తెలంగాణ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ముక్కెర రాజు



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 4

తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ కోదండరాం నాయకత్వంలో టీజేఎస్ రాష్ట్ర కమిటీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న పలు సమస్యలతో పాటు స్థానిక సమస్యలను చర్చించినట్లు తెలంగాణ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ముక్కెర రాజు తెలిపారు. ఎల్లినో కారణంగా ఇబ్బంది పడుతున్న రైతులను ఆదుకోవాలని, విద్యార్థులకు రావాల్సిన ఫీజ్ రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, తెలంగాణ ఉద్యమకారుల కోసం తగిన సహాయక చర్యలను తీసుకోవాలని పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తి చేయాలని, ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని, వారు ముఖ్యమంత్రిని కోరగా దానికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ముక్కెర రాజు తెలిపారు.

ఉపాధి కల్పన.. జల సంరక్షణ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

గ్రామీణ మౌలిక వసతుల నిర్మాణాల పురోగతిని నిరంతరం పరిశీలించాలి

పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్ ఐఏఎస్



ములుగు జిల్లా నవంబర్04(మీడియా టుడే)

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన, జల సంరక్షణ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్ ఐఏఎస్ సూచించారు. గ్రామీణ మౌలిక వసతుల నిర్మాణాల పురోగతిని నిరంతరం పరిశీలించాలని పేర్కొన్నారు.బుధవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఉపాధి పనులు, కూలీల హాజరు, జాబ్‌కార్డుల జారీ, మేట్ల శిక్షణ, జలసిరి పనులు, గ్రామీణ మౌలిక వసతుల నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు. ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు ఈ సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నవంబర్ 3 నాటి నివేదిక ప్రకారం రాష్ట్రంలోని 12,760 గ్రామ పంచాయతీలకుగాను 12,280 పంచాయతీల్లో ఉపాధి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఆ రోజు రాష్ట్రవ్యాప్తంగా 5,02,697 మంది కూలీలు పనులకు హాజరయ్యారని పేర్కొన్నారు. ఇంకా పనులు ప్రారంభించని పంచాయతీలపై దృష్టి సారించి, ఉపాధి కోరే కూలీలకు పనులు అందుబాటులో ఉంచాలని సూచించారు. జాబ్‌కార్డుల జారీకి సంబంధించిన పెండింగ్ అంశాలను పరిష్కరించాలని, కూలీల హాజరు, పనిదినాల నమోదును పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.జలసిరి కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 55,133 పనులు ప్రారంభించి, 14,121 పనులు పూర్తి చేసినట్లు కమిషనర్ తెలిపారు. వ్యవసాయ కుంటలు, ఊటకుంటలు, ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాల పూర్తిపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. పశుగ్రాస సాగు, పశువుల తాగునీటి తొట్టెల నిర్మాణానికి ప్రాధాన్యమివ్వాలని పేర్కొన్నారు. గ్రామీణ మౌలిక వసతుల నిర్మాణాలను నిర్దేశిత గడువులోగా సిద్ధం చేసేలా పురోగతిని పర్యవేక్షించాలని తెలిపారు.ములుగు జిల్లాలో 171 గ్రామ పంచాయతీలకుగాను 162 పంచాయతీల్లో ఉపాధి పనులు ప్రారంభించామని, నవంబర్ 3న 7,465 మంది కూలీలు పనులకు హాజరయ్యారని జిల్లా అదనపు కలెక్టర్ ఎం. సంపత్ రావు కమిషనర్‌కు వివరించారు. పనులు ప్రారంభమైన పంచాయతీల్లో కూలీల సగటు హాజరు 46గా నమోదై, రాష్ట్ర సగటు 41 కంటే మెరుగ్గా ఉండటంపై కమిషనర్ జిల్లా అధికారులను అభినందించారు. జిల్లాలో ప్రారంభించిన వ్యవసాయ కుంటల పనులతోపాటు నవంబర్ 19 నాటికి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాల్సిన 254 నిర్మాణాల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కరువును శాస్త్రీయంగా అంచనా వేయడంలో ప్రభుత్వం విఫలం

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 50 వేల కోట్ల కరువు సహాయం అందించాలి

జిల్లాలో అన్ని మండలాలను అధిక కరువు ప్రాంతాలుగా ప్రకటించాలి

కరువు సహాయక చర్యలను తక్షణమే చేపట్టాలి

కలెక్టరేట్ ధర్నాలో ఎంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



వరంగల్, నవంబర్ 4, మీడియా టుడే :

కరువును క్షేత్రస్థాయిలో పరిశీలించి శాస్త్రీయంగా అంచనా వేయకుండా పెరుగుతున్న కరువు తీవ్రతతో అల్లాడుతున్న ప్రజలకు తీవ్ర నష్టాన్ని చేకూరుస్తున్నారని ఇప్పటికైనా తక్షణమే వరంగల్ జిల్లా మొత్తాన్ని అధిక కరువు ప్రాంతంగా ప్రకటించి తక్షణ కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. కేంద్రం రాష్ట్రానికి 50 వేల కోట్ల కరువు నిధిని ఇవ్వాలని కోరారు. బుధవారం ఎంసీపీఐ(యు) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏకశిల పార్కు నుంచి ర్యాలీ నిర్వహించి స్థానిక కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ ధర్నా ఉద్దేశించి జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో కేవలం 8 మండలాలని మధ్యస్థ కరువు మండలాలుగా ప్రకటించి మిగతా ఐదు ప్రకటించకపోవడం అన్యాయం అన్నారు. భూగర్భ జలాలు అడుగంటి చెరువులు కుంటల్లో నీరు లేక రైతులు వేసిన పంటలన్నీ ఎండిపోయి దిగుబడి తగ్గి పెట్టుబడి రాక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే పట్టించుకోకపోవడం అలాగే ఉపాధి పనులు తగ్గిపోయి వ్యవసాయ కూలీలు కార్మికులు పనుల కోసం ఎదురు చూస్తున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో జిల్లా కరువు తీవ్రతను జిల్లా యంత్రాంగం సరిగా అంచనా వేయడంలో వైఫల్యం చెందిందన్నారు. జిల్లాలోని అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు తక్షణమే వరంగల్ జిల్లా అధిక కరువు ప్రాంతంగా ప్రకటించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. తక్షణమే కరెంటు కోతలను నివారించి రైతులకు నీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. 14 రకాల నిత్యవసర వస్తువులను పేదలందరికీ ఉచితంగా అందించాలన్నారు. కరువుతో పంటలు కోల్పోయిన రైతాంగానికి పత్తి మిర్చి ఎకరాకు 50,000 మొక్కజొన్న వరి పంటలకు ఎకరాకు 30 వేలు ఇతర పంటలకు 20వేల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మోర్తాల చందర్ రావు గోనె కుమారస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు తీవ్రత ఉన్నప్పటికీ కేవలం 255 మండలాలనే మధ్యస్థ కరువు మండలాలుగా 111 మండలాలను అధిక కరువు మండలాలుగా గుర్తించి చేతులు దులుపుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలకు తక్షణమే 200 రోజుల పని దినాలు కల్పించి 400 రూపాయల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మొత్తాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబా బాబురావు ముక్కెర రామస్వామి నగర కార్యదర్శి మాలోతు సాగర్ మాట్లాడుతూ కరువు తీవ్రతతో అల్లాడుతున్న ప్రజలకు మంచినీటి ఎద్దడి ఉపాధి లేమి లేకుండా తక్షణమే బడ్జెట్ కేటాయించి చర్యలు చేపట్టాలని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తక్షణ సాయం కింద 20 వేల కోట్లు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం పార్టీ ప్రతినిధి బృందం జిల్లా డిఆర్ఓ శ్రీమతి విజయలక్ష్మి గారి ద్వారా ప్రభుత్వానికి డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు సింగతి సాంబయ్య, నర్ర ప్రతాప్, పంగల రాగసుధ, కనకం సంధ్య, నాగెల్లి కొమురయ్య, సింగతి మల్లికార్జున్, సుంచు జగదీశ్వర్, బలుసుకూరి నర్సయ్య, గణిపాక ఓదెలు, మహమ్మద్ ఇస్మాయిల్, ఐతం నాగేష్, మాలి ప్రభాకర్, గూడ సురేష్,ఉడుత గణేష్ లతోపాటు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

తూప్రాన్‌లో పోలీసుల కార్డన్ సెర్చ్

450కు పైగా ఇళ్లలో తనిఖీలు -.64 వాహనాలు స్వాధీనం

మాదకద్రవ్యాల గుర్తింపునకు నార్కోటిక్ డాగ్.. పాత నేరస్థుల గుర్తింపునకు ఫింగర్‌ప్రింట్ డివైజ్



మిర్రర్ టుడే నవంబర్ 4 మెదక్

నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా తూప్రాన్ పట్టణంలోని 2బీహెచ్‌కే కాలనీలో బుధవారం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సుమారు 105 మంది పోలీసు సిబ్బంది పాల్గొని 450కు పైగా ఇళ్లలో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు లేని 61 ద్విచక్ర వాహనాలు, మూడు త్రిచక్ర వాహనాలు కలిపి మొత్తం 64 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.తనిఖీల్లో భాగంగా నార్కోటిక్ డాగ్ జూబి సహాయంతో మాదకద్రవ్యాల కోసం ఇళ్లు, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఫింగర్‌ప్రింట్ డివైజ్ ద్వారా వేలిముద్రలను సేకరించి గతంలో నేరాలకు పాల్పడిన పాత నేరస్థుల వివరాలను గుర్తించే ప్రక్రియ చేపట్టారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వ్యక్తులను గుర్తించి అరికట్టడమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ ప్రధాన ఉద్దేశమన్నారు. సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలిగించడం తమ ఉద్దేశం కాదని, వారి భద్రతకు భరోసా కల్పించడమే లక్ష్యమని స్పష్టం చేశారు.కాలనీల్లో నివసించే వారి వివరాలను పరిశీలిస్తూ అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా అసాంఘిక కార్యకలాపాలను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారంతో నేరరహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, ఇన్‌స్పెక్టర్ వెంకటరాజ్ గౌడ్, నర్సాపూర్ సీఐ రంగకృష్ణ, ఎస్ఐలు, సీసీఎస్, షీ టీమ్స్, డాగ్ స్క్వాడ్ బృందాలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టుల భర్తీ పారదర్శకంగా చేపడుతున్నాం

ఉద్యోగాలు ఇప్పిస్తామనే దళారుల మాటలు నమ్మొద్దు

నాలుగు రోజులపాటు జరగనున్న ఇంటర్వ్యూలు

ఇంటర్వ్యూలను నిర్వహించిన కమిటీ చైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

ములుగు జిల్లా నవంబర్04(మీడియా టుడే)


అంగన్‌వాడీ టీచర్, హెల్పర్ పోస్టుల భర్తీ ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకంగా చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మి అభ్యర్థులు మోసపోవద్దని స్పష్టం చేశారు.బుధవారం ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఆర్ డి ఓ కృష్ణవేణి, ఎస్ డి సి ప్రతాప్, డి ఎం హెచ్ ఓ గోపాలరావు, డి డబ్ల్యు ఓ ప్రేమలత ఫైవ్ మెన్ కమిటీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్, హెల్పర్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలను నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అభ్యర్థుల అర్హతలను పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా ఎంపిక చేస్తున్నామని తెలిపారు. ఎంపిక ప్రక్రియలో దళారుల ప్రమేయానికి తావులేదని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా అధికారిక సమాచారాన్ని మాత్రమే అనుసరించాలని సూచించారు.జిల్లాలోని తాడ్వాయి, వెంకటాపురం ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్న 31 అంగన్‌వాడీ టీచర్, 104 అంగన్‌వాడీ హెల్పర్ పోస్టుల భర్తీకి నవంబర్ 4 నుంచి 7వ తేదీ వరకు నాలుగు రోజులపాటు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తొలిరోజు తాడ్వాయి ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్ పోస్టుల అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.నవంబర్ 5న వెంకటాపురం ప్రాజెక్టు అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు, 6న తాడ్వాయి ప్రాజెక్టు అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులకు, 7న వెంకటాపురం ప్రాజెక్టు అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆయా తేదీల్లో ఉదయం 10.30 గంటల నుంచి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు.




కరువు దెబ్బకు ఎండిన పంటలు

రైతులకువ్యవసాయ శాఖ కీలక సూచన! -పంట నష్టం వివరాలు వెంటనే తెలియజేయాలి

రైతులకు మండల వ్యవసాయ అధికారి విజ్ఞప్తి





చిన్నంబావి, మీడియా టుడే నవంబర్ 4:

వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలో కరువు, నీటి ఎద్దడి కారణంగా పంటలు ఎండిపోయిన రైతులు వెంటనే తమ పంట నష్టం వివరాలను సంబంధిత గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులకు (ఏఈఓ)తెలియజేయాలని మండల వ్యవసాయ అధికారి సూచించారు.మండలంలో నెలకొన్న వర్షాభావపరిస్థితులు, సాగునీటి కొరత కారణంగా పంటలు ఎండిపోయినష్టపోయిన రైతుల వివరాలను వ్యవసాయ శాఖ సేకరిస్తోంది.ఈ నేపథ్యంలో రైతులు తమ పేరు, గ్రామం పేరు, సాగు చేసిన పంట వివరాలు, మొత్తం సాగు విస్తీర్ణం, ఎండిపోయిన పంట విస్తీర్ణం, మొబైల్ నంబర్‌తో పాటు పంట నష్టానికి సంబంధించిన ఫొటోలను సంబంధిత గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులకు అందించాలని కోరారు.గ్రామ ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, రైతు సోదరులు ఈ విషయాన్ని ప్రతి రైతుకు తెలియజేసి పంట నష్టం వివరాల సేకరణకుసహకరించాలని విజ్ఞప్తి చేశారు. రైతులు అందించినవివరాలను వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం తదుపరి చర్యల నిమిత్తంఉన్నతాధికారులకునివేదించనున్నట్లు తెలిపారు.కరువు పరిస్థితుల వల్ల నష్టపోయిన ఏ రైతు వివరాలు కూడా నమోదు కాకుండాఉండకూడదనే ఉద్దేశంతో ఈ వివరాల సేకరణ చేపడుతున్నట్లు వ్యవసాయ శాఖ పేర్కొంది. కాబట్టి పంటలుఎండిపోయిన రైతులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే తమగ్రామఏఈఓలను సంప్రదించి పూర్తి వివరాలుఅందించాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.

లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి కోటి రూపాయల పరిహారం చెల్లించాలి

'ఉద్యమకారుల యాప్' వెంటనే ప్రారంభించాలి

గన్ పార్క్ వద్ద టీయూ జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్
నవంబర్ 4

హైదరాబాద్, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం పట్ల ప్రభుత్వం తీవ్ర అలసత్వం వహిస్తోందని విమర్శిస్తూ తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ (టీయూ జేఏసీ) ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ అసెంబ్లీ ఎదుట గన్ పార్క్ అమరవీరుల స్తూపం వద్ద ఉద్యమకారులు నిరసన ధర్నా నిర్వహించారు. జనగామ జిల్లా కొన్నే గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు లక్ష్మణ్ గౌడ్ ఇటీవల ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘోర సంఘటనకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని టీయూ జేఏసీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా టీయూ జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి మాట్లాడుతూ.తెలంగాణ సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు నేడు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి రావడం అత్యంత విచారకరమన్నారు. లక్ష్మణ్ గౌడ్ ఆత్మహత్యకు బాధ్యత వహిస్తూ ఆయన కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే రూ.1 కోటి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యమకారుల గుర్తింపు మరియు వివరాల నమోదు కోసం 'ఉద్యమకారుల యాప్'ను వెంటనే ప్రారంభించాలని, రాబోయే డిసెంబర్ 9 నాటికి అర్హులైన ఉద్యమకారులందరికీ తెలంగాణ ఉద్యమ ఫలాలు దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో టీయూ జేఏసీ రాష్ట్ర నాయకులు అన్వర్ పటేల్, అనుముల రవీందర్, మోత్కూరు మల్లేష్, జి. యాదగిరి, రాజుగౌడ్, అంకం సతీష్, శ్రీశైలం, జాంబవ్, కృష్ణ, గిరి, రాజయ్య, అమరేందర్ గౌడ్, వి. అరుణ, లావణ్య, విజయలక్ష్మి, పుట్ట రంజిత్, అమృత్ తో పాటు పెద్ద సంఖ్యలో తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

ఖమ్మం నగరంలో రెండు రోజుల పాటు తాగునీటి సరఫరా బంద్

మీడియా టుడే టీవీ రమణ

నవంబర్ 4, 5 తేదీల్లో నీటి సరఫరాకు అంతరాయం ఖమ్మం: ఖమ్మం నగరానికి మంచినీటిని సరఫరా చేసే ప్రధాన పైప్‌లైన్‌కు కోదాడ క్రాస్ రోడ్ వద్ద మరమ్మతులు చేపట్టనున్న నేపథ్యంలో నవంబర్ 4, 5 తేదీల్లో నగరంలో రెండు రోజుల పాటు తాగునీటి సరఫరా నిలిచిపోనుంది. ఈ మేరకు ఖమ్మం నగరపాలక సంస్థ (ఖవీజ) అధికారులు ప్రకటన విడుదల చేశారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తుగా అవసరమైన నీటిని నిల్వ చేసుకోవాలని, నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.

హైదరాబాద్ సదర్ ఉత్సవాలు యాదవుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రధాన సాంస్కృతిక వేడుక - సీఎం రేవంత్ రెడ్డి



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, నవంబర్ 04:

హైదరాబాద్ సదర్ ఉత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి యాదవ సోదర, సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పశుసంపద వైభవానికి ప్రతీకగా నిలిచే హైదరాబాద్ సదర్ ఉత్సవాలు యాదవుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు, వారసత్వ గొప్పతనానికి ప్రతిబింబమని పేర్కొన్నారు.ప్రత్యేకంగా అలంకరించిన దున్నపోతుల ప్రదర్శనలు, వాటి ఠీవి, దర్పం, సందడి సదర్ ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని అన్నారు. ఈ ఉత్సవాలు యాదవుల జీవన వైభవాన్ని చాటి చెబుతాయన్నారు. ఈ సదర్ ఉత్సవాలు ప్రతి యాదవ కుటుంబంలో ఆనందోత్సాహాలు నింపాలని, అందరికీ సిరిసంపదలు, ఆయురారోగ్యాలు కలగాలని, యాదవుల ఐక్యత, అభ్యున్నతి మరింత బలోపేతం కావాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

వరదరాజుపూర్‌లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఏఈకి వినతి

మాజీ సర్పంచ్ ప్రవీణ్


25 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరుకు ఏఈ సుదీర్ హామీ



మర్మూక్, నవంబర్ 4 (మీడియా టూ డే

సిద్దిపేట జిల్లా మర్మూక్ మండల పరిధిలోని వర్ధరాజ్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గత కొంతకాలంగా నెలకొన్న లో వోల్టేజ్ విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మాజీ సర్పంచ్ ప్రవీణ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి విద్యుత్ శాఖ ఏఈ సుదీర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామంలో విద్యుత్ సరఫరాకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు కూలర్లు,ఫ్యాన్లు,మోటార్లు టీవీలు తదితర విద్యుత్ పరికరాలు సరిగా పనిచేయడం లేదని కొన్ని సింగిల్ ఫేజ్ వైర్లు కాలిపోయి తెగిపోవడంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతోందని ఏఈ దృష్టికి తీసుకెళ్లి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలో విద్యుత్ అవసరాలకు అనుగుణంగా 25 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని మాజీ సర్పంచ్ ప్రవీణ్ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా తెగిపోయిన విద్యుత్ సరఫరా లైన్‌ను వెంటనే మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని కోరారు. విద్యుత్ సమస్యల కారణంగా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరారు.నాయకులు అందించిన వినతి పత్రంపై ఏఈ సుదీర్ సానుకూలంగా స్పందించి వర్ధరాజ్ పూర్ గ్రామానికి 25 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ అందించేందుకు చర్యలు తీసుకుంటామని,తెగిపోయిన విద్యుత్ సరఫరా లైన్‌కు త్వరితగతిన మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలకు విద్యుత్ పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు అని ప్రవీణ్ తెలిపారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రమేష్,బాలమణి, కనకయ్య గౌడ్,రాజు,రాములు, సుధాకర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన టీజేఏ నాయకులు



ములుగు జిల్లా నవంబర్04(మీడియా టుడే)

సీనియర్ జర్నలిస్ట్ రాయల గోపి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ (టీజెఏ) ములుగు జిల్లా కమిటీ.
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లోని జవహర్ నగర్ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ రాయల్ గోపిప్రథమ వర్ధంతి సందర్భంగా ఈరోజు (బుధవారం) వారి నివాసానికి వెళ్లి కుటుంబాన్నిపరామర్శించి, మనోధైర్యాన్ని అందించిన తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) ములుగు జిల్లా కమిటీ. జిల్లా కమిటీ తరపున ఆయన కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజేఏ ములుగు జిల్లా అధ్యక్షుడు బేతి సతీష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎనగందుల కొమురయ్య, ఉపాధ్యక్షుడు చల్లగురుగుల రాజు, కోశాధికారి సంగ రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శి గట్టు ప్రశాంత్, సభ్యులు పెండెం బిక్షపతి, కోల కోటి పాల్గొన్నారు

ఈ నెల 13న జిల్లా స్థాయి మెగా క్విజ్ పోటీలు

ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి.



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి : విద్యార్థులలో మాదకద్రవ్యాల దుష్ప్ర భావాలపై సమగ్ర అవ గాహన కల్పించడం, మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో యువతను భాగస్వాములను చేయడమే లక్ష్యంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, జిల్లా విద్యాశాఖ సహకారంతో ఈ నెల 13న జిల్లా స్థాయి మెగా క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఖమ్మం డివిజన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నషా ముక్త్ భారత్, తెలంగాణ రైజింగ్-2047 కార్యక్రమాలలో భాగంగా నవంబర్ 13, 2026 (శుక్రవారం) నాడు నాయుడుపేట సర్కిల్ సమీపంలోని టీసీవీ కల్యాణ మండపంలో ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఈ పోటీలు జరుగుతాయని డిప్యూటీ కమిషనర్ అన్నారు.విద్యార్థుల్లో సాధారణ జ్ఞానం, చరిత్ర, సంస్కృతి, సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించడానికి ఈ వేదిక ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ పోటీలకు అర్హులని పేర్కొన్నారు. ప్రతి విద్యాసంస్థ నుండి గరిష్ఠంగా రెండు జట్లు (ఒక్కో జట్టుకు ఇద్దరు చొప్పున మొత్తం నలుగురు విద్యార్థులు) పాల్గొనవచ్చని, ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు లేదని స్పష్టం చేశారు. ఈ క్విజ్ పోటీలను తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాల్లో నిర్వహిస్తారని, నషా ముక్త్ భారత్,భారతచరిత్ర-సాంస్కృతిక వారసత్వం, తెలంగాణ చరిత్ర-సాంస్కృతిక వారసత్వం మరియు సమకాలీన (కరెంట్ అఫైర్స్) అంశాలపై ప్రశ్నలు ఉంటాయని వివరించారు. మొదట 20 ఆబ్జెక్టివ్ ప్రశ్నలతో రాత పరీక్ష నిర్వహించి, టాప్ 12 జట్లను సెమీఫైనల్స్‌కు, ఆపై ప్రతిభ చూపిన 6 జట్లను గ్రాండ్ ఫైనల్స్‌కు ఎంపిక చేస్తామని తెలిపారు. ఫైనల్స్‌లో ఎల్‌సీడీ ప్రొజెక్టర్ ద్వారా ఆరు విభాగాల్లో దృశ్య, శ్రవణ (ఆడియో/వీడియో) మాధ్యమాల్లో క్విజ్ ఉంటుందని, విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేస్తామని చెప్పారు.పోటీల్లో పాల్గొనగోరు విద్యాసంస్థలు నవంబర్ 10వ తేదీలోగా గూగుల్ ఫామ్ / క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని డిప్యూటీ కమిషనర్సూచించారు. పాల్గొనే విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పాఠశాలలు, కళాశాల యాజమాన్యాలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.మరిన్ని వివరాలు లేదా సందేహాల కోసం ఖమ్మం-× టౌన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జి. చిరంజీవి 8712658841, ఖమ్మం-2 టౌన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కె. రాజు 8712658842, లేదా కిషోర్ రెడ్డి 95339 98674 లను సంప్రదించాల్సిందిగా డిప్యూటీ కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అవినీతి తిమింగలం సస్పెన్షన్



-ముదిరాజ్ సమాజంలో వెల్లువలాంటి హర్షం!

-నకిలీ జీవోలు, బోగస్ సభ్యత్వాల దందాకు అడ్డుకట్ట వేసిన ప్రభుత్వం.

-పేద మత్స్యకారుల పొట్టకొట్టిన అవినీతి అధికారిపై ముదిరాజ్ సంఘం తీవ్ర ఆగ్రహం.

-త్వరితగతిన చర్యలు తీసుకున్న ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు.

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :
మత్స్యశాఖలో సుదీర్ఘకాలంగా తిష్టవేసి, అధికార బలంతో పేద మత్స్యకారుల రక్తాన్ని పిండిన అవినీతి అధికారి ఆంజనేయ స్వామి పై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేయడం పట్ల రాష్ట్ర, జిల్లా ముదిరాజ్ సంఘం తీవ్ర హర్షం వ్యక్తం చేసింది. అవినీతి అధికారి సస్పెండ్ అయిన వార్త తెలియగానే రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్ కులస్థులు పటాకులు కాల్చి, మిఠాయిలు పంచుకుని తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చోప్పరి శంకర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అత్యవసర విలేకరుల సమావేశంలో ముదిరాజ్ కుల పెద్దలు, సంఘం ప్రతినిధులు ఒకేతాటిపై కూర్చొని అవినీతి అధికారి అక్రమాల సామ్రాజ్యాన్ని ఎండగట్టారు.

లంచాల పిశాచి, నకిలీల సూత్రధారి.
ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ... సస్పెండ్ అయిన అధికారి ఒక లంచాల పిశాచిలా ప్రవర్తించాడని మండిపడ్డారు.కేవలం కోమట్లగూడెం సొసైటీకే పరిమితం కాకుండా, జిల్లా వ్యాప్తంగా వందలాది నకిలీ సభ్యత్వాలను సృష్టించి సాంప్రదాయక వృత్తి నైపుణ్యం లేని అనర్హులకు చెరువులను కట్టబెట్టాడని ధ్వజమెత్తారు. ఏకంగా ప్రభుత్వ ఉన్నత ఉత్తర్వులను సైతం ఫోర్జరీ చేసి, బోగస్ ప్రొసీడింగ్స్ తయారు చేసిన ఇలాంటి ఘోరమైన అవినీతి అధికారి వల్ల ఎంతోమంది నిజమైన ముదిరాజ్ బిడ్డలు ఆకలితో అలమటించారని, సొసైటీల మధ్య గొడవలు పెట్టి పబ్బం గడుపుకున్నాడని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్నాళ్లకు పాపం పండి ఈ అవినీతి తిమింగలం ఇంటికి చేరిందని వారు ఎద్దేవా చేశారు.

ప్రభుత్వానికి జేజేలు.. శ్రమజీవుల పక్షపాతి ఈ ప్రభుత్వం.
పేద మత్స్యకారుల ఆవేదనను, తాము అందించిన ఫిర్యాదులను పరిశీలించి తక్షణమే స్పందించిన ప్రభుత్వంపై ముదిరాజ్ కులస్థులు ప్రశంసల వర్షం కురిపించారు. అక్రమార్కుడిని ఉపేక్షించకుండా, సస్పెన్షన్ వేటు వేసి ప్రభుత్వం తననిజాయితీని, ప్రజాపక్షపాత వైఖరిని చాటుకుందని కొనియాడారు. "శ్రమ నమ్ముకున్న ముదిరాజ్ బిడ్డలకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ నిర్ణయంతో రుజువైంది" అని హర్షం వ్యక్తం చేశారు.ఇంతటిసాహసోపేతమైన, న్యాయమైన నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి కి, మత్స్యశాఖ మంత్రి ఖమ్మం ఇన్చార్జి వాకటి శ్రీహరి కి, ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, విచారణను వేగవంతం చేసిన ఆ శాఖ ఉన్నతాధికారులకు, కమిషనర్ కి ముదిరాజ్ సమాజం తరపున శిరస్సు వంచి హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

బోగస్ సభ్యత్వాలు పూర్తిగా రద్దు చేయాలి.
సస్పెన్షన్ నిర్ణయాన్ని స్వాగతిస్తూనే, అవినీతి అధికారి జిల్లా అంతటా సృష్టించిన అన్ని నకిలీ జీవోలను, బోగస్ సభ్యత్వాలను తక్షణమే రద్దు చేసి స్క్రీనింగ్ కమిటీ ద్వారా నిజమైన మత్స్యకారులకే చెరువులపై పూర్తి హక్కులు కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ పత్రాలను ఫోర్జరీ చేసినందుకు అతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, అక్రమ ఆస్తులను జప్తు చేయాలని కోరారు. పేదల పొట్టకొట్టే అధికారులకు ఈ సస్పెన్షన్ ఒక బలమైన హెచ్చరిక కావాలని ముదిరాజ్ సంఘం స్పష్టం చేసింది. ఈ విలేకరుల సమావేశంలో మన ముదిరాజు మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోప్పెర వెంకట నరసయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులు ప్రతానపు వెంకటేశ్వర్లు ముదిరాజ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొప్పెర జానకి రాములు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కొమ్ము భాస్కర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు, మత్స్యశాఖ కన్వీనర్ బొమ్మకంటి సైదులు ముదిరాజ్, ఉపాధ్యక్షులు చింతనబోయిన సీతారాములు ముదిరాజ్, దంతాల కేశవులు ముదిరాజ్, గొడుగు నాగేశ్వరరావు ముదిరాజ్, బండారి శ్రీను ముదిరాజ్, కోశాధికారి ఓర వెంకటేశ్వర్లు ముదిరాజ్, కార్యదర్శులు పందుల ఉపేందర్ ముదిరాజ్, చామకూరి నాగేశ్వరరావు ముదిరాజ్, గోగుల శ్రీను ముదిరాజ్, నర్ర శేషయ్య ముదిరాజ్, కోమట్లగూడెం మత్స్యపారిశ్రామిక సంఘం అధ్యక్షుడు పిట్టల వెంకటేశ్వర్లు ముదిరాజ్, జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు బుడిగె వెంకటేశ్వర్లు ముదిరాజ్, అడపా ప్రవీణ్ ముదిరాజ్, వివిధ మండలాల ప్రతినిధులు, బాధిత మత్స్యకార సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని 400 కి.మీ మహా సైకిల్ యాత్ర

మర్కుక్ లో ఘన స్వాగతం -మేడిగడ్డ నుండి కొండపోచమ్మ సాగర్ వరకు సైకిల్ యాత్ర

- బొడ్డు రవీందర్ బృందానికి సత్కారం-తెలంగాణ ఎడారిగా మారింది మళ్లీ పచ్చని పంటలు కావాలన్న యాత్రికులు



మర్కుక్ నవంబర్ 04(మీడియా టూ డే)
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రేవంత్ రెడ్డి పీడ వదలాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఎడారిగా మారిన తెలంగాణ రాష్ట్రం మళ్ళీ కేసీఆర్ పాలనలో పచ్చని పంటలుగా మారాలని రైతులు బాగుండాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు బాగుండాలని గోదావరిఖని కి చెందిన బొడ్డు రవీందర్ మాజీ కార్పొరేటర్ ఆధ్వర్యంలో 15 మంది ఉప్పు రాజ్ కుమార్,లక్ష్మణ్ గౌడ్, కాసుపాక వాసు,సర్వేష్, అనిల్, కుమార్, నవీన్, శ్రీను, రాకేష్ లు మేడిగడ్డ నుండి మహా సైకిల్ యాత్ర చేస్తూ దాదాపు 400 కిలోమీటర్లు మహా సైకిల్ యాత్ర చేసి బుధవారం రోజు మర్కుక్ కొండపోచమ్మ సాగర్ కు చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మహా సైకిల్ యాత్ర చేస్తున్న బృందానికి ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలుకుతూ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పాండు గౌడ్,జడ్పీటీసీ రాంచంద్రం, సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు కనకయ్య ముదిరాజ్ బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కనకయ్య, సర్పంచ్లు రాణి మల్లేష్, భవాని బాలకృష్ణ, శ్యామల ప్రవీణ్ ఫ్యాక్స్ వైస్ చైర్మన్ బాలరాజు ఉపసర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు సాయిని మహేష్,భాస్కర్, కరుణాకర్,సుధాకర్ రెడ్డి,శ్రీనివాస్,సతీష్ గౌడ్, కరుణాకర్, మహేష్, జగదీశ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ రెండో విడత ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని నాలుగు మండలాల పరిధిలోని సంబంధిత గ్రామాల్లో మద్యం దుకాణాలు మూసివేయాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి
నాగరాజు (నవంబర్ 04)



అయిజ,అలంపూర్,ఉండవెల్లి,రాజోలి నాలుగు మండలాల పరిధిలో మద్యం దుకాణాలు మూసివేయాలినవంబర్ 3వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి నవంబర్ 5వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మద్యం విక్రయాలు పూర్తిగా నిషేధం ఆంధ్రప్రదేశ్‌లో రెండో విడత ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లాలోని 19 గ్రామాల్లో మద్యం దుకాణాలు,2బి బార్లు,కల్లు దుకాణాలు మూసివేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.తెలంగాణ ఎక్సైజ్ చట్టం 1968లోని సెక్షన్ 20(1) ప్రకారం ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.నవంబర్ 3వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి నవంబర్ 5వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మద్యం విక్రయాలు పూర్తిగా నిలిపివేయాలని స్పష్టం చేశారు.అయిజ మండలంలోని పులికల్ వెనిసోంపురం, రాజాపురం కేశవరం, కుతకనూరు గ్రామాలకు,అలంపూర్ మండలంలోని జిల్లెలపాడు, సుల్తాన్‌పురం, రాయలం పాడు, సింగవరం కాశీపురం గ్రామాలకు వర్తిస్తాయని తెలిపారు. అదేవిధంగా ఉండవెల్లి మండలంలోని బస్వాపురం, పుల్లూరు,కల్గొట్ల, మెన్నిపాడు గ్రామాలు రాజోలి మండలంలోని తుమ్మిళ్ల,ధన్వాడ,రాజోలి, పెద్దధన్వాడ, చిన్నధన్వాడ గ్రామాల పరిధిలో కూడా ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయని పేర్కొన్నారు సంబంధిత గ్రామాల్లోని మద్యం దుకాణాలు బార్లు,కల్లు దుకాణాల నిర్వాహకులు నిర్దిష్ట సమయంలో తప్పనిసరిగా మూసివేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు వ్యాపారులు జిల్లా యంత్రాంగం జారీ చేసిన ఉత్తర్వులకు సహకరించాలని ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని 400 కి.మీ మహా సైకిల్ యాత్ర

మర్కుక్ లో ఘన స్వాగతం

మేడిగడ్డ నుండి కొండపోచమ్మ సాగర్ వరకు సైకిల్ యాత్ర - బొడ్డు రవీందర్ బృందానికి సత్కారం-

తెలంగాణ ఎడారిగా మారింది మళ్లీ పచ్చని పంటలు కావాలన్న యాత్రికులు



మర్కుక్ నవంబర్ 04(మీడియా టూ డే)
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రేవంత్ రెడ్డి పీడ వదలాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఎడారిగా మారిన తెలంగాణ రాష్ట్రం మళ్ళీ కేసీఆర్ పాలనలో పచ్చని పంటలుగా మారాలని రైతులు బాగుండాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు బాగుండాలని గోదావరిఖని కి చెందిన బొడ్డు రవీందర్ మాజీ కార్పొరేటర్ ఆధ్వర్యంలో 15 మంది ఉప్పు రాజ్ కుమార్,లక్ష్మణ్ గౌడ్, కాసుపాక వాసు,సర్వేష్, అనిల్, కుమార్, నవీన్, శ్రీను, రాకేష్ లు మేడిగడ్డ నుండి మహా సైకిల్ యాత్ర చేస్తూ దాదాపు 400 కిలోమీటర్లు మహా సైకిల్ యాత్ర చేసి బుధవారం రోజు మర్కుక్ కొండపోచమ్మ సాగర్ కు చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మహా సైకిల్ యాత్ర చేస్తున్న బృందానికి ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలుకుతూ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పాండు గౌడ్,జడ్పీటీసీ రాంచంద్రం, సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు కనకయ్య ముదిరాజ్ బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కనకయ్య, సర్పంచ్లు రాణి మల్లేష్, భవాని బాలకృష్ణ, శ్యామల ప్రవీణ్ ఫ్యాక్స్ వైస్ చైర్మన్ బాలరాజు ఉపసర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు సాయిని మహేష్,భాస్కర్, కరుణాకర్,సుధాకర్ రెడ్డి,శ్రీనివాస్,సతీష్ గౌడ్,కరుణాకర్, మహేష్, జగదీశ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

రాంటెక్‌కు రానున్న పూజ్య బంతే మహావీరో తేరో

- ఈ నెల 6న రాంటెక్‌లో బంతే మహావీరో తేరో ధమ్మ ప్రవచనం

పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కమిటీ సభ్యుల విజ్ఞప్తి



ముధోల్ నవంబర్ 4, మీడియా టుడే జిల్లా ప్రతినిధి
నిర్మల్ జిల్లా ముధోల్ మండలం రాంటెక్ గ్రామంలో ఈ నెల 6న పూజ్య బంతే మహావీరో తేరో, బంతే బోధి దమ్మో ఆధ్వర్యంలో ప్రత్యేక ధమ్మ ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు విక్రమ్ శీల బుద్ధ విహార్ కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామంలోని విక్రమ్ శీల బుద్ధ విహార్ సమీపంలో ఈ కార్యక్రమం జరగనుంది. సాయంత్రం 5 గంటల వరకు బంతే మహావీరో తేరో, బంతే బోధి దమ్మో ధమ్మ సందేశాన్ని అందించనున్నారు.బంతే వారి ప్రవచనాలు వినడం ద్వారా మనిషి జీవితంలో మంచి మార్పులు వస్తాయని, బుద్ధుని బోధనలు శాంతి, సమానత్వం, సోదరభావం, మానవత్వం వైపు నడిపిస్తాయని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. బంతే మహావీరో తేరో వంటి పూజ్యనీయుల దర్శనం, ప్రవచనం వినే అవకాశం లభించడం ఎంతో అదృష్టమని అన్నారు.ఈ కార్యక్రమానికి దేగాం, ఇలేగాం, బడగాం తదితర గ్రామాలతో పాటు పరిసర గ్రామాల బౌద్ధ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బంతే వారి ఆశీస్సులు పొందాలని, ధమ్మ ప్రవచనాలను వినాలని కోరారు. ఇప్పటికే వివిధ గ్రామాల్లో గోడపత్రికలు పంపిణీ చేస్తూ ప్రజలకు ఆహ్వానం పలుకుతున్నట్లు తెలిపారు.కార్యక్రమ నిర్వహణకు పలువురు బౌద్ధ ప్రజలు తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయం అందిస్తున్నారని, మరింత మంది దాతలు ముందుకు వచ్చి విహార్ టీం సభ్యులకు తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. దాతలు అందించిన వివరాల వివరాలను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయనున్నట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు.

భారతి నగర్‌లో నిర్వహించిన సర్ మేధావులు చర్చ

పాల్గొన్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, నవంబర్ 4 :
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని భారతినగర్‌లో నిర్వహించిన సర్ మేధావుల చర్చా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి పాల్గొన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో సర్ మేధావుల చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ పటాన్‌చెరు ప్రాంత ప్రత్యేక పరిస్థితులు, వలస ఓటర్ల సమస్యలు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యతపై మేధావులతో పలు అంశాలపై లోతుగా చర్చించాలన్నారు. పారదర్శకమైన ఎన్నికలే బలమైన ప్రజాస్వామ్యానికి పునాది. అర్హులైన ఏ ఒక్క ఓటరు జాబితా నుండి తొలగిపోకుండా చూడటంలో పాటు, బోగస్ ఓట్ల ఏరివేతలో ప్రతి పౌరుడు, యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చాము. ఈ కార్యక్రమంలో తమ విలువైన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి, రామచంద్రపురం బీజేపీ డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు రఘువేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి



సైబర్ జాగృత దివస్ లో భాగంగా సైబర్ క్రైమ్ డి.ఎస్.పి. సిహెచ్.ఆర్.వి. ఫణీందర్ సూచనల మేరకు,సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ బి .రవి కుమార్ సైబర్ నేరాలపై , అవగాహన కార్యక్రమాన్ని సోషల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ , టేకులపల్లి, ఖమ్మం లో కాలేజ్ విద్యార్థులకు అవగాహన కల్పించినారు . దీనిలో భాగంగా –అడ్వర్టయిజ్ మెంట్ ఫ్రాడ్ – ఐడెంటిటీ తెఫ్ట్ ఫ్రాడ్, బిజినెస్ మరియు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ లోన్ యాప్ అర్రాస్మెంట్ / బ్లాక్ మెయిల్ , గురుంచి తెలిపారు. ఎవరు అయిన సైబర్ క్రైమ్ కి గురి అయితే వెంటనే 1930 కి కాల్ చేసి నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో కేసు నమోదు చేయాలి అని తెలిపారు. వాట్సాప్ , టేలిగ్రామ్ యాప్ లలో అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదు అని, ఓటిపి లు, బ్యాంక్ వివరాలు షేర్ చేయకూడదు అని తెలిపారు. ఈ కార్యక్రమములో సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ ఎస్. ఐ. ఎం . విజయ్ కుమార్ మరియు హెడ్ కానిస్టేబుల్ యం.ప్రసాద్, మహిళాపోలీస్నాగేంద్రమ్మ,అఫ్సనా మరియు సోషల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్, ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఎ . రీనాధరి దేవి ,కాలేజీ ఫ్యాకల్టీ మరియు విద్యార్థులు హాజరు అయ్యారు.

తుఫాను బాధిత రైతులకు ఎకరాకు రూ. 40,000 పరిహారం చెల్లించాలి


బీజేపీ మండల అధ్యక్షులు పారెల్లి మహేష్



చిలుకూరు,నవంబర్ 4 మీడియా టుడే
ఇటీవల సంభవించిన మురసు తుఫాను వల్ల తీవ్రంగా పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బీజేపీ చిల్కూరు మండల అధ్యక్షులు పారెల్లి మహేష్ డిమాండ్ చేశారు. మండలంలో దెబ్బతిన్న, నేలకొరిగిన పంటలను బీజేపీ శ్రేణులతో కలిసి ఆయన పరిశీలించారు. పెట్టుబడులు కోల్పోయి కన్నీరుమున్నీరవుతున్న అన్నదాతలను ఆదుకునేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు.ముఖ్య డిమాండ్లు:ఎ ఎకరాకు రూ. 40,000 పరిహారం: పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ. 40,000 చొప్పున తక్షణ నష్టపరిహారం చెల్లించాలి.బి మంత్రి పర్యటన: జిల్లా మంత్రి మరియు ఉన్నతాధికారులు తక్షణమే మండలంలో పర్యటించి, పడిపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి.సి ఫసల్ బీమా అమలు: రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను తక్షణమే వర్తింపజేసి, నష్టపోయిన ప్రతి రైతుకూ బీమా క్లెయిమ్ అందేలా చూడాలి.అధికారులు రాజకీయాలకు అతీతంగా పారదర్శక సర్వే జరిపి, అర్హులైన ప్రతి రైతుకూ న్యాయం చేయాలని, లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని పారెల్లి మహేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు కొండా శీను,నరసింహా వర్మ, మండల ఉపాధ్యక్షులు తిపరిశెట్టి బసవయ్య, బోడ అనిల్ కుమార్, బాదే మల్లికార్జున్, గణపరపు నాగరాజు స్థానిక బీజేపీ నాయకులు, బాధిత రైతులు పాల్గొన్నారు.

రామాపురంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

హ్యాండ్‌హెల్డ్ ఎక్స్‌రే యంత్రంతో టీబీ అనుమానితులకు పరీక్షలు



చిలుకూరు,నవంబర్ 4మీడియా టుడే
రామాపురం గ్రామంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట జిల్లా, చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రామాపురం గ్రామ హెల్త్ సెంటర్ కమ్యూనిటీ హాల్‌లో బుధవారం టీబీ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో గతంలో క్షయ వ్యాధి (టీబీ) బారిన పడినవారు, టీబీ లక్షణాలు ఉన్నవారు, షుగర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. టీబీ అనుమానిత కేసులకు అక్కడికక్కడే హ్యాండ్‌హెల్డ్ ఎక్స్‌రే యంత్రం ద్వారా ఛాతీ ఎక్స్‌రేలు తీసి వ్యాధి నిర్ధారణకు అవసరమైన పరీక్షలు చేపట్టారు.టీబీ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి, బాధితులకు సరైన చికిత్స అందించడంతో పాటు వ్యాధి వ్యాప్తిని అరికట్టడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వైద్య సిబ్బంది తెలిపారు. ప్రజలు టీబీ లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్, చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సుభాష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటయ్య, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ బి. రాములు, యమ్ ల్ ఎచ్ పి డాక్టర్ వి. భరత్ చంద్ర, టీ బి ఏచ్ వి మహేష్, యమ్ ల్ ఎచ్ పి లు స్వాతి, జోష్నా, ఏ యన్ ఎమ్ లు ఎ. మహేశ్వరి, షేక్ మీరాబి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రామకోటి రామరాజు కృషి పట్టుదల అమోఘం

భద్రాచలం కార్తీకమాస పూజల కరపత్రాలు ఆవిష్కరించిన

గజ్వేల్ ఏసీపీ నర్సింలు -నవంబర్ 10 నుండి డిసెంబర్ 8 వరకు పూజలు



గజ్వేల్ నవంబర్ 04 (మీడియా టూ డే) భక్తి భావాన్ని ప్రజల్లో పెంపొందిస్తూ ఆధ్యాత్మిక సేవలకు అంకితమవుతున్న భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు కృషి పట్టుదల అభినంద నీయమని గజ్వేల్ ఏసీపీ నర్సింలు కొనియా డారు. భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో నిర్వహించనున్న కార్తీకమాస ప్రత్యేక పూజల కరపత్రాలను బుధవారం ఆయన చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏసీపీ మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ నుంచి డిసెంబర్ 8వ తేదీ వరకు జరిగే కార్తీక మాస ప్రత్యేక పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. భద్రాచలం నుంచి గోటి తలంబ్రాలు ముత్యాల తలంబ్రాలు వంటి విశిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా భక్తి భావాన్ని విస్తృతం చేస్తున్న రామకోటి రామరాజు సేవలు ప్రశంసనీయమని ఏసీపీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పల్లెపహాడ్ మాజీ సర్పంచ్ కొక్కొండ శ్రీనివాస్, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు గాడిపల్లి శ్రీనివాస్, కొండపోచమ్మ డైరెక్టర్ గుండు లక్ష్మణ్, పద్మశాలి జిల్లా ప్రచారకులు గాడిపల్లి బలరాం, లాయర్,న్యూస్ మీడియా నివాస్,సబ్బని నరేష్ పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకర్ల బుకింగ్ నిలిపివేతపై బీజేపీ ఆగ్రహం

ప్రజల ఇబ్బందులు తొలగించాలి

జలమండలి డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం



ఉపేంద్ర నాయుడు కూకట్‌పల్లి, నవంబర్ 4 (మీడియా టుడే ప్రతినిధి)

కూకట్‌పల్లి అసెంబ్లీ పరిధిలోని బాలాజీనగర్, కేపీహెచ్‌బీ డివిజన్లలో గత వారం రోజులుగా కొత్త వాటర్ ట్యాంకర్ల బుకింగ్ నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ కూకట్‌పల్లి ఓబీసీ మోర్చా కన్వీనర్ జి. వినోద్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ సమస్యపై జలమండలి డిప్యూటీ కమిషనర్ త్రినాథ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్యాంకర్ల నీటిపై ఆధారపడే ప్రజలతో పాటు హోటళ్లు, రెస్టారెంట్లు, హాస్టళ్లు, ఆసుపత్రులు, నిర్మాణ రంగాలపై కూడా ప్రభావం పడుతోందన్నారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా బుకింగ్‌లు నిలిపివేయడం సరికాదన్నారు. ప్రభుత్వం, జలమండలి అధికారులు వెంటనే స్పందించి వాటర్ ట్యాంకర్ల బుకింగ్‌లను పునరుద్ధరించాలని, నిరంతర నీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు.

మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి,సహాయక చర్యలు చేపట్టాలి




04-11-2026

గార్ల మండలాన్ని కరువ మండలంగా ప్రకటించి, కరువు సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.స్థానిక మంగపతిరావు భవనంలో కుంట రామకృష్ణ అధ్యక్షతన బుధవారం జరిగిన వ్య,కా,స మండల కమిటీ సమావేశంలో అయన మాట్లాడుతూ విబి జీ రాంజీ పథకం ద్వారా పనులు చేపట్టడంతో పాటు పని దినాలు పెంచి,కనీస వేతనాలు అమలు చేయాలని,కరువు పెన్షన్ రైతులకు, కూలీలకు నెలకు 10వేల రూ,లు చొప్పున 6 నెలలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు కురువక పంటలు దెబ్బతిని రైతులు అప్పుల ఊబిలో కురుకుపోయారని దీంతో మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ప్రస్తుత పరిస్థితుల రీత్యా తాగునీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని దీనిని దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు చేయాలని, పంచాయతీలకు ప్రత్యేక కరువు నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో వ్య. కా. స మండల గౌరవ అధ్యక్షులు కందునూరి శ్రీనివాస్, జిల్లా నాయకులు బి రాజ్యలక్ష్మి,ఇమ్మడి లచ్చయ్య,పి. వెంకన్న, సందీప్, జె. శ్రీను, టీ. ధనమ్మ,టీ. జ్యోతి, బి. పద్మ, తదితరులు ఉన్నారు

మురసు తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

టి జిఐడిసి చైర్మన్ మువ్వా విజయ బాబు

మీడియా టుడే/ సత్తుపల్లి . నవంబర్ 4



?ముందస్తు జాగ్రత్తలే ముప్పు నుంచి రక్షణ ప్రజలకు మువ్వా విజయ్ బాబు సూచన?మురసు తుఫాన్ ప్రభావం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టిజి ఐడీసి కార్పొరేషన్ మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు సూచించారు.?తుఫాన్ కారణంగా భారీ వర్షాలు, ఈదురుగాలులు సంభవించే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా శిథిలావస్థలో ఉన్న పురాతన ఇళ్లలో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించారు.? అత్యవసర పరిస్థితులు మినహా ప్రజలు ప్రయాణాలను వాయిదా వేసుకోవడం మంచిదని పేర్కొన్నారు. విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలు, చెట్ల కింద ఉండటం వంటి ప్రమాదకర పరిస్థితులకు దూరంగా ఉండాలని తెలిపారు.?ప్రభుత్వ అధికారులు, పోలీస్, విపత్తు నిర్వహణ శాఖ సూచనలను ప్రజలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.పిల్లలు, వృద్ధులు, మహిళల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ?ప్రజల ప్రాణ భద్రతే ప్రధానం అప్రమత్తతతో వ్యవహరించి తుఫాన్ ముప్పును ఎదుర్కొందామని ముమ్వా విజయ్ బాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

దివ్యాంగుల జిల్లా స్థాయి ఆటల పోటీలలో సత్తా చాటిన సైదాపూర్ మండల విద్యార్థులు



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 4

కరీంనగర్ జిల్లా స్థాయిలో నవంబర్ 3 న నిర్వహించిన దివ్యాంగుల (జఔచీ) ఆటల పోటీలలో సైదాపూర్ మండలం నుండి పాల్గొన్న ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరు పిల్లలు 5 బహుమతులు సాధించారు .వ్యాస రచన ప్రథమ, చెస్ ద్వితీయ, మ్యూజికల్ చైర్ ప్రథమ, బెలూన్ ఫాల్ ప్రథమ, ఫ్రాగ్ జంప్ ప్రథమ బహుమతులుసాధించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి కట్ట రవీంద్ర చారి మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆర్. ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక ఉపాధ్యాయులు వెంకటేష్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

స్టడీ మెటీరియలను ఉపయోగించుకోవాలి

-జిల్లా కలక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పి కె.నరసింహ

- ఒత్తిడికి గురికాకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- లక్ష్యం, గమ్యం స్పష్టంగా ఉండాలి - ఎక్కువ మంది ఉద్యోగాలు సాధించాలి

-...జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ - కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలి

- నిరంతర కృషితో సాధన చేస్తే అన్ని సాధ్యమే.- జిల్లా ఎస్పీ నరసింహ

11 పుస్తకాలతో కూడిన స్టడీ మెటీరియల్ పంపిణీ



కోదాడ, నవంబర్ 04 (మీడియా టుడే)-:

ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు జిల్లా యంత్రాంగం, జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత ముందస్తు శిక్షణను సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహ సూచించారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు ఉద్యోగాల ఆశావహ యువతకు ఉచిత శిక్షణ అందించడంలో భాగంగా కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలకు చెందిన 200 మంది అభ్యర్థులకు కోదాడ పట్టణంలోని కేఆర్ఆర్ కళాశాల ప్రాంగణంలో శిక్షణ నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు ఈరోజు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ అధికారుల సమక్షంలో 11 పుస్తకాలతో కూడిన స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ.జీవితంలో లక్ష్యం స్పష్టంగా ఉండాలని, గమ్యాన్ని చేరుకునేందుకు మంచి ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా అధిగమించాలని, పరీక్షల విషయంలో ఒత్తిడికి గురికావద్దని అన్నారు. చదవాల్సిన సబ్జెక్ట్ ఎంత ఉంది, పరీక్షకు అందు బాటులో ఉన్న సమయం ఎంత ఉందో ముందుగానే అంచనా వేసుకుని సమయాన్ని వృథా చేయకుండా చదువుకోవాలన్నారు. గత ప్రశ్నాపత్రాలను పరిశీలించి ప్రశ్నల సరళిపై అవగాహన పెంచుకోవాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సూచించారు. పరీక్ష సమయానికి సబ్జెక్టుపై కనీసం మూడుసార్లు రివిజన్ చేసుకునేలా ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎస్పీ నరసింహ ఐపీఎస్ రూపొందించిన ప్రణాళికతో, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, సూర్యాపేట, తుంగతుర్తి ఎమ్మెల్యేల సహకారంతో జిల్లా వ్యాప్తంగా 400 మంది పోలీసు ఉద్యోగాల ఆశావహ యువతకు ఉచిత శిక్షణ అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. నైపుణ్యం కలిగిన అధ్యాపక బృందం, ఫిజికల్ ఈవెంట్స్‌లో అనుభవం ఉన్న పోలీసు సిబ్బందితో పాటు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పిస్తూ శిక్షణను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. అభ్యర్థులకు మంచి సబ్జెక్టుతో కూడిన 11 పుస్తకాల స్టడీ మెటీరియల్ అందించడం ద్వారా పరీక్షలకు మరింత మెరుగ్గా సిద్ధమయ్యే అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ యువత విలాసాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదువుకోవాలని, నిత్యం సాధన చేస్తే అసాధ్యం అనేది ఉండదని అన్నారు. సమయాన్ని వృథా చేయకుండా శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మంచి భోజన, వసతి సౌకర్యాలతో ఉచిత శిక్షణ అందిస్తున్నామని, ఒక యజ్ఞంలా కృషిచేసి ప్రతి ఒక్కరూ పోలీసు ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి గార్ల ప్రత్యేక పర్యవేక్షణతో ఎక్కువ మంది యువత పోలీసు ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శిక్షణ అందించేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తున్నారని అన్నారు. అభ్యర్థులకు ప్రయాణ ఇబ్బందులు లేకుండా కోదాడ, హుజూర్‌నగర్ ప్రాంతాలకు చెందిన 200 మంది అభ్యర్థులకు కోదాడలోనే శిక్షణ ఏర్పాటు చేశామని, జిల్లా వ్యాప్తంగా మొత్తం 400 మంది అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందిస్తున్నామని వివరించారు. ఈ శిక్షణకు అభ్యర్థుల ఎంపికలో భాగంగా 1,400 మందికి పరీక్ష నిర్వహించి, ప్రతిభ ఆధారంగా 400 మందిని ఎంపిక చేశామని తెలిపారు. నైపుణ్యం కలిగిన అధ్యాపకులు, అనుభవజ్ఞులైన పోలీసు సిబ్బందితో నాణ్యమైన శిక్షణ అందిస్తున్నామని, అభ్యర్థులు పట్టుదలతో చదివి ఉద్యోగాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఉచిత శిక్షణ అభ్యర్థులకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన.. పోస్టర్ ఆవిష్కరణ..

ప్రస్తుత సాంకేతిక యుగంలో స్మార్ట్‌ఫోన్లు, ఇంటర్నెట్ వినియోగం విస్తృతంగా పెరుగుతున్న నేపథ్యంలో వాటిని సద్వినియోగం చేసుకోవడంతో పాటు సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ సిబ్బంది అభ్యర్థులకు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలు, నకిలీ లింకులు, ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాల గురించి వివరించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచికి ఉపయోగించుకోవాలని, సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ అధికారులతో కలిసి సైబర్ సెక్యూరిటీ అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ సంతోష్ కిరణ్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఇన్‌స్పెక్టర్లు రామారావు, శివకుమార్, చరమందరాజు, రామకృష్ణారెడ్డి, ఆర్ఎస్ఐలు సాయిరాం, సురేష్, అన్వర్, అధ్యాపకులు, శిక్షణ అందిస్తున్న పోలీసు సిబ్బంది, అభ్యర్థులు పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యూసీ గోదాంలో కలెక్టర్, ఎస్పీ తనిఖీలు

బియ్యం నాణ్యతలో రాజీ పడొద్దు.. అధికారులకు కలెక్టర్ ఆదేశం

ఆరు బఫర్ గోదాంల హమాలీలకు లేబర్ కార్డులు ఇప్పిస్తాం

కోదాడ, నవంబర్ 04 (మీడియా టుడే)-:

గోదాంలలో బియ్యం నిల్వ, నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయొద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కోదాడ సమీపంలోని బాలాజీనగర్ ఎస్‌డబ్ల్యూసీ గోదాంను జిల్లా కలెక్టర్, ఎస్పీ కె. నరసింహా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. గోదాంలోని బియ్యం నిల్వలను, నిర్వహణ తీరును పరిశీలించారు. స్టాక్ రికార్డులను తనిఖీ చేయడంతో పాటు బియ్యం శాంపిల్స్ సేకరించి నాణ్యత పరీక్షలు చేయించారు. పరీక్ష ఫలితాలు సంతృప్తికరంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదలకు పంపిణీ చేసే సన్న బియ్యాన్ని జాగ్రత్తగా నిల్వ చేయాలని సూచించారు. బియ్యం నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని గోదాం మేనేజర్, టెక్నికల్ అసిస్టెంట్లకు స్పష్టం చేశారు. నిల్వ చేసే విధానం, భద్రతా ప్రమాణాలు, ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్ (ఎఫ్ఐఎఫ్ఓ) పద్ధతిని తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

హమాలీలకు లేబర్ కార్డులు

అనంతరం గోదాంలో పనిచేస్తున్న హమాలీలతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. తమకు లేబర్ కార్డులు ఇప్పించాలని వారు కోరగా కలెక్టర్ వెంటనే స్పందించారు. సంబంధిత లేబర్ అధికారితో మాట్లాడి జిల్లాలోని ఆరు బఫర్ గోదాంలలో పనిచేస్తున్న హమాలీలందరికీ లేబర్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హమాలీల ఇతర సమస్యలను కూడా పరిశీలించి పరిష్కరి స్తామని హామీ ఇచ్చారు. దీంతో హమాలీలు కలెక్టర్‌కు కృతజ్ఞ తలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారా యణ, జిల్లా సివిల్ సప్లైస్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తాసిల్దార్ సంతోష్ కిరణ్ ఎస్‌డబ్ల్యూసీ మేనేజర్ సందీప్, టెక్నికల్ అసిస్టెంట్లు భాస్కర్ రెడ్డి, అరుణ తదితరులు పాల్గొన్నారు.



ఉస్మానియాలో కండక్టర్ ప్రవళిక మృతదేహానికి నివాళులర్పించిన మంత్రి పొన్నం

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 4

ఉస్మానియా ఆసుపత్రి మార్చురీ వద్ద కండక్టర్ ప్రవళిక పార్థివదేహానికి మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులర్పించారు. ప్రవళిక తల్లిని పరామర్శించి వారికి టిఎస్ ఆర్ టిసి కుటుంబం అండగా ఉంటుందని హామీ ఇవ్వడంజరిగింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రవళిక తల్లికి ఉద్యోగం, ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వం, ఆర్టీసీ నుండి 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇస్తామని ప్రకటించారు. ఆర్టీసీ తీసుకున్న నిర్ణయంలో భాగంగా బ్యాంకు నుండి కోటి రూపాయలు ప్రమాదా భీమా అందనుందని వివరించారు. ఇటీవల ప్రయాణికులతో జరిగిన వివాదంలో ప్రవళిక బస్సు టైర్ల కింద పడి తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని సాయి సంజీవని ఆసుపత్రిలో ప్రవళికకు మెరుగైన వైద్యం అందించామని, వారు ఆరోగ్యం మెరుగుపడి త్వరగా కోలుకొని తిరిగి విధుల్లో చేరుతారని ఆశించానన్నారు. వారు మృతి చెందడం అత్యంత బాధాకరమైన విషయమని సంతాపం తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పట్టభద్రులందరూ ఓటు హక్కును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్‌పల్లిలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం



ఉపేంద్ర నాయుడు కూకట్‌పల్లి, నవంబర్ 4 (మీడియా టుడే ప్రతినిధి)

హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కూకట్‌పల్లి డివిజన్‌లో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిం చారు. డివిజన్ బీజేపీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతుల పాత్ర కీలకమని, నిర్ణీత గడువులోగా ఓటరు నమోదును పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి డివిజన్‌లో అర్హులైన పట్టభద్రులను గుర్తించి, వారందరికీ అవగాహన కల్పించేలా బీజేపీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకుడు శ్రీనివాస్ గౌడ్, డివిజన్ ఎమ్మెల్సీ ఎన్రోల్మెంట్ కన్వీనర్ శంకర్ రెడ్డి, కో-కన్వీనర్ వినయ్, కొమ్ము ప్రభాకర్, ప్రశాంత్ రావు, రాహుల్ తేజ, శేఖర్ రావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మురసు తుఫాన్ ప్రభావంతో నీట మునిగిన వరి

పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



మీడియా టుడే / సత్తుపల్లి. నవంబర్ 4

మురసు తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు సత్తుపల్లి మండలంలోని పలు గ్రామాల్లో వరి పంట పొలాలు నీట మునిగాయి. దీంతో పంటలు దెబ్బతిని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల పరిస్థితిని తెలుసుకునేందుకు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ క్షేత్రస్థాయిలో పర్యటించి, నీట మునిగిన వరి పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా పంట పొలాల్లో నిలిచిన వర్షపు నీటిని, పంటలకు జరిగిన నష్టాన్ని స్వయంగా పరిశీలించి రైతులతో మాట్లాడారు. తుఫాన్ కారణంగా ఎదురైన ఇబ్బందులు, పంట నష్టానికి సంబంధించిన వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు.అన్నదాతలు ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయి అందోళన చెందుతున్న నేపథ్యంలో, రైతులకు అండగా నిలవడం, పంట నష్టాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, నష్టాన్ని అంచనా వేసేలా చర్యలు చేపట్టడం వంటి అంశాలపై దృష్టి సారించారు.రైతులకు అండగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహనా కమల్ పాషా, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు,వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల సోమిరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు,నీటిపారుదల శాఖ అధికారులు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో ఎన్ ఆర్ ఎస్ విద్యార్థి ప్రతిభ.

కోదాడ, నవంబర్ 04 (మీడియా టుడే)-:

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం భువ నగిరిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్ 17 వాలీబాల్ పోటీల్లో కోదాడ పట్టణానికి చెందిన ఎన్ ఆర్ ఎస్ కాలేజీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థి తేజశ్రీ ఉమ్మడి నల్గొండ జిల్లా జట్టుకు ఎంపికైంది. అంతేకాక ఆ పోటీల్లో మంచి ప్రతిభ కనబర్చి బెస్ట్ ప్లేయర్ అవార్డు పొందింది. ఈ సందర్భంగా బుధవారం కాలేజీలో జరిగిన కార్యక్రమంలో తేజశ్రీని కాలేజీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాలరావు, ప్రిన్సిపాల్ జీ వీ, వైస్ ప్రిన్సిపల్ పీ ఎన్ ఆర్ తో పాటు పలువురు లెక్చరర్లు అభినందించారు. తేజశ్రీ భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించాలని వారు కోరారు.

మణుగూరు కండక్టర్ ప్రవల్లిక మృతికి
కోదాడ ఆర్టీసీ డిపోలో నివాళులు

తోటి ఉద్యోగిని కోల్పోవడంతో విషాదంలో ఆర్టీసీ కార్మికులు



కోదాడ, నవంబర్ 04 (మీడియా టుడే)- కోదాడ మణుగూరు ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న జి. ప్రవల్లిక మృతి పట్ల కోదాడ ఆర్టీసీ డిపోకు చెందిన కార్మికులు తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోదాడ ఆర్టీసీ డిపో ఆవరణలో ప్రవల్లిక చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కొద్దిసేపు మౌనం పాటించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. ఆర్టీసీ సంస్థలో విధులు నిర్వహిస్తున్న తోటి ఉద్యోగిని అకాలంగా మృతి చెందడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ఉద్యోగుల మధ్య ఉండే అనుబంధం, ఆత్మీయత ఎంతో గొప్పదని, అలాంటి సహోద్యోగిని కోల్పోవడం ఆర్టీసీ కార్మిక కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ప్రవల్లిక మృతి వార్త తమను తీవ్రంగా కలచివేసిందని, ఆమెతో కలిసి పనిచేసిన అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఉద్యోగుల జీవితాల్లో సుఖదుఃఖాలు పరస్పరం పంచుకునే ఆర్టీసీ కుటుంబంలో ఒక సభ్యురాలిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, మృతురాలి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు కోదాడ ఆర్టీసీ డిపో కార్మికులు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ నివాళుల కార్యక్రమంలో కోదాడ ఆర్టీసీ డిపోకు చెందిన పలువురు ఉద్యోగులు, కార్మికులు పాల్గొని జి. ప్రవల్లికకు కన్నీటి వీడ్కోలు పలికారు.

నీటి నిల్వ పనులకు ప్రజలు అధిక ప్రాధాన్యతనివ్వాలి
సర్పంచ్ దున్నా శ్రీనివాస్



నడిగూడెం, నవంబర్04. మీడియా టుడే; ప్రభుత్వం చేపడుతున్న నీటి నిల్వ పనులకు అధిక ప్రాధాన్యతనిస్తూ రైతులు, ప్రజలు సహకరించాలని గ్రామ సర్పంచి దున్నా శ్రీనివాస్ కోరారు.బుధవారం నడిగూడెం మండల కేంద్రంలో జల సంరక్షణ కుంట పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా ప్రభుత్వం చేపడుతున్న నీటి నిల్వ పనులు జల సంరక్షణ కుంటలు,పంట కుంటలు,నీటి కుంటలు,బోర్ వెల్ రీఛార్జి, ఇంకుడు గుంతలు నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి,టెక్నికల్ అసిస్టెంట్ అంజిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, ఉపాధి కూలీలు జలీల్, వెంకన్న,శ్రీలేఖ, లింగయ్య,లక్ష్మి సుజాత,కళ్యాణి,మాధవి, రజిని,విజయమ్మ పాల్గొన్నారు.

శ్రీ షిరిడి సాయిబాబా వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం

నడిగూడెం, నవంబర్04. మీడియా టుడే:



స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో బుధవారం 25వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం బాబా వారికి మంగళ స్నానం అనంతరం సుప్రభాత సేవ, కాకడ హారతి, విగ్నేశ్వర పూజ, జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం సాయి నామ సంకీర్తన ప్రారంభించారు. 24 గంటల పాటు సాయి నామ సంకీర్తన కొనసాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని భగవంతుడు కృపకు పాత్రులయ్యారు. ఏకాహం దాతలు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. నేడు పంచామృత పలరసాలతో అభిషేకాలు, ప్రత్యేక పుష్పాలంకరణ, సహస్రనామ పూజలు, ఆధ్యాత్మిక సందేశాలు, సాయి సత్సంగం, భజన కార్యక్రమాలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం ఒంటిగంటకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. మొదటిరోజు పెద్ద ఎత్తున భక్తులు వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని భగవంతుడి కృపకు పాత్రులు అయ్యారు. ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా షిరిడి సాయిబాబా మందిర సమితి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పందిరి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి అనంతల కృష్ణయ్య, కమిటీ సభ్యులు, దాతలు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకి గౌరవ వేతనం
నెలకి 18000 రూపాయలు ఇవ్వాలి
రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శిలిబెల్లంకొండ సత్యనారాయణ



నడిగూడెం, నవంబర్04. మీడియా టుడే: ఫీల్డ్ అసిస్టెంట్ లకి గౌరవ వేతనం నెలకి 18000 రూపాయలు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 15వ తారీకు నుండి 18 తారీకు వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే అఖిలభారత కిసాన్ మహాసభలను జయప్రదం చేయాలని ప్రచారంలో భాగంగా నడిగూడెం మండల కేంద్రంలో ఫీల్డ్ అసిస్టెంట్లును కలిసి వారి సమస్యలను తెలుసుకున్న రైతు సంఘం, ప్రజాసంఘాల బృందం ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన 47 79 జీవోని రద్దుపరిచి ఫీల్డ్ అసిస్టెంట్ లకి న్యాయం చేయాలని, గత 20 సంవత్సరాల నుండి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లుగా సేవలందిస్తున్నారని వారిని ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ ప్రచారంలో గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, రైతు సంఘం సీనియర్ నాయకులు వీరాంజనేయులు, ఎస్కే లతీఫ్ బాబు, సుధాకర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ల మండల అధ్యక్షులు పద్మ ,కొరట్ల వెంకటేశ్వర్లు, అంబేద్కర్, సీతారాం రెడ్డి ,ఎస్.కె మాసంబి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీ కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సాయం అందజేత.



వర్ధన్నపేట నవంబర్ 4 మీడియా టుడే ఉపాధి హామీ పథకం పనులు చేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన పర్వతగిరి మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సల్ల సమ్మయ్య కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.2 లక్షల ఆర్థిక సహాయం చెక్కును వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అందజేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు ఈ చెక్కును అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న సమ్మయ్య మరణం ఎంతో బాధాకరమని అన్నారు. ఈ కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వం ద్వారా అందాల్సిన సంక్షేమ పథకాలు, ఇతర సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందించిన రూ.2 లక్షల ఆర్థిక సహాయం బాధిత కుటుంబానికి కొంతమేర ఊరటనిస్తుందని పేర్కొంటూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోశాల వెంకన్న, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈగ దామోదర్, ఏఎంసీ మాజీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యన్న, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తూల్ల రవి, పలువురు సీనియర్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీలో ముకుంద జ్యువెలర్స్ షోరూం ప్రారంభం









కూకట్ పల్లి, నవంబర్ 04 మీడియా టుడే ప్రతినిధి కేపీహెచ్‌బీ మెయిన్ రోడ్డులోని పీఎన్ఆర్ ఎంపైర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ముకుంద జ్యువెలర్స్ షోరూంను ఐటీ, పరిశ్రమలు, వాణిజ్యం, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. వీరితో పాటు బీ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్, మాజీ డివిజన్ అధ్యక్షుడు కృష్ణ రాజ్‌పుత్ తదితరులు పాల్గొన్నారు. షోరూం నిర్వాహకులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

బాలలకు చట్టాలపై అవగాహన అవసరం

ప్రతి చిన్నారికి హక్కులు, రక్షణ, నాణ్యమైన విద్య అందాలి

బాలసదన్‌లో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య



సంగారెడ్డిజిల్లా, మీడియా టుడే,నవంబర్ 4. బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి బి. సౌజన్య అన్నారు. జాతీయ న్యాయ సేవా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా బుధవారం సంగారెడ్డిలోని బాలసదన్‌లో చిన్నారులకు న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి బాలుడు, బాలికకు సమాన హక్కులు, గౌరవం, రక్షణతో పాటు నాణ్యమైన విద్య పొందే హక్కు ఉందని తెలిపారు. బాలల హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వం పలు చట్టాలను అమలు చేస్తోందని వివరించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నిషేధం, బాలలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పోక్సో), శారీరక, మానసిక వేధింపుల నివారణ వంటి అంశాలపై చిన్నారులకు అవగాహన కల్పించారు.అలాగే బాలల అక్రమ రవాణా, దోపిడీ, ఇతర అసాంఘిక కార్యకలాపాల నుంచి తమను తాము ఎలా రక్షించుకోవాలో వివరించారు. విద్యా హక్కు, బాలల సమగ్ర అభివృద్ధి, తమకు ఎదురయ్యే సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసే విధానాలను తెలియజేశారు. అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం పొందే హక్కు ఉందని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .చిన్నారులు తమ హక్కుల గురించి తెలుసుకోవాలని, ఎవరైనా వేధింపులకు గురిచేసినా, అన్యాయం జరిగినా భయపడకుండా ఉపాధ్యా యులు, సంబంధిత అధికారులు, బాలల సంరక్షణ అధికారులకు తెలియజేయాలని సౌజన్య సూచించారు. బాలసదన్‌లోని పిల్లలకు ఎలాంటి న్యాయపరమైన సహాయం అవసరమైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.జాతీయ న్యాయ సేవా దినోత్సవ వారోత్సవాల ప్రధాన ఉద్దేశం న్యాయ సేవలను ప్రజలకు చేరువ చేయడం, ముఖ్యంగా బాలలకు చట్టాలపై అవగాహన కల్పించడం, ఉచిత న్యాయ సహాయంపై చైతన్యం తీసుకురావ డమేనని పేర్కొన్నారు.

తుఫాన్ బీభత్సం - పాపిగూడెంలో రోడ్లన్నీ కొట్టుకుపోయాయి

ప్రయాణికుల రాకపోకలు నిలిచిపోయాయి, గ్రామస్తుల అవస్థలు

(మీడియా టుడే)ఆగష్టు 4 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి మధు

గత రెండు రోజులుగా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం ఊట్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల పాపిగూడెం గ్రామంలో రోడ్లన్నీ కొట్టుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వరద నీటి ఉధృతికి రోడ్డు పక్కన మట్టి కోసుకుపోయి, తారు రోడ్డు మధ్యలో పెద్ద పెద్ద గొయ్యిలు ఏర్పడ్డాయి. కొన్ని చోట్ల రోడ్డు సగం వరకు కూలిపోయింది. దీంతో వాహనాలు వెళ్లే పరిస్థితి లేక ప్రయాణికుల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

విద్యార్థులకు, రైతులకు తీవ్ర ఇబ్బంది:
పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, కళాశాలకు వెళ్లే యువత రోడ్డు లేక ఇళ్లకే పరిమితం అయ్యారు. పొలాలకు వెళ్లలేక రైతులు పంట పనులు చేయలేకపోతున్నారు.

రోగుల పరిస్థితి దారుణం:
అత్యవసరంగా ఆసుపత్రికి వెళ్లాల్సిన రోగులు, గర్భిణీలు అంబులెన్స్ కూడా రాలేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్డు పరిస్థితి చూసి ప్రమాదాలు జరుగు



తాయేమోనని గ్రామస్తులు భయపడుతు న్నారు.అధికారులు వెంటనే స్పందించి, కొట్టుకు పోయిన రోడ్డును తాత్కాలికంగా మరమ్మత్తు చేసి రాకపోకలను పునరుద్ధరించాలని, శాశ్వతంగా నాణ్యమైన రోడ్డు వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేనిపక్షంలో పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతి నిధులు గ్రామాన్ని సందర్శించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి
అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి

సిర్గాపూర్ మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



నారాయణఖేడ్: మండలంలోని గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను అధికారులు, ప్రజాప్రతి నిధుల సమన్వయంతో పరిష్కరించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సూచించారు. బుధవారం సిర్గాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.గ్రామాల్లో తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు.ఈ సమావేశంలో మండల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రామాపురంలో అయ్యప్ప స్వామికి పాలాభిషేకం

పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు

బసవయ్య గురుస్వామి ఆధ్వర్యంలో



చిలుకూరు నవంబర్ 4 (మీడియా టుడే-:) చిలుకూరు మండలం రామాపురం గ్రామంలో బుధవారం । అయ్యప్ప స్వామి మందిరంలో బసవయ్య గురుస్వామి ఆధ్వర్యంలో ।బుధవారం సందర్భంగా అయ్యప్ప స్వామి స్వామివారి పాలాభిషేకం నిర్వహించారు అనంతరం పల్లవి సేవ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామికి అభిషేకాల దాతగా వేమూరి జానకి సహకరించారు అనంతరం స్వామివారి అభిషేకంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ ధరించిన భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

మురుసు తుఫాను ప్రభావాన్ని పరిశీలించిన సత్తుపల్లి సిఐ

నీటి ప్రవాహాన్ని తక్కువ అంచనా వేయొద్దు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి- అత్యవసరం అయితేనే బయటకు రావాలి

సత్తుపల్లి సిఐ తుమ్మలపల్లి శ్రీహరి

మీడియా టుడే/సత్తుపల్లి - నవంబర్ 4. భారీ వర్షాలు కారణంగా సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో రహదారులపై వరద నీరు ప్రవహిస్తుండటంతో పోలీసులు అప్రమత్త మయ్యారు .ప్రజల భద్రత దృష్ట్యా మూడు రహదారుల్లో రాకపోకలు నిలుపివేశారు.సత్తుపల్లి పట్టణంలోని సిద్ధారం రోడ్డు లో ఎం ఆర్ గార్డెన్ సమీపంలో , అలాగే కిష్టారం నుండి యాతాల కుంటకు వెళ్లే రహదారిపై, రుద్రాక్షపల్లి నుంచి నాచారం వెళ్లే మార్గంలో నీటి ప్రవాహం కొనసాగుతుంది. కాబట్టి ఆ యా రహదారులను పోలీసులు తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి సిఐ తుమ్మలపల్లి శ్రీహరి మాట్లాడుతూ వరద ప్రవాహాన్ని తక్కువ అంచనా వేసి వరదలో వెళ్లి రహదారులను దాటేందుకు ప్రయత్నించవద్దు అని ప్రజలకు సూచించారు. ప్రమాదకరమైన పరిస్థితులలో ప్రయాణించి ప్రాణాల మీదకి తెచ్చుకోవద్దని హెచ్చరించారు. అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దు అని సూచించారు. ఎప్పటికప్పుడు పోలీసులు వరద ప్రవాహాన్ని పరిశీలించాలి అని, ప్రజలకు పోలీసులు అందుబాటులో ఉండాలని తెలియజేశారు.

యువత లక్ష్య సాధనకు ప్రభుత్వం అండగా ఉంటుంది

శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీస్ ఉద్యోగాలు సాధించాలి.

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క



ములుగు జిల్లా నవంబర్04(మీడియా టుడే) యువత లక్ష్య సాధనకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, పట్టుదలతో చదివి పోలీస్ ఉద్యోగాలు సాధించాలని అభ్యర్థులకు సూచించారు.బుధవారం ములుగు ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను మంత్రి పరిశీలించారు. శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో నేరుగా మాట్లాడి, వారి చదువు, శిక్షణా విధానం, వసతి సౌకర్యాలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షల్లో మెరుగైన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అభ్యర్థులు లక్ష్యంపై దృష్టి సారించి, క్రమశిక్షణతో శిక్షణ పొందాలని సూచించారు. ఎక్కువ మంది అభ్యర్థులు ప్రిలిమినరీ పరీక్షల్లో అర్హత సాధించి, తదుపరి దశల్లోనూ ప్రతిభ కనబరిచి పోలీస్ ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. అభ్యర్థుల విజయానికి అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.అనంతరం మంత్రి శిక్షణార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, డీఎస్పీ రవీందర్, ఆర్ఐ, సీఐ, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వట్టి ఉపేందర్ రెడ్డి

కూకట్ పల్లి, నవంబర్ 04 మీడియా టుడే ప్రతినిధి



కూకట్‌పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్, కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వట్టి ఉపేందర్ రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను మర్యాదపూర్వకంగా కలిశారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వట్టి ఉపేందర్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకుల మధ్య ఆత్మీయ వాతావరణంలో సమావేశం జరిగింది.

తానూర్ మేట్లకు విధి నిర్వహణపై ప్రత్యేక శిక్షణ

తానూర్ నవంబర్ 04

మీడియా టుడే జిల్లా ప్రతినిధి



నిర్మల్ జిల్లా తానూర్ మండల పరిషత్ కార్యాలయంలో వీబీజీ రామ్ జీ పథకంపై మేట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు పథకం అమలును పటిష్టం చేసే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీధర్ మాట్లాడుతూ వీబీజీ రామ్ జీ చట్టంలోని నిబంధనలపై మేట్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనుల కొలతలు తీసుకోవడం, పనులు చేపట్టే ప్రాంతాలను గుర్తించడం, భువన్ ద్వారా జియో ట్యాగింగ్, కూలీల పని డిమాండ్ నమోదు వంటి అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా మస్టర్ నిర్వహణ, కూలీల హాజరు నమోదు, పనుల ప్రదేశాల్లో కల్పించాల్సిన సౌకర్యాలు, వేతనాల చెల్లింపు విధానం, ఫిర్యాదుల పరిష్కారంపై వివరించారు. మేట్లు శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ పనులు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ శివ లింగం, టీఏ గంగాధర్ సంబంధిత అధికారులు, మేట్లు పాల్గొన్నారు.

దుర్గమ్మ గుడిలో దొంగలను గుర్తించి పోలీసులకు అప్పగించిన యువకులకు సిపి అభినందన

- సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌లో సన్మానించిన సీపీ రష్మి పెరుమాళ్



మర్కుక్ ,నవంబర్ 04(మీడియా టూ డే)

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలోని దుర్గమ్మ ఆలయంలో,ఎల్లమ్మ,పోచమ్మ ఆలయంలో జరిగిన వరుస దొంగతనాల కేసులో దొంగలను ముందుగా గుర్తించి పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన పాములపర్తి గ్రామస్తులను సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ అభినందించారు.దొంగలను పట్టుకోవడంలో పోలీసులకు సహకరించిన పాములపర్తి గ్రామ యువకులు వార్డు మెంబర్ మ్యకల శ్రీనివాస్,కటకం కర్ణాకర్,చెక్కల నాగరాజులను మంగళవారం సిద్దిపేట కమిషనరేట్‌కు పిలిపించిన సీపీ రష్మి పెరుమాళ్ వారిని శాలువాలతో సత్కరించి,మెమెంటోలు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసులతో పాటు ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటే నేరాలు అదుపులో ఉంటాయి.పాములపర్తి గ్రామస్తులు చూపిన తెగువ,బాధ్యత అందరికీ ఆదర్శం.గ్రామంలో అపరిచిత వ్యక్తులు తిరిగితే వెంటనే 100కి డయల్ చేసి సమాచారం ఇవ్వాలి"అని సూచించారు.ఈ కార్యక్రమంలో మర్కుక్ ఎస్సై యూనస్ అహ్మద్ అలీ,ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

కొండపోచమ్మ ఆలయ హుండీ ఆదాయం రూ.9.82 లక్షలు


నాలుగు నెలల 11 రోజులకు భక్తుల కానుకల లెక్కింపు పూర్తి



జగదేవ్‌పూర్, నవంబర్ 4 (మీడియా టుడే):
జగదేవ్‌పూర్ మండలం తీగుల్ నర్సాపూర్ సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కొండపోచమ్మ ఆలయంలో బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ఈవో మైసయ్య, చైర్మన్ అను గీత, సిద్దిపేట డివిజన్ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో హుండీ కానుకలను లెక్కించారు.గత నాలుగు నెలల 11 రోజులుగా భక్తులు అమ్మవారికి సమర్పించిన కానుకలను లెక్కించగా మొత్తం రూ.9,82,310 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. హుండీ ద్వారా వచ్చిన మొత్తాన్ని అమ్మవారి ఆలయ బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు మాట్లాడుతూ.. కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారని తెలిపారు. భక్తులు సమర్పించే ప్రతి కానుకను పారదర్శకంగా లెక్కించి ఆలయ ఖాతాలో జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు వెంకటరామిరెడ్డి, బాలమణి, శాంత, ఆశయ్య, ఆనంద్, రాజు, కృష్ణ తో పాటు ఆలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కార్తీక వనభోజన మహోత్సవానికి దొడ్ల వెంకటేష్ గౌడ్‌కు ఆహ్వానం

కూకట్పల్లి,నవంబర్ 04 మీడియా టుడే ప్రతినిధి



కూకట్‌పల్లి కౌండిన్య (గౌడ) సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న 35వ కార్తీక వనభోజన మహోత్సవానికి ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌ను సేవాసమితి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. డిసెంబర్ 6వ తేదీ ఆదివారం కూకట్‌పల్లి వివేకానంద నగర్ కాలనీలోని చిత్తారమ్మ గుడి ప్రాంగణంలో జరిగే వనభోజన మహోత్సవానికి తప్పనిసరిగా హాజరుకావాలని సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షుడు గాంధీ సుబ్బారావు గౌడ్, ప్రధాన కార్యదర్శి మురళీ కృష్ణమోహన్ గౌడ్, కోశాధికారి మునేశ్వరరావు గౌడ్, భాస్కర్ రెడ్డి, పోశెట్టి గౌడ్, విష్ణుమూర్తి గౌడ్, పోతురాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మొగిలి లో పాలంబాట రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్

తానూర్, నవంబర్ 04():



మండలంలోని మొగిలి గ్రామంలో బుధవారం వివిజీ రామ్ జీ పథకంలో భాగంగా పొలంబాట రోడ్డు నిర్మాణానికి గ్రామ సర్పంచ్ ఉషా – దర్శన్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు,గ్రామీణ ప్రాంతాల్లో రైతుల రవాణా కష్టాలను తీర్చడానికి రోడ్ల అభివృద్ధి ఎంతగానో తోడ్పడుతుందని ఈ సందర్భంగా సర్పంచ్ అన్నారు,?ఈ కార్యక్రమంలో ఏఫ్ఎ మానిక్, నాయకులు గ్రామపంచాయతీ కార్యదర్శి , రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాల్లో నిత్య స్ఫూర్తి ఉపాధ్యాయులే

విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపాలి-పోటీ ప్రపంచానికి సిద్ధం చేయాలి

చదువుతోపాటు భావవ్యక్తీకరణ నైపుణ్యాలు, కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించాలి

మారుమూల విద్యార్థులను అగ్రభాగాన నిలిపిన ఘనత ఉపాధ్యాయులదే.

విద్యుతోపాటు అన్ని రంగాల్లో ములుగును ముందుంచేలా కృషి చేయాలి.

విద్యా ఫలితాలలో ములుగు జిల్లా మరోసారి ప్రభంజనం సృష్టించాలి .-

అదే స్ఫూర్తితో ఉపాధ్యాయులు పని చేయాలి.

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,

గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క



ములుగు జిల్లా నవంబర్04(మీడియా టుడే)

విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయులు నిత్య స్ఫూర్తిగా నిలుస్తారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు .విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, పోటీ ప్రపంచంలో రాణించేలా సిద్ధం చేయాలని కోరారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ పాఠశాల విద్యాశాఖ– ఆధ్వర్యంలో పదో తరగతి వార్షిక పరీక్షలు--2027 విద్యార్థుల సంసిద్ధతపై ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సమష్టి కృషితో పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో ములుగు జిల్లా ఉత్తమ స్థానాలు సాధించిందని తెలిపారు. గిరిజన ప్రాంతం విద్యలో వెనుకబడి ఉంటుందనే భావనను మార్చి, జిల్లా విద్యార్థుల ప్రతిభను రాష్ట్రానికి చాటిచెప్పారని ప్రశంసించారు. కలెక్టర్, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు తీసుకున్న ప్రత్యేక చర్యలు మెరుగైన ఫలితాలకు దోహదపడ్డాయని అన్నారు. ఉపాధ్యాయుల కృషిని ఎప్పటికీ మర్చిపోమని, వారి కష్టసుఖాల్లో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఒక ఉపాధ్యాయుడి జీవితంలో వేలాది మంది విద్యార్థులు ఉంటారని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల ప్రభావం ఎంతో ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులకు జ్ఞానాన్ని అందించేందుకు, వారిని ప్రోత్సహించేందుకు వెచ్చించే సమయం, శ్రమ వారి విజయాల్లో ప్రతిబింబిస్తాయని అన్నారు. విద్యార్థులకు ఇష్టమైన ఉపాధ్యాయులుగా మెలుగుతూ, ఆయా సబ్జెక్టులపై ఆసక్తిని పెంచాలని సూచించారు. మారుమూల ప్రాంతాల నుంచి ఎదిగినవారు తమలాంటి మరెన్నో తరాలు ముందుకు వచ్చేలా కృషి చేయాలని, సొంత ప్రాంతానికి సేవ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పోటీ రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు తగిన ప్రేరణ అందించాలని సూచించారు. సిలబస్‌ను పూర్తి చేసి, పునశ్చరణ, సాధన పరీక్షల ద్వారా విద్యార్థుల అభ్యసన స్థాయిని పరిశీలించాలని తెలిపారు. ఏయే అంశాల్లో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో గుర్తించి, ప్రత్యేక సమయం కేటాయించి బోధించాలని సూచించారు. వసతిగృహాల్లోని విద్యార్థులపైనా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. కృత్రిమ మేధ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న తరుణంలో చదువుతోపాటు భావవ్యక్తీకరణ నైపుణ్యాలు, కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించాలని కోరారు. ముఖ్యంగా గిరిజన గ్రామాల విద్యార్థుల్లో బిడియాన్ని తొలగించి, ఆత్మవిశ్వాసాన్ని నింపాలని సూచించారు.ములుగు జిల్లా విద్యుతోపాటు రహదారులు, పర్యాటకం, మౌలిక వసతులు తదితర అన్ని రంగాల్లో ముందుండేలా కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. జిల్లాలో సమృద్ధిగా ఉన్న అటవీ సంపద, సహజ వనరులు, సాంస్కృతిక వైభవాన్ని అభివృద్ధికి వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు తమ పరిజ్ఞానం, అనుభవం, పరిశీలనల ఆధారంగా విద్యాభివృద్ధితో పాటు జిల్లా అభివృద్ధికి ఉపయోగపడే ఆలోచనలు, సూచనలు అందించాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, ములుగు జిల్లా విద్యా ఫలితాల్లో వరుస విజయాలు సాధించడం ఉపాధ్యాయుల అంకితభావం, కృషికి నిదర్శనమని అభినందించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఒకే మార్గదర్శకాలు అందినా, వాటిని సమర్థంగా అమలు చేసి జిల్లాను అగ్రస్థానంలో నిలిపిన ఘనత ఉపాధ్యాయులదేనని అన్నారు. వరుస విజయాలు కష్టానికి ప్రతిఫలమేనని పేర్కొన్నారు. ఇదే ఉత్సాహం, ఆత్మవిశ్వాసంతో పనిచేసి మరోసారి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులను కోరారు.ఉపాధ్యాయులు అందించే చిన్న ప్రోత్సాహం కూడా విద్యార్థి జీవితంలో గొప్ప మార్పుకు దారితీస్తుందని కలెక్టర్ అన్నారు. ప్రస్తుతం చదువులో వెనుకబడిన విద్యార్థులు భవిష్యత్తులో విశేషంగా రాణించవచ్చని, వారిలో నమ్మకాన్ని పెంచి ముందుకు నడిపించాలని సూచించారు. విధి నిర్వహణలో భాగంగా ఉపాధ్యాయులు అందించే సహాయాన్ని విద్యార్థులు జీవితాంతం గుర్తుంచుకుంటారని, తాను ఈ స్థాయికి చేరుకోవడంలోనూ తన ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఉందని గుర్తుచేశారు. ప్రతి విద్యార్థిని ఆదరణతో ప్రోత్సహిస్తూ, ముఖ్యంగా చదువులో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి మరింత అండగా నిలవాలని కోరారు.అంతకుముందు జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ, డిసెంబర్ నాటికి సిలబస్‌ను పూర్తి చేసి, విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని మంత్రికి వివరించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని బట్టి ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించి, వారి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక బోధన అందిస్తామని తెలిపారు. కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి విద్యార్థులకు అందిస్తామని పేర్కొన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు, జిల్లాను మరోసారి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపి రికార్డు సృష్టించేలా కృషి చేస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనార్దన్, జీసీడీఓ, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వేంసూరు మండల రైతాంగానికి సాగునీరు

ఎన్టీఆర్ కాలువ ద్వారా నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

మీడియా టుడే / సత్తుపల్లి– నవంబర్ 4.



రైతుల సాగునీటి కష్టాలు తీర్చడమే లక్ష్యంగా బేతుపల్లి పెద్ద చెరువు నుంచి వేంసూరు మండలానికి నీటి విడుదల -- కాలువ నీటికి పసుపు, కుంకుమతో ప్రత్యేక పూజలు సత్తుపల్లి నియోజకవర్గ రైతాంగానికి సాగునీటి భరోసా కల్పించే దిశగా సత్తుపల్లి మండలం బేతుపల్లి పెద్ద చెరువు నుంచి ఎన్టీఆర్ కాలువ ద్వారా వేంసూరు మండలానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా వేంసూరు వద్ద ఎన్టీఆర్ కాలువలో ప్రవహిస్తున్న జలాలకు పసుపు, కుంకుమ జల్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైతుల పంట పొలాలకు సాగునీరు అందించాలనే సంకల్పంతో నీటి విడుదల కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల స్థానిక రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.సాగునీరు రైతాంగానికి ఎంతో కీలకమని, సమయానికి నీరు అందితే పంటలు సమృద్ధిగా పండడంతో పాటు రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి అవసరమైన సాగునీటి సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహనా కమల్ పాషా, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల సోమిరెడ్డి, నీటిపారుదల శాఖ అధికారులు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ప్రజల ఫిర్యాదులపై ఎస్పీ ప్రత్యేక దృష్టి

- భైంసా గ్రీవెన్స్ డేలో బాధితులతో మాట్లాడిన జిల్లా ఎస్పీ

- పెండింగ్ ఫిర్యాదులపై అధికారులతో సమీక్ష



భైంసా నవంబర్ 4 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

ప్రజల సమస్యలను తెలుసుకొని సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డేలో భాగంగా నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ బుధవారం భైంసా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అందిన ప్రతి ఫిర్యాదును పరిశీలించి, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు .కుటుంబ కలహాలు, ఇతర వ్యక్తిగత సమస్యలపై ఫిర్యాదు చేసిన వారికి షీ టీం సిబ్బంది ద్వారా కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇరువర్గాల వాదనలు విని, పరస్పర అవగాహనతో సమస్యలను పరిష్కరించుకునేలా సూచించారు. భైంసాలోనే కౌన్సెలింగ్ సదుపాయం అందు బాటులో ఉండటంపై బాధితులు సంతృప్తితెలిపారు.
అనంతరం గత గ్రీవెన్స్ డేలలో అందిన ఫిర్యాదుల పరిష్కారంపై ఎస్పీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కారం పొందేందుకు గ్రీవెన్స్ డే వేదికగా నిలుస్తోందని తెలిపారు.

బీఆర్ఎస్ పాలనలో వ్యవసాయం దండుగ

కాంగ్రెస్ పాలనలో పండుగ: కాంగ్రెస్ నాయకులు




వర్ధన్నపేట, నవంబర్ 4: మీడియా టుడే

కేసీఆర్ హయాంలో వరి వేస్తే ఉరి అన్న పరిస్థితి.. నేడు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. ఇల్లంద గ్రామ అభివృద్ధిపై ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు శ్వేతపత్రం విడుదల చేయాలి.కాళేశ్వరం కూలేశ్వరం కావడం, లక్ష కోట్ల అవినీతి ఆరోపణలపై ఎందుకు మాట్లాడలేదు?గత బీఆర్ఎస్ పాలనలో వ్యవసాయం దండుగగా మారితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయాన్ని పండుగగా మార్చిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు. వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ వరి పంట వేస్తే ఉరి వేసుకున్నట్లేనని రైతులను నిరుత్సాహపరిచారని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తూ రైతులకు అండగా నిలుస్తోందని అన్నారు. వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం అందిస్తూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే ముందు ఇల్లంద గ్రామంలో బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని సవాల్ విసిరారు. గత పదేళ్లలో ఇల్లంద గ్రామానికి కనీసం ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదని, పేదలకు ఇళ్లు, అర్హులకు రేషన్ కార్డులు అందించడంలోనూ విఫలమయ్యారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యేక చొరవతో ఇల్లంద గ్రామానికి 80 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించారని తెలిపారు. రూ.41.80 లక్షలతో ఊరచెరువు ఆధునికీకరణ, మరమ్మతులతో పాటు ఫీడర్ ఛానల్ నిర్మాణం చేపట్టారని వివరించారు. రూ.4 కోట్లతో ఇల్లంద నుంచి జగ్గయ్యగుండ్ల వరకు బీటీ రోడ్డు నిర్మించారని, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు రూ.43 లక్షలతో గ్రామంలోని రోడ్లతో పాటు బతుకమ్మ కాడి వరకు రహదారి నిర్మాణం చేపట్టారని పేర్కొన్నారు. రాజరాజేశ్వరి దేవాలయం చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణం కూడా చేపట్టినట్లు వెల్లడించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళితబంధు పథకంలో అవకతవకలు జరిగాయని, నాయకుల బంధువులకే ప్రాధాన్యత ఇచ్చి 30 శాతం కమీషన్లు వసూలు చేశారనే ఆరోపణలతో దళితులు వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై ఆందోళనకు దిగిన విషయం గుర్తులేదా? అని ప్రశ్నించారు. గ్రామ అభివృద్ధి గురించి మాట్లాడే ముందు గతంలో ప్రజలకు చేసిన సేవలు, చేపట్టిన పనులపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్సీగా తక్కళ్లపల్లి రవీందర్ రావుకు ఈ ప్రాంతంపై అభిమానం ఉంటే ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆయన హయాంలో ఎన్ని కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టారో వివరాలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. లక్షల కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నేడు కూలేశ్వరంగా మారిన అంశంపై, ప్రాజెక్టులో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినీతిపై శాసనమండలిలో ప్రజల పక్షాన ఏనాడైనా ప్రశ్నించారా? అని నిలదీశారు.వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని, సుమారు రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీగా తక్కళ్లపల్లి రవీందర్ రావు తన పరిధిలోని పాలకుర్తి ప్రాంతానికి చేసిన అభివృద్ధిని కూడా ప్రజలకు వివరించాలని కోరారు. గత బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర సంపద దోపిడీకి గురైందని ఆరోపిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరాధార విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈగ దామోదర్, మైనార్టీ రాష్ట్ర నాయకుడు ఎండీ చోట్, ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ తూల్ల రవి, ఉపసర్పంచుల మండల ఫోరం అధ్యక్షుడు నాంపెల్లి రవీందర్, యువజన మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం, ఇందిరమ్మ కమిటీ డైరెక్టర్ గడ్డం సమ్మయ్య, టెంపుల్ చైర్మన్ మైదాం బుచ్చిమల్లు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య, సింగాపురం ఏలియాస్ తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి ఎమ్మెల్యే ఆదేశాలతో కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య చర్యలు

మీడియా టుడే / సత్తుపల్లి – నవంబర్ 4

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని,సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు కల్లూరు మున్సిపాలిటీలో డ్రైనేజీ పనులు చేపట్టారు. మున్సిపల్ చైర్మన్ దరావత్ మోహన్ నాయక్ నేతృత్వంలో 16వ వార్డు పుర కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు ఆధ్వర్యంలో డ్రైనేజీ పనులు నిర్వహిస్తున్నారు.వార్డులో డ్రైనేజీ సమస్యల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడకుండా, మురుగునీరు సక్రమంగా ప్రవహించేలా చర్యలు చేపడుతున్నారు. ప్రజలకు మెరుగైన పారిశుధ్య సౌకర్యాలు కల్పించడంతో పాటు, స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ప్రజలకు అసౌకర్యం కలగకుండా మున్సిపాలిటీ పరిధిలో అవసరమైన అభివృద్ధి పనులను దశల వారీగా చేపట్టి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రజాప్రతినిధులు అధికారులకు సూచించారు.



ఎర్రవల్లిలో ఫాం ఫండ్‌ను సందర్శించిన జిల్లా ఆర్టికల్చర్ ఆఫీసర్ సువర్ణ

రైతులు ఫామ్ ఫండ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

సిద్దిపేట జిల్లా మీడియా టుడే ప్రతినిధి కుంట సత్తయ్య నవంబర్ 4



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో రైతు రుక్మన్న గారి సుధాకర్ రెడ్డి నిర్మించినటువంటి ఫామ్ ఫండ్ ను సిద్దిపేట జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ సువర్ణ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సువర్ణ మాట్లాడుతూ ఎల్లినో ప్రభావం వల్ల రాష్ట్రంలో వర్షపాతం తక్కువ కురవడంతో కరువు ఏర్పడడం జరిగింది. ఇలాంటి సందర్భంలో ఫామ్ ఫండ్ నిర్మించుకొని ప్రతి నీటి చుక్కను చాలా జాగ్రత్తగా వాడుకోవాలన్నారు ఇలా వాడుకోవడం వలన పంటలను ఎండిపోకుండా కాపాడుకోవచ్చు అన్నారు. ఫామ్ ఫండ్ నిర్మించుకుంటే ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుంది అన్నారు ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఫామ్ ఫండ్ నిర్మాణానికి సబ్సిడీ ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. డిడి సువర్ణ వెంబడి గజ్వేల్ ఇంచార్జ్ హెచ్ ఓ సౌమ్య, హెచ్ ఈ ఓ సుధాకర్ రెడ్డి, అర్జున్ ,విజయ్ తదితరులు ఉన్నారు.

ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో వీబీ-జీ రామ్ జీ పథకంపై మేట్స్‌కు శిక్షణ

కూలీలకు నిరంతర ఉపాధి కల్పించాలి:ఎంపీడీఓ రాములు నాయక్

ఆలేరు ఆర్సీ, నవంబరు04/పీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం రోజు మండల కేంద్రంలో వీబీ–జీ రామ్ జీ కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామాల మేట్స్‌కు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాల్లో కూలీలందరికీ నిరంతరంగా ఉపాధి పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కూలీలకు రోజుకు రూ.308 వేతనం అందేలా పనులు నిర్వహించాలని, ప్రతి కుటుంబానికి ఏడాదికి 125 రోజుల పని కల్పించేలా కృషి చేయాలని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లతో సమన్వయం చేసుకుంటూ పనుల్లో నాణ్యత, పారదర్శకత పాటించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ బి రమేష్,ఇంచార్జి ఈసీ ఏ మల్లేష్, టీఏలు డి శ్రీశైలం,డి నిర్మలతో పాటు వివిధ గ్రామాల మేట్స్ పాల్గొన్నారు.

పదోన్నతిపై మోత్కూర్‌కు బదిలీ అవుతున్న సత్యనారాయణ రెడ్డికి ఘన సన్మానం

ఆలేరు ఆర్సీ,నవంబరు04/మీడియా టుడే:



మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్లలో డివిజనల్ ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఈఈ)గా విధులు నిర్వహించిన సత్యనారాయణ రెడ్డి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ)గా పదోన్నతి పొంది మోత్కూర్‌కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా, ఆయన అందించిన సేవలను గుర్తిస్తూ బుధవారం రోజు డివిజనల్ కార్యాలయంలో మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, పీర్జాదిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి శ్రీరాములు ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సత్యనారాయణ రెడ్డి మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్ల పరిధిలో విధులు నిర్వహించిన సమయంలో ప్రజలకు, స్థానిక ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉంటూ విద్యుత్ సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేశారని కొనియాడారు. ఆయన సేవలు అభినందనీయమని పేర్కొంటూ పదోన్నతితో నూతన బాధ్యతలు చేపడుతున్న ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. మోత్కూర్‌లో కూడా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు డీసీసీ ప్రధాన కార్యదర్శి జలెందర్ రెడ్డి, జంగచారీ, రంజిత్ రెడ్డి, యాసారం నాగేష్, సుదర్శన్ రెడ్డి, మహ్మద్ మజర్,చింతల నర్సింహా రెడ్డి, రాజరాజు, మోహన్ కుమార్, ఇర్ఫాన్, నాగరాజు,మణిరం నాయక్, జయందర్, ఐలయ్య యాదవ్, సోమయ్య,కపిల్,శేఖర్,ఖాజా, హైదర్, శ్రీకాంత్ మరియు ఇతర సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బండకొత్తపల్లి గ్రామంలో పశువులకు నట్టల నివారణ మందుల అవగాహన కార్యక్రమం

ఆలేరు ఆర్సీ, నవంబరు04/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండకోతపల్లి గ్రామంలో పశువులకు నట్టల నివారణ మందులు అందించే కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గద్వాల ఉపేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యురాలు డాక్టర్ ప్రత్యూష పాల్గొని, గ్రామంలోని పశుపోషకులు తమ పశువులకు సకాలంలో నట్టల నివారణ మందులు వేయించడంతో పాటు, అవసరమైన టీకాలు కూడా తప్పనిసరిగా వేయించాలని సూచించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాధుల నివారణపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా పశువుల ఆరోగ్య పరిరక్షణకు, పశుపోషకుల సంక్షేమానికి ప్రాధాన్యత కల్పించారు.

ఆంధ్రజ్యోతి రిపోర్టర్ ఆంజనేయులను పరామర్శించిన టీజేపీ జిల్లా అధ్యక్షుడు షానూర్

ఆలేరు ఆర్సీ,నవంబరు04/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలానికి చెందిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ ఆంజనేయులు ఇటీవల ప్రమాదానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మొహమ్మద్ షానూర్ బాబా ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మనోధైర్యం కల్పించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.వారితో పాటు టీజేఏ మండల అధ్యక్షులు షేక్ బురాన్ పాల్గొన్నారు.



విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపునకు 100 రోజుల ప్రచారం





మంథని, నవంబర్ 04 (మీడియా టుడే) : పెద్దపల్లి జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ కోయ శ్రీహర్ష సూచనల మేరకు 100 రోజుల చదవడం, రాయడం ప్రచారం, జాతీయ విద్యా సామర్థ్యాల అంచనా కార్యక్రమం -- 2027పై బుధవారం మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక స్థాయి పాఠశాలల సముదాయ సమావేశం నిర్వహించారు. సముదాయ ప్రధానో పాధ్యా యుడు ఆర్. రమేష్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా వనరుల వ్యక్తి ఎన్. రవి ఉపాధ్యాయులకు ప్రచార లక్ష్యాలు, కార్యా చరణ ప్రణాళికపై వివరించారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా 2026 అక్టోబర్ 30 నుంచి 2027 ఫిబ్రవరి 28 వరకు 100 రోజులపాటు ఈ ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. తరగతి గదుల్లో నిర్వహించిన విద్యార్థుల సామర్థ్య పరీక్షల ద్వారా వారి అభ్యసన స్థాయిలను గుర్తించి, ప్రాథమిక అభ్యసన లోపాలను సరిదిద్దడమే ఈ ప్రచారం ప్రధాన ఉద్దేశమని వివరించారు. విద్యార్థుల్లో చదవడం, చదివిన విషయాన్ని అర్థం చేసుకునే నైపుణ్యాలు మెరుగ్గా ఉన్నప్పటికీ, సొంతంగా రాయడం, గణితంలో భాగహారం చేయడంలో మరింత శిక్షణ అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో రాత నైపుణ్యాలను పెంపొందించేందుకు ఆరు దశల బోధనా విధానాన్ని అమలు చేయాలని సూచించారు. ఇందులో భాగంగా పరిశీలించడం, ఐదు ప్రశ్నలు ఒక ప్రాథమిక ప్రశ్న ద్వారా సమాచారాన్ని రాబట్టడం, పదాల జాబితా తయారు చేయడం, నమూనా చూపించడం, విద్యార్థులతో రాయించడం, చివరగా వారి రచనలను ఇతరులతో పంచుకోవడం వంటి దశలను క్రమపద్ధతిలో పాటించాలని తెలిపారు. ఈ విధానం ద్వారా విద్యార్థులు పదాల నుంచి వాక్యాలు రాయడం వరకు క్రమంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటారని వివరించారు. ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, గణితంలో అవసరమైన సామర్థ్యాలను సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా అభ్యాస కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల పురోగతిని అంచనా వేయాలని తెలిపారు. ఈ సమావేశంలో వనరుల వ్యక్తులు లక్ష్మణ్, చంద్రశేఖర్, రాము, పాఠశాల సముదాయ వనరుల సమన్వయకర్తలు మల్లయ్య, స్వప్న, సుప్రజ, రాధికతో పాటు సముదాయ పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇతర దేశాల్లో 'సర్' ఇలా..



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 4 పార్లమెంటరీప్రజాస్వామ్యాన్ని అనుసరిస్తున్న మిగతా దేశాల్లో ఓటర్ల జాబితాలు ఎలా తయారవుతాయి? భారత్ తరహా 'సర్' పద్ధతిని ఆయా దేశాల్లో అమలు చేస్తారా? దేశంలో ఓటర్ల జాబితానవీకరణవివాదాస్పదమైన నేపథ్యంలో ఇవి పరిశీలించాల్సిన అంశాలయ్యాయి.సాధారణంగా ఓటర్ల జాబితాల సవరణలో పేర్ల చేర్పులు, తొలగింపులు,చిరునామాల మార్పులు, వివరాలు సరిదిద్దడం వంటివి జరుగుతూనే ఉంటాయి. అయితే భారత్‌లో ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో ఓటర్ల అర్హతలను విస్తృతంగా పరిశీలించి జాబితాలను సమగ్రంగా సవరించడంపై దృష్టి పెట్టారు.అమెరికా విధానం ఈ విషయంలో ప్రత్యేకంగాగమనించదగినది. అక్కడ దేశవ్యాప్తంగా ఒకే కేంద్ర సంస్థ రూపొందించే ఏకీకృత ఓటర్ల జాబితా లేదు. ఓటర్ల నమోదు, జాబితాల నిర్వహణ ప్రధానంగా రాష్ట్రాలు, స్థానిక ఎన్నికల అధికారుల పరిధిలో ఉంటాయి.నార్త్ డకోటా మినహా మిగతా రాష్ట్రాల్లో ఓటు వేయడానికి సాధారణంగా ముందస్తు నమోదు అవసరం. రాష్ట్రాన్ని బట్టి ఆన్‌లైన్, తపాలా లేదా ప్రభుత్వ కార్యాలయాల ద్వారా నమోదు చేసుకునే అవకాశం ఉంటుంది. మరణాలు, చిరునామాల మార్పులు, అర్హతకు సంబంధించిన వివరాలను ప్రభుత్వ రికార్డులతో సరిపోల్చి జాబితాలను నవీకరిస్తారు.ఒక వ్యక్తి ఓటు వేయలేదనే కారణంతోనే అతనిపేరునుతొలగించడానికి సమాఖ్య చట్టం అనుమతించదు. జాబితాల శుద్ధి ప్రక్రియలకూ చట్టపరమైన పరిమితులు ఉంటాయి. అమెరికాలోనూ ఓటర్ల వివరాల పరిశీలన జరుగుతుంది. కానీ అది భారత్‌లోని ఎస్ఐఆర్ తరహాలో కేంద్రీకృత ప్రక్రియ కాదు.రాష్ట్రాలవారీగా నిరంతర నవీకరణ ఉంటుంది. జర్మనీలో నివాస నమోదు వ్యవస్థ ఎన్నికల ప్రక్రియకు కీలకం. పౌరులు నివాస చిరునామాను సంబంధిత స్థానిక సంస్థల్లో నమోదు చేసుకున్నప్పుడు, ఆ సమాచారం ఆధారంగా అర్హులైనఓటర్లజాబితాలను రూపొందిస్తారు. అందువల్ల ప్రతి ఎన్నికకు ముందు ప్రతి ఒక్కరూ మళ్లీ మొదటి నుంచినమోదుచేసుకోవాల్సిన అవసరం ఉండదు. నివాస మార్పులు, ఇతర పరిపాలనా వివరాలు నవీకరించడం ద్వారా జాబితాల కచ్చితత్వాన్ని కాపాడే ప్రయత్నం జరుగుతుంది. అయితే అర్హతలు, ఎన్నికల రకాన్ని బట్టి నిబంధనలు మారవచ్చు.ఆస్ట్రేలియాలో ఎన్నికల సంఘం ప్రభుత్వ విభాగాల నుంచి లభించే సమాచారాన్ని ఉపయోగించి ఓటర్ల వివరాలను నవీకరిస్తుంది. అర్హులైన పౌరులు జాబితాలో నమోదు అయ్యేలా చూడటానికి ప్రత్యక్ష నమోదు, సమాచార సరిపోలిక వంటి విధానాలకు ప్రాధాన్యం ఇస్తారు. కెనడాలోనూ జాతీయ ఓటర్ల రిజిస్టర్ నిర్వహిస్తారు. పన్నుల శాఖ సహా వివిధ ప్రభుత్వ సంస్థల నుంచి లభించే సమాచారంతో వివరాలను సరిచూస్తారు. చిరునామా మారినవారి వివరాలను నవీకరించడం ద్వారా ఎన్నికల సమయంలో ఓటర్లకు ఎదురయ్యే ఇబ్బందులనుతగ్గించేందుకు ప్రయత్నిస్తారు. ఈ దేశాల్లో జాబితాల కచ్చితత్వంతో పాటు, అర్హులైనవారు నమోదు ప్రక్రియలో వెనుకబడిపోకుండా చూడటానికీ ప్రాధాన్యం ఉంటుంది.బ్రిటన్‌లో వ్యక్తిగత ఓటరు నమోదు విధానం అమల్లో ఉంది. స్థానిక ఎన్నికల నమోదు అధికారులు జాబితాలను నిర్వహిస్తూ, వార్షిక తనిఖీలు, ప్రభుత్వ రికార్డుల ఆధారంగా వివరాల సవరణ చేపడతారు. ఫ్రాన్స్, స్వీడన్ వంటి దేశాల్లోనూ జనాభా, నివాస నమోదు వ్యవస్థలు ఎన్నికల నిర్వహణకు ఉపయోగపడతాయి. పౌరసత్వం, నివాస అర్హత, ఎన్నికల స్వభావం, స్థానిక చట్టాల ఆధారంగా నమోదు ప్రక్రియలుమారుతుంటాయఈ పద్ధతులు భారత్‌కు ముఖ్యమైన పాఠాలను అందిస్తున్నాయి. ఓటర్ల జాబితాల సమగ్ర సవరణను ఒక ప్రత్యేక కార్యక్రమంగా చేపట్టాల్సిన పరిస్థితులు రావచ్చు. కానీ దానికి ముందు నిరంతర నవీకరణ వ్యవస్థను బలోపేతం చేయడం మరింత ప్రయోజనకరం. జనన, మరణాల నమోదు, చిరునామా మార్పులు, ప్రభుత్వ రికార్డుల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచాలి.ఆధార్ వంటి గుర్తింపు పత్రాలను ఉపయోగించినా, వాటి ఆధారంగా మాత్రమే ఓటు హక్కును నిర్ణయించకుండా ఎన్నికల చట్టాలు నిర్దేశించిన అర్హతలనే ప్రాతిపదికగా తీసుకోవాలి. పేరు తొలగించే ముందు సంబంధిత వ్యక్తికి సమాచారం అందించడం, అభ్యంతరాలు తెలిపేందుకు తగిన సమయం ఇవ్వడం, నిర్ణయానికి కారణాలను వెల్లడించడం అవసరం. రాజకీయ పార్టీలకు, పౌర సమాజానికి పారదర్శక పరిశీలనలో భాగస్వామ్యం కల్పించాలి.ఓటర్ల జాబితాల సవరణ అనేది పౌరుల ప్రజాస్వామిక హక్కుతో ముడిపడిన బాధ్యత. జాబితాల్లో అనర్హుల పేర్లు ఉండకూడదు, అంతకంటే ముఖ్యంగా అర్హులైన ఒక్క పౌరుడి పేరు కూడా అన్యాయంగా తొలగిపోకూడదు. అంతర్జాతీయ విధానాల్లో ఏ పద్ధతిని అనుసరించినా పారదర్శకత, ప్రజలకు అందుబాటు, అప్పీలు చేసుకునే అవకాశం, అర్హులైన ప్రతి ఓటరుకు హక్కు రక్షణ అనేవే ప్రాధాన్య సూత్రాలుగా ఉండాలి. ఓటర్ల జాబితా శుద్ధి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలి తప్ప, ఓటు హక్కుపై అనుమానాలు పెంచకూడదు.

ఆరాచకాలకు పాల్పడుతున్న కదిరేణిగూడెం సర్పంచ్ జెట్ట లత కుటుంబ సభ్యులు

వీరిపై చర్యలు తీసుకోవాలని మోటకొండూర్ ఎంఆర్సీ భవనం ముందు అఖిలపక్షం ధర్నా



ఆలేరు ఆర్సీ, నవంబరు04/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకోండూర్ మండలం కదిరేనిగూడెం గ్రామ సర్పంచ్ జెట్ట లత యొక్క భర్త మహేశ్వర్ వారి కుటుంబ సభ్యులు జెట్ట లక్ష్మణ్ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ ప్రజల మధ్య కుల చిచ్చు రేచ్చగోడుతూ అరాచకాలకు పాల్పడుతున్న వీరిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ వేముల పాండు,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పైళ్ల గణపతిరెడ్డి,టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సతీష్ లు డిమాండ్ చేశారు.బుధవారం రోజున మోటకొండూర్ ఎంఆర్సీ భవనంలో జరుగుతున్న మండల సర్వసభ్య సమావేశం సందర్భంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు.అదేవిధంగా కోమటిరెడ్డి చంద్రారెడ్డి పైన పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కొత్తగా సర్పంచ్ అయినప్పటి నుండి గ్రామంలో సర్పంచ్ యొక్క భర్త జెట్ట మహేశ్వర్ పెత్తనం చెలాయిస్తూ చెత్త డాక్టర్ పై ఉండాల్సిన ఇద్దరు కార్మికుల స్థానంలో ఒకరినే పంపించి ఇంకొకరిని స్వీపర్ పని చేయించిన ఫలితంగా తేదీ గత నెల 27న కోమటిరెడ్డి కమలమ్మ అనే వృద్ధురాలు ట్రాక్టర్ పై చెత్త వేస్తుండగా ఇసురుకపడి కింద పడడంతో ఎడమ కాలు తొంటి విరిగిందని అట్టి విషయాన్ని గ్రామ సభలో కోమటిరెడ్డి చంద్రారెడ్డి గత నెల 30న ఎల్ నినో జరిగిన గ్రామసభలో మండల అధికారుల సమక్షంలో ఎంపీఓకి తన అమ్మకు జరిగిన విషయాన్ని అడుగుతుండగా సర్పంచ్ యొక్క భర్త జెట్ట మహేశ్వర్ మరియు జెట్ట లక్ష్మణ్ లు బూతులు తిడుతూ బెదిరిస్తూ మీది మీదికి వచ్చిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పైగా వారే చంద్రారెడ్డిని తిట్టి ఆయనపై అక్రమ కేసు పెట్టించేందుకు కొంతమంది తోటి తప్పుడు సాక్ష్యాలు చెప్పించడం సిగ్గుచేటని అన్నారు. గతంలోనే ప్రజాప్రతినిధి కానీ జెట్ట మహేశ్వర్ పరిపాలనలో జోక్యం చేసుకోవడం చట్ట విరుద్ధమని అదే విధంగా గ్రామ సర్పంచ్ గ్రామంలో నివాసం ఉండకుండా ప్రజలకు అందుబాటులో లేకుండా కనీసం సర్పంచ్ ఫోన్ నెంబర్ ప్రజలకు ఇవ్వకుండా హైదరాబాదులో ఉంటున్న విషయాన్ని తప్పు పడుతూ జిల్లా కలెక్టర్ పంచాయతీరాజ్ వింగ్ గత జూన్ మాసంలో వార్నింగ్ మెమో ఇచ్చినప్పటికీ ఎలాంటి మార్పు లేదని మరిన్ని పంచాయతీలకు కారణం సర్పంచ్ మరియు వారి కుటుంబ సభ్యులు అవుతున్నారని అన్నారు. గతంలో సీసీ కెమెరాలు మధ్య నిషేధం బునాదిగాని కాలువ మట్టి విషయంలో ఏకపక్షంగా జెట్ట మహేశ్వర్ చేసిన నిర్వాహకాన్ని సంబంధించిన డిపార్ట్మెంట్ అధికారులు మందలించిన ఎలాంటి మార్పు లేదని అన్నారు.సర్పంచిగా ఉన్న వ్యక్తిని తమ వ్యక్తిగతమైన సమస్యలను గ్రామ సమస్యలను అడిగిన ప్రతి వారిపై ఇదేవిధంగా సర్పంచ్ యొక్క భర్త వారి కుటుంబ సభ్యులు ఎదురు దాడి చేయడం పరిపాటి అయిందని అన్నారు.పద్ధతి మార్చుకోకపోతే గ్రామంలో ప్రశాంతమైన వాతావరణం దెబ్బతింటుందని తెలిపారు. గ్రామ సర్పంచే పంచాయతీలు సృష్టించి కుల రాజకీయాలు చేస్తూ ఒక సామాజిక వర్గాన్ని దూరంగా పెట్టి ప్రజల మధ్య ఉన్న సామరస్య వాతావరణాన్ని వీరు దెబ్బతీస్తున్నారని అందుకే వీరి పైన సంబంధించిన శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు కొప్పుల వెంకటరెడ్డి సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ మెంబర్ వేముల నరసింహ, పైళ్ల మల్లారెడ్డి, మాజీ వార్డ్ మెంబర్లు తొండల ఆగయ్య, కోమటిరెడ్డి బుచ్చమ్మ, అఖిలపక్షం నాయకులు రాంపల్లి అమరేందర్, ఆమనగంటి వెంకటేష్, కోమటిరెడ్డి అంజిరెడ్డి, రాంపల్లి కృష్ణకుమార్, తొండల సతీష్, పన్నాల అంజిరెడ్డి, నోముల మల్లారెడ్డి, తొండల బాలమ్మ, రాంపల్లి లావణ్య, మేకల అలివేలు, శివ మంగమ్మ, శ్యామల అశోక్, బొడ్డుపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

విప్లవ ప్రజా,రైతాంగ ఉద్యమంలో నేల రాలిన అమరవీరులకు సంస్మరణ

అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మామిడాల భిక్షపతి,జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్

ఆలేరు ఆర్సీ, నవంబరు04/మీడియా టుడే:

దోపిడీ వ్యవస్థను నిర్మూలించి,దాని స్థానంలో వ్యవసాయక విప్లవం(దున్నే వారికే భూమి)ఇరుసుగా నూతన ప్రజాస్వామిక విప్లవం ను సాధించడానికి ప్రజలను, రైతుకూలీలను, అడవులపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీలను,గిరిజన ప్రజలను భారత విప్లవోద్యమంలో రైతాంగ,విప్లవ ప్రజా పోరాటాలలో భాగస్వాములను చేసి సాయుధ విప్లవ సమరంలో వీరోచిత పాత్రను పోషించిన కమ్యూనిస్టు విప్లవ కారులు 1975 ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ హంతక రాజ్యంలో నరహంతక వెంగళ్ రావు ప్రభుత్వంచే బూటకపు ఎన్ కౌంటర్లలో వీరమరణం పొందిన కమ్యూనిస్టు విప్లవ కారులు ఈ దేశ ప్రజలకు ఎల్లపుడూ ఆదర్శంగా నిలుస్తారని అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్) రాష్ట్రఅధ్యక్షులు మామిడాల భిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు.బుధవారం నాడు యాదగిరిగుట్ట మండలం సాదువెల్లి గ్రామంలో 1-9 వరకు నిర్వహిస్తున్న అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.సీపీఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి ఇంజ శ్రీను జెండాను ఎగురవేశారు.ప్రజల కోసం పోరాడి అమరత్వం పొందిన విప్లవ వీర అమరయోధులకు సంతాపాన్ని తెలియజేస్తూ నివాలులర్పించారు.అనంతరం జరిగిన సభలో భిక్షపతి, కుమార్ మాట్లాడుతూ పిడికెడు మందిగా ఉన్న బడా కార్పోరేట్ సంస్థలకు,సామ్రాజ్యవాదులకు, అంబానీ,అదానీలకు ఊడిగం చేస్తున్న కేంద్రంలో బీ జే పీ మోడీ ప్రభుత్వం ప్రజల ఆదీనంలో ఉండి ఆ ప్రజలే అనుభవించాల్సిన దేశ సంపదను మొత్తం లూటీ చేసుకుపోయేలా గేట్లు బార్లా తెరిచి దేశానికి, దేశ ప్రజలకు మోసం చేస్తున్నారని విమర్శించారు. దోపిడీ పాలనను కొనసాగిస్తున్న మోడీ బీ జే పీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల కోసం పోరాడి అమరులైన వీరులు చారు మజుందార్,కాను సైన్యాల్,చంద్ర పుల్లారెడ్డి, పొట్ల రామ నర్సయ్య, సత్యనారాయణ సింగ్,నీలం రామచంద్రయ్య, జంపాల చంద్రశేఖర ప్రసాద్,శ్రీపాద శ్రీహరి, తరిమెల నాగిరెడ్డి, డివి రావు,పైలా వాసుదేవరావు, విక్రమన్న తదితరుల పోరాట స్ఫూర్తి తో పోరుబాటలో సాగిపోదామని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి



ఆర్.జనార్దన్,జిల్లా నాయకులు కల్లెపు అడివయ్య, ఆర్.సీత, మాలోత్ మోతీ లాల్,సుంకె సుగుణమ్మ,గడ్డం మంకయ్య, చిర బోయిన కొమురయ్య, దయ్యాల రాములు,శ్రీను, కొంగర సాయిరామ్,గడ్డం యాదగిరి, వెంకట నర్సయ్య, నర్సింహులు,మబ్బు రాములు, ఇంజ కుమారస్వామి, లక్ష్మి, సుంకే భారతమ్మ, ఈరోళ్ల బాలయ్య, సుంకే కనకయ్య, పరుశ రాములు, ఇంజ గణేష్, కమలమ్మ,తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమం పైన అవగాహన కల్పించిన బిజెపి, బీజేవైఏం

ఆలేరు ఆర్సీ, నవంబరు04/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం బుధవారం రోజు ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమం అలాగే ఎమ్మెల్సీ ఓటు యొక్క ప్రాధాన్యత గురించి బిజెపి,బీజేవైఏం పార్టీ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలో బిజెపి పార్టీ ఆఫీస్లో బిజెపి, బీజేవైఏం కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేవైఏం జిల్లా ఉపాధ్యక్షులు పేరపు ఆనంద్ మాట్లాడుతూ ఓటరు మహాశయులు ఈసారి బిజెపి అభ్యర్థి బలపర్చిన అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు.వచ్చే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్లో ఎమ్మెల్సీ ఓటు అర్హత కలిగిన అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అలాగే ఓటు హక్కు లేనివారు నేడు 5-10-2026 గురువారం రోజున స్థానిక ఆలేరు రైల్వే గెట్ మల్లన్న మిల్క్ పార్లర్లో ఓటు హక్కు ఎన్రోల్మెంట్ చేయబడుతుంది కావున గ్రాడ్యుయేట్ ఓటర్లు వినియోగించుకోగలరు. సలహా కోసం సంప్రదించాల్సిన నంబర్ పేరపు ఆనంద్ 8688273143 ఈ కార్యక్రమంలో బీజేవైఏం జిల్లా కార్యదర్శి చిలుగూరి శాంతి రెడ్డి జిల్లా స్పోక్ పర్సన్ శంకర్ బీజేవైఏం మండల కన్వీనర్ మంత్రి సాయి బీజేపీ ఆలేరు పట్టణ ప్రధాన కార్యదర్శి ఎలగల వెంకటేష్ ఎమ్మెల్సీ పట్టణ కన్వీనర్ వడ్డెమాన్ నరేందర్ జిల్లా సెక్రెటరీ కామిటికారి కృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్కే హాస్పిటల్ ఆధ్వర్యంలో 146వ ఉచిత మెగా వైద్య శిబిరం

ఆలేరు ఆర్సీ,నవంబరు04/మీడియా టుడే:



పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ సూచించారు. భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్‌లో శ్రీ ఆర్కే హాస్పిటల్, చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో, గచ్చిబౌలి స్టార్ హాస్పిటల్ సహకారంతో 146వ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి సుమారు 200 మంది హాజరయ్యారు.ఈ సందర్భంగా పల్మనాలజిస్ట్ డాక్టర్ పెద్ది శ్రీకాంత్, కార్డియాలజిస్ట్ డాక్టర్ చక్రధర్, ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ చావా రాజ్ కుమార్, డెంటల్ సర్జన్ డాక్టర్ చావా అశ్లేష ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, ఈసీజీ, 2డీ ఎకో, పీఎఫ్‌టీ పరీక్షలను ఉచితంగా చేసి, వైద్యుల సూచన మేరకు మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా డాక్టర్ చావా రాజ్ కుమార్ పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని కొనియాడారు. ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. డాక్టర్ చావా రాజ్ కుమార్ మాట్లాడుతూ వైద్య శిబిరాల నిర్వహణకు సహకరిస్తున్న ప్రజలకు, సిబ్బందికి, స్టార్ హాస్పిటల్ వైద్యులు, యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ, వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ అవాయిస్ చిస్తీ, డీఎస్పీ రవీందర్, 30వ వార్డు కౌన్సిలర్ లైక్ అహ్మద్, టౌన్ సీఐ వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు. స్టార్ హాస్పిటల్ సీబీఓ అయూబ్, పీఆర్వో ఖాజారావు, శ్రీ ఆర్కే హాస్పిటల్ ఇన్‌చార్జి కొండల్ రెడ్డి, పడిగేం శంకర్ తదితరులు శిబిరం నిర్వహణలో సహకరించారు.

మోటకొండూర్ మండల కేంద్రంలో రెడ్డిగటి శేషయ్య 20వ వర్ధంతి

ఆలేరు ఆర్సీ, నవంబరు04/ మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం బుధవారం రోజు మండల కేంద్రంలో రెడ్డిగటి శేషయ్య నగర్లో కామ్రేడ్ అమరజీవి రెడ్డిగటి శేషయ్య 20వ వర్ధంతి సందర్భంగా వారి స్థూపానికి పూలమాల వేసి సిపిఐ జెండా ఆవిష్కరించారు. ఈవర్ధంతి సభకు అధ్యక్షుడిగా గ్రామ శాఖ కార్యదర్శి ఆలేటి బాలరాజు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బోలగాని సత్యనారాయణ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్గొని వారు మాట్లాడుతూ ఆనాటి రైతాంగ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని ఈనియోజకవర్గ స్థాయి భూస్వామ్య పెట్టుబడి దారి వ్యవస్థకు వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో ప్రజా ఉద్యమాలను నిర్మాణం చేసి ఇక్కడి ప్రాంత ప్రజలను కూలీలను కార్మిక వర్గాలను చైతన్యపరిచి పోరాటాలు ప్రజా ఉద్యమాలు నిర్వహించిన గొప్ప మహా నాయకుడని ముఖ్యంగా మోటకొండూరు మాలుగడ్డ 950 549సర్వే నెంబర్లు వ్యవసాయ భూములు ఇండ్ల స్థలాలను భూస్వాముల చేతి నుంచి విడిపించి పేద ప్రజలకు పంపిణీ చేసినటువంటి రైతు కూలీలను ఏకం చేసి రైతు సంఘాలను కార్మిక సంఘాలను ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి ఊపిరి పోసినటు వంటి గొప్ప ప్రజానాయకుడని అంతేగాక ప్రతి సమస్యపై ప్రజా ఉద్యమాలను నిర్మింప చేసినటువంటి గొప్ప నాయకుడని నేటికి శేషయ్య జీవితన్ని స్ఫూర్తిగా తీసుకొని ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజా ఉద్యమాలను నిర్మితం చేసినప్పుడే వారి ఆత్మకు శాంతి కలుగునని వారి ఆశయ సాధన కోసం మనమంతా నడుము బిగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు రేగు సిద్దయ్య మండల పార్టీ కార్యదర్శి గాదగాని మాణిక్యం ఆలేటి బాలరాజు జీవిలికపల్లి పాండు బీరకాయల మధు జివిలికపల్లి గణేష్ బీరకాయల లక్ష్మి బోలగాని లక్ష్మీనారాయణ జీవిలకపల్లి శేఖర్ సిద్దుల కుమారస్వామి గద్దం శీను బీరకాయల పోశయ్య గొట్టిపాముల సునీల్ కుమార్ కోరటూరి నరసింహ రేగు సత్తయ్య బొట్ల యాదగిరి గచ్చిగళ్ళ భాష ఎర్ర కిష్టయ్య గద్దం శ్రీను రేగు యాదయ్య ఎత్తరీ యాదగిరి వడ్డే బోయిన రాములు చీరాల కిష్టయ్య దాసరి బాలరాజు భూమండ్ల లక్ష్మయ్య చందుపట్ల ఆనంద్ బాలయ్య రెడ్డిగంటి శేషయా కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద పూరి గుడిసెల్లో నివసిస్తున్న బయటి కమ్మరి కులస్తులకు, ఇందిరమ్మ ఇండ్లు పునరావాసం కల్పించాలి: బయటికి మరి నాయక్ సారయ్య

ఆలేరు ఆర్సీ, నవంబరు04/మీడియా టుడే:




యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన, నిరుపేద బయటికా మరి కులస్తుడు నాయక్ సారయ్య, తండ్రి నాయక నరసింహ, వృత్తి కూలి, బయటికి, కమ్మరి కొడవండ్లు గొడ్డండ్లు, చేసుకొని జీవనోపాధి సాగిస్తున్నాడు. బయటికి మరి నాయక్ సారయ్య పత్రికాల వారితో మాట్లాడుతూ, మాది కొల్లూరు గ్రామం నిరుపేద కుటుంబం, మాకు ఇల్లు లేక పూరి గుడిసెల్లో తాటికమ్మలతో నిర్మించిన దానిలో నివసిస్తున్నామని, వర్షం పడడం వల్ల, గుడిసె మొత్తం కురుస్తుంది, దయచేసి ప్రభుత్వం పూరి గుడిసెల్లో నివసిస్తున్న, మా పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు పునరహాసం కల్పించాలని, పేదోడి కల నెరవేర్చాలని కోరుతున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీర్ల ఐలయ్య ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతున్నానని అన్నారు.

వేధింపులపై మౌనం వద్దు ధైర్యంగా ఫిర్యాదు చేయండి

ఆడపిల్లల భద్రతకు అండగా షీ టీమ్స్!

జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపిఎస్

ఆలేరు ఆర్సీ, నవంబరు04/ట్రైనెట్ న్యూస్:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షీ టీమ్స్ ఆధ్వర్యంలో మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు మహిళల భద్రత, మహిళా హక్కులు, ఈవ్ టీజింగ్, వేధింపులు, సైబర్ నేరాలు, సోషల్ మీడియా దుర్వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు. షీ టీమ్స్ అందిస్తున్న సేవలు, ఫిర్యాదు చేసే విధానం, అత్యవసర సమయంలో పోలీసుల సహాయం పొందే మార్గాల గురించి వివరించారు. ణఱుశ్రీ 112 ఉ శ్ఞవ్ ముఎం 8712665338 మహిళల భద్రతకు యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, విద్యార్థినులు అప్రమత్తంగా ఉంటూ తమ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

మాజీ సర్పంచ్ పైండ్ల సంపత్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట నవంబర్ 4, మీడియా టుడే.



ఐనవోలుమండలంలోని కక్కిరాలపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు పైండ్ల సంపత్ ఇటీవల అనారోగ్యానికి గురై తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా సంపత్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైన సమయంలో ఎలాంటి సహాయం కావాలన్నా తనకు తెలియజేయాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి గతంలో కృషి చేసిన నాయకులను ఆప్యాయంగా పలకరించడం, వారి కష్టసుఖాల్లో అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్, సర్పంచ్ వాణి రవికుమార్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ బుచ్చిరెడ్డి, సమ్మెట మహేందర్ గౌడ్, డీసీసీ కార్యదర్శి రాయరాపు సాంబయ్య, ఎలీషా, నాగలక్ష్మి, లక్ష్మణ్ రావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన బంగి రంగారావు 12 సంవత్సరాలుగ సేవలు

LIC **ప్రైవేటీకరణను అంగీకరించబోము** Com.

మద్దిలేటి HYDERABAD DIVISION **కార్యదర్శి**



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (నవంబర్ 04)

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి కార్యాలయంలో జరిగిన ×జజుఖ 36వ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగ ×జజుఖ ప్రధాన కార్యదర్శి మద్దిలేటి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాభాలలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి పేద, మధ్యతరగతి ప్రజలకు బీమా సౌకర్యాన్ని దూరం చేస్తామంటే అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. ఎల్ఐసి అవసరమైన సందర్భాల్లో ప్రభుత్వానీ ఆదుకున్నది తప్ప, ప్రభుత్వం ఎల్ఐసి కి చేసింది ఏమీ లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని ఉద్యోగులకు పిలుపు నిచ్చారు.ఎల్ఐసి లో విదేశీ ప్రత్యక్షత పెట్టుబడులకు వ్యతిరేకంగా, ప్రైవేటీకరణ వ్యతిరేకంగా భవిష్యత్ పోరాటాలు చేస్తామన్నారు ఈ సమావేశంలో యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఇందులో ప్రధాన కార్యదర్శిగా 11 సంవత్సరాలు ఏకగ్రీవంగ పూర్తిచేసుకుగ 12వ సారి కూడా ఏకగ్రీవంగ బంగి రంగారావుని ఎన్నుకున్నారు నూతన అధ్యక్షునిగా శివకుమార్ ఉపాధ్యక్షులుగా మల్లికార్జున్ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు జాయింట్ సెక్రెటరీలు సూరజ్ రాఘవేంద్ర ట్రెజరర్ శైలేష్ ఉమెన్స్ కమిటీ మెంబర్ పద్మావతి డివిజనల్ కౌన్సిల్ మెంబర్గప్రవీణ్ మనీష్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు వి రాజేశ్వర్ సహాయ కార్యదర్శి రవీందర్ జ×ఖ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉప్పేర్ నరసింహ వీవీ నరసింహ ూ×జ ఉద్యోగులు ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

పాములేరు ఉధృతిపై ఎస్పీ పరిశీలన

తాళ్లపాయి--బూర్గంపాడు మార్గంలో రాకపోకల నిలిపివేత

04-11-2026మీడియా టుడే టీవీ రమణ



భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 4: ములకలపల్లి మండలం తాళ్లపాయి గ్రామం వద్ద పాములేరు వాగు వరద ఉధృతిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం పరిశీలించారు. భారీ వర్షాలతో పెరుగుతున్న ప్రవాహం, పరిసర ప్రాంతాలపై వరద ప్రభావాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు.వరద కారణంగా తాళ్లపాయి నుంచి బూర్గంపాడు వెళ్లే మార్గంలో రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలిపారు. ప్రవాహం తగ్గే వరకు ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని సూచించారు. వర్షాలు కొనసాగి వరద ఉధృతి మరింత పెరిగితే ప్రజలను ముందస్తుగా సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు.డీడీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండి, అత్యవసర సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజలు వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని, అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని కోరారు. వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు

రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,నవంబర్ 04: రామన్నపేట,ప్రతినిధి



రామన్నపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సురేష్ రెడ్డి అధికారికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కళాశాలలోని వివిధ రికార్డులను ,తరగతుల నిర్వహణను ఆయన పరిశీలించారు.అనంతరం,జిల్లాలో అత్యధిక అడ్మిషన్లు నమోదు చేసినందుకు కళాశాల ప్రిన్సిపాల్ జగదీష్ ని,అధ్యాపక బృందాన్ని ఆయన అభినందించారు. రాబోయే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహించాలని, విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ చూపేందుకు కేర్‌టేకర్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జగదీష్ తో పాటు అధ్యాపక సిబ్బంది ప్రసూన దేవి,పున్నారావు, మాలె వెంకట్ రెడ్డి,కిరణ్, నరసింహారావు,అశోక్ కుమార్, శ్రీకాంత్,నగేష్, అశోక్ రెడ్డి,ఉపేందర్ రావు,నిర్మల,కవిత, రాజేశ్వరి,ఉమారాణి, కరుణ,నాగమణి, పరశురాములు,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట విద్యుత్ బాధ్యతలు స్వీకరించిన సుధాకర్

మీడియా టుడే అచ్చంపేట (నవంబర్ 4):



ఇటీవల అచ్చంపేటలో కొత్తగా ఏర్పడిన విద్యుత్ డివిజనల్ కార్యాలయం డి ఈ గా నియమితులైన సుధాకర్ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. స్థానిక ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించిన డిఇని విద్యుత్ సిబ్బంది అభినందించారు. అనంతరం డి ఈ సుధాకర్ మాట్లాడుతూ విద్యుత్ సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేసే సంస్థలు మరింత బలోపేతం చేయాలని సూచించారు. అచ్చంపేట కల్వకుర్తి సబ్ డివిజన్ ప్రాంతాలు ఈ డివిజన్ కార్యాలయం పరిధిలోకి రానున్నాయని అన్నారు.

కరువు రక్కసి కోరల్లో చిక్కుకున్న పత్తి రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

అమ్రాబాద్ మండలాన్ని తీవ్ర కరువు ప్రాంతంగా ప్రకటించాలి

సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి డిమాండ్



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (నవంబర్ 4):

రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు ఎండిపోయి తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్న పత్తి రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని అమ్రాబాద్ మండలంలో కరువు పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని, ఈ మండలాన్ని తీవ్ర కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులకు తగిన నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.బుధవారం సిపిఐ రాష్ట్ర స్థాయి కరువు పరిశీలన బృందం చేపట్టిన జిల్లా పర్యటనలో భాగంగా పల్లా వెంకటరెడ్డి నాయకత్వంలో బృందం అమ్రాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి కరువు పరిస్థితులను, పత్తి పంటల దుస్థితిని పరిశీలించింది. ఈ సందర్భంగా పంటలు సాగు చేసేందుకు రైతులు పెట్టిన పెట్టుబడులు వృథా కావడంతో పాటు, ఆశించిన దిగుబడులు రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారని రైతులు బృందం దృష్టికి తీసుకొచ్చారు.కరువు కారణంగా నష్టపోయిన పత్తి రైతులకు ఎకరాకు తగిన నష్టపరిహారం చెల్లించాలని, పంట నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేసి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని, రైతుల వ్యవసాయ రుణాలను మాఫీ చేయడంతో పాటు కొత్త రుణాలు అందించాలని సిపిఐ బృందం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.రైతులను కరువు కోరల నుంచి కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రత్యేక కరువు సహాయక చర్యలు చేపట్టాలని పల్లా వెంకటరెడ్డి కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బాల నర్సింహ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి. ఫయాజ్ లు మాట్లాడుతూ మొత్తం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోనే అత్యంత తీవ్రమైన కరువు అమ్రాబాద్ మండలంలో ఏర్పడ్డదని ఇక్కడి రైతులకు తక్షణ సహాయంగా ప్రభుత్వం సహాయం ప్రకటించాలని ఇక్కడి రైతులు సాగు చేస్తున్న పోడు భూములకు తక్షణమే పట్టాలు కూడా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం. బాల నరసింహ, జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ తో పాటు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్, వి. వెంకటయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు పి విజడు, ఈ చంద్రమౌళి, పి.గోపాల్ సూర్య శంకర్ గౌడ్, బి. శ్రీనివాసులు, బండి లక్ష్మీపతి, బి ప్రేమ్ కుమార్ ఎం.శివశంకర్,వి.రవీందర్, టి. మల్లేష్, పి.పరశురాం, నరేందర్ రెడ్డి, విష్ణు, ఏఐవైఎఫ్ విష్ణు పి ధనుంజయుడు భాను శ్రీను నరసింహ వంకేశ్వరుడు శ్రీనివాసులు కొత్త రామస్వామి ఎం ఆంజనేయులు సిపిఐ నార్కల్ జిల్లా పార్టీ కార్యదర్శి గారు సీనియర్ నాయకులు పరంధాములు గారు తదితరులు పాల్గొన్నారు

నడింపల్లిలో కోతల బెడదను అరికట్టాలి

గ్రామస్తుల విన్నపం



మీడియా టుడే అచ్చంపేట (నవంబర్ 4):

అచ్చంపేట మండల పరిధిలోని నడింపల్లి గ్రామంలో కోతుల బెడద తీవ్రంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కోతులు గుంపులు గుంపులుగా ఇళ్ల మధ్య, వ్యవసాయ పొలాల్లో, సంచరిస్తూ పంటలకు నష్టం కలిగిస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూడా ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి కోతులను కట్టడి చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నాలుగు లైన్లరోడ్డు విస్తరణ పనులు పరిశీలించిన ఏఎంసీ చైర్మన్ బండారు

మీడియా టుడే ఎర్రుపాలెం:



ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో మధిర నుండి ఎర్రుపాలెం ఆంధ్ర బోర్డర్ వరకు నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా నిర్మించనున్న పనుల సర్వేను ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అందులో భాగంగా మధిర నుండి ఎర్రుపాలెం ఆంధ్ర బోర్డర్ వరకు ఇప్పుడు ఉన్న డబల్ రోడ్డును నాలుగు రోడ్ల నిర్మాణంతో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. మీనవోలు గ్రామం వద్ద జరుగుతున్న సర్వేను పరిశీలించినట్లు చెప్పారు.దీనికి సుమారు 110 కోట్లు రూపాయలు మంజూరు చేశారని విస్తరణ పనులు త్వరలో మొదలకానున్నాయని వివరించారు. మండలంలో అన్ని గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణాలు బీటి రోడ్ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు

అచ్చంపేటలో ఎన్టీఆర్ స్టేడియం లో జరుగుతున్న ఆధునికరణ పనులు.

మీడియా టుడే అచ్చంపేట (నవంబర్ 4):



అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ రాజీవ్ స్టేడియం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. పట్టణాభివృద్ధి శాఖ నుంచి 8 కోట్లు నిధులతో పనులు చేపట్టారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రత్యేక చొరవతో స్టేడియంలో గ్యాలరీ, పిచ్ తోపాటు క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మురళి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మల్లన్న సాగర్ కట్టపై ర్యాంపు నిర్మించాలని ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతి

ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్‌కి వినతిపత్రం అందజేసిన సర్పంచ్ భద్రప్ప

గజ్వేల్ నవంబర్ 04 (మీడియా టూ డే



సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలం తిప్పారం గ్రామంలో మల్లన్న సాగర్ కట్టపై ర్యాంపు నిర్మాణం చేపట్టాలని కోరుతూ గ్రామ ప్రజాప్రతినిధులు ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్‌కు వినతిపత్రం అందజేశారు. మల్లన్నసాగర్ పంప్‌హౌస్ పరిశీలనకు విచ్చేసిన ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్‌ను గ్రామ సర్పంచ్ ఆకుల భద్రప్ప ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. మల్లన్న సాగర్ నిర్మాణంలో తమ గ్రామానికి చెందిన అనేక మంది భూములు కోల్పోయి నిరాశ్రయులయ్యారని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం మల్లన్న సాగర్ కట్టపై ర్యాంపు నిర్మాణం చేపట్టాలని కోరారు. ర్యాంపు నిర్మాణం జరిగితే పర్యాటకుల రాక పెరిగి గ్రామంలోని చిన్న చిన్న వ్యాపారులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి దోహదపడే ఈ నిర్మాణాన్ని తప్పనిసరిగా చేపట్టాలని ప్రిన్సిపల్ సెక్రటరీని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఈసాల నవీన్, వార్డు సభ్యులు కానుగంటి సురేష్ గౌడ్, తుడుం కనకరాజు, దాసరి బాబు, నేరెళ్ల చంద్రకళ, ముద్దాపురపు భారతమ్మ, గ్రామ శాఖ అధ్యక్షుడు కోరే చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆహార ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా

స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలి: ఎమ్మెల్యే నాగరాజు.



వర్ధన్నపేట నవంబర్ 4 మీడియా టుడే

ఐనవోలు మండలంలోని పున్నెలు క్రాస్ వద్ద ఐనవోలు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన ఆహార ఫ్యామిలీ రెస్టారెంట్‌ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామిరెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకుంటూ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. నూతనంగా వ్యాపార రంగంలోకి అడుగుపెడుతున్న యువతను ప్రోత్సహించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఆహార ఫ్యామిలీ రెస్టారెంట్ నిర్వాహకులు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ వినియోగదారుల ఆదరాభిమానాలతో వ్యాపారంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకుడు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్‌కు ఎమ్మెల్యే నాగరాజుతో పాటు ఇతర నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ మాజీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఐనవోలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, మండల అధ్యక్షులు, సర్పంచులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఖడ్గికార్ విజయలక్ష్మి గారి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించిన దేప భాస్కర్ రెడ్డి

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో ।

రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే



నవంబర్ 04 న్యూస్:, మహేశ్వరం మండలం అమీర్‌పేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖడ్గికార్ ప్రసాద్ గారి ధర్మపత్ని ఖడ్గికార్ విజయలక్ష్మి గారు ఇటీవల అనారోగ్యంతో మృతి చె

కొన్ని ఏళ్లుగా నిరంతర సేవా యజ్ఞం

పాలవరం బిడ్డ -బెల్లంకొండ రవి

అమెరికాలో ఉంటూ స్వగ్రామం, జిల్లా ప్రజలకు అండగా నిలుస్తున్న ఎన్నారై



అనంతగిరి,నవంబర్ 04 (మీడియా టుడే)-:
సొంత ఊరిని, పుట్టిన గడ్డను మరిచిపోకుండా విదేశాల్లో ఉంటూ స్వగ్రామంతో పాటు సూర్యాపేట జిల్లా ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పాలవరం గ్రామానికి చెందిన ఎన్నారై బెల్లంకొండ రవి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అమెరికాలో స్థిరపడినప్పటికీ గత కొన్ని సంవత్సరాలుగా పేదలు, అనారోగ్య బాధితులు, నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ తన సేవా నిరతిని చాటుకుంటున్నారు.

ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం
అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రి ఖర్చులు భరించలేని పేదలకు రవి ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో బాధితులు ఫోన్ ద్వారా సహాయం కోరితే స్పందించి వైద్య ఖర్చులకు తోడ్పాటు అందిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. అలాగే కుటుంబంలో ఎవరైనా మరణించినప్పుడు అంత్యక్రియలు, ఇతర కర్మకాండల నిర్వహణకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే కుటుంబాలకు కూడా సహాయం అందిస్తున్నారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలకు విశేష సహకారం
పాలవరం గ్రామంలోని పురాతన ఆలయాన్ని తన సొంత ఖర్చులతో నిర్మించి గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రాన్ని అందించారు. సూర్యాపేట జిల్లాలోని వివిధ గ్రామాల్లో దేవాలయాల అభివృద్ధికి విరాళాలు అందించడంతో పాటు అమ్మవారి పండుగలు, వినాయక చవితి ఉత్సవాలకు ఆర్థిక సహకారం అందిస్తున్నారు. ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వాముల కార్యక్రమాలు, అన్నదానాలకు కూడా విరాళాలు అందిస్తూ ఆధ్యాత్మిక సేవలో భాగస్వాములవుతున్నారు.

గ్రామాభివృద్ధి, పేద విద్యార్థులకు చేయూత
పాలవరం గ్రామానికే పరిమితం కాకుండా సూర్యాపేట జిల్లాలోని వివిధ గ్రామాల్లో అవసరమైన వారికి తన వంతు సహాయం అందిస్తున్నారు. పేద విద్యార్థుల చదువులకు ఆర్థిక సహాయం చేయడంతో పాటు ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. పేరు, ప్రచారం కోసం కాకుండా పుట్టిన గ్రామంపై ఉన్న అభిమానంతోనే సేవా కార్యక్రమాలు చేస్తున్న బెల్లంకొండ రవి సేవలు అభినందనీయమని పాలవరం గ్రామ ప్రజలు కొనియాడారు. విదేశాల్లో ఉంటూ స్వగ్రామంలోని ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ సమాజానికి సేవ చేయాలనే స్ఫూర్తిని చాటుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాలవరం గ్రామ సర్పంచ్ మట్టపల్లి నరేష్ గౌడ్ మాట్లాడుతూ బెల్లంకొండ రవి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. రవి గారికి, వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని గ్రామ ప్రజల తరఫున ఆకాంక్షించారు.

కూటమి విజయంతో కోదాడలో తెదేపా శ్రేణుల సంబరాలు

కోదాడలో తెదేపా శ్రేణుల ఘన సంబరాలు



కోదాడ, నవంబర్ 04 (మీడియా టుడే)-:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఘనవిజయం సాధించిన సందర్భంగా కోదాడ పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. బుధవారం కోదాడ పట్టణ తెదేపా అధ్యక్షులు కట్టా సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మాజీ ఇన్‌చార్జి ఓరుగంటి ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుని, బాణాసంచా కాల్చి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీలో కూటమి సాధించిన విజయం ప్రజల నమ్మకానికి నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు. ఈ విజయం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని నేతలు తెలిపారు. తెలంగాణలో కూడా రానున్న రోజుల్లో పార్టీకి పూర్వ వైభవం రాబోతున్నదని అన్నారు. జై తెలుగుదేశం, ఎన్టీఆర్ అమర్ హై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గురవయ్య, బాలకృష్ణ, శోభన్ బాబు, రేవంత్ రెడ్డి, సురేష్, ఉపేందర్ గౌడ్, రాఘవయ్య, ఆశిష్, అనిల్, సురేష్, నాగేశ్వరరావు, వెంకట్రావు, మాధవరావు, ఆఫీజ్, ఆంజనేయులు, నవీన్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జాలుబాయి తండాలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, నవంబర్ 4 (మీడియా టుడే



: మిర్యాలగూడ మండలం జాలుబాయి తండా గ్రామపంచాయతీలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కొబ్బరికాయ కొట్టి నూతన భవన నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి, గ్రామపంచాయతీల బలోపేతానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని, ప్రజలకు మెరుగైన పాలన, ప్రభుత్వ సేవలు అందించేందుకు నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

మహమ్మద్ షన్నా జన్మదిన వేడుకలు

జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే నవంబర్ 04:



కొడకండ్ల గ్రామ ఉపసర్పంచ్ మహమ్మద్ షన్నా జన్మదినం సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేకంగా శాలువా కప్పి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా షన్నాకి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎర్రబెల్లి దయాకర్ రావు ఆకాంక్షించారు. ప్రజలతో మమేకమై, గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కొడకండ్ల గ్రామ మరియు మండల నాయకులు, కార్యకర్తలు యూత్ సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు..

కాటమయ్య ఆలయ నిర్మాణానికి భూమి పూజ

నిదానపల్లిలో వైభవంగా భూమిపూజ.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న గౌడ కులస్తులు



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,నవంబర్ 04: రామన్నపేట,ప్రతినిధి
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం నిదానపల్లి గ్రామంలో కాటమయ్య స్వామి ఆలయ నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. గౌడ సంఘం చైర్మన్ డాక్టర్ కొండ మల్లేశం గౌడ్, ముస్తాది దారుడు వీరమల్ల భిక్షం గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా సాగింది. సిద్ధాంతి బేతోజీ సత్యనారాయణ శాస్త్రి, దీక్షితులు శశిధర్ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన గౌడ కులస్తులు, కుల పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై భూమి పూజలో పాల్గొన్నారు. కాటమయ్య స్వామి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టడంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది ఆలయ నిర్మాణం చేపట్టడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

స్వదేశీ సాంకేతిక ఆవిష్కరణలకు ప్రోత్సాహం

- హైదరాబాద్‌లో సీ-డాక్, సమీర్, సీ-మెట్ ఆధ్వర్యంలో టెక్నాలజీ రోడ్‌షో

- సైబర్ భద్రత, క్వాంటం టెక్నాలజీ, ఏఐపై నిపుణుల చర్చలు



మీడియా టుడే, ఉప్పల్ ,నవంబర్ 4:
స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాలు, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో సీ-డాక్ హైదరాబాద్, సమీర్, సీ-మెట్ సంస్థలు సంయుక్తంగా మంగళవారం హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్--ఎన్‌జీఆర్ఐలో టెక్నాలజీ రోడ్‌షో నిర్వహించాయి. ఈ నెల 26, 27 తేదీల్లో చెన్నైలో జరగనున్న టెక్-వర్స్ 2026కు ముందస్తుగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సీ-డాక్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ చి. మూర్తి మాట్లాడుతూ పరిశోధనా సంస్థలు, పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య సమన్వయం పెంపొందించడం ద్వారా సాంకేతిక అభివృద్ధి వేగవంతమవుతుందని తెలిపారు. ఎన్‌జీఆర్ఐ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ హెచ్.వి.ఎస్. సత్యనారాయణ పరిశోధన, అభివృద్ధి రంగాల్లో సంస్థల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వివరించారు. మోస్‌చిప్ టెక్నాలజీస్ సీఈఓ కాకుమాను శ్రీనివాస, ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ సందీప్ కుమార్ శుక్లా గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైబర్ భద్రత, క్వాంటం టెక్నాలజీ, కృత్రిమ మేధస్సు (ఏఐ), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) అంశాలపై సాంకేతిక సమావేశాలు నిర్వహించారు. సీ-డాక్, సీ-మెట్, సమీర్ సంస్థలు అభివృద్ధి చేసిన స్వదేశీ ఉత్పత్తులు, సాంకేతిక పరిజ్ఞానాలతో ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమలు, స్టార్టప్‌లు, పరిశోధనా సంస్థలు, విద్యాసంస్థల ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. దేశీయ సాంకేతిక ఆవిష్కరణలకు ప్రోత్సాహం, పరిశ్రమలు--పరిశోధనా సంస్థల మధ్య సహకారం పెంపొందించడంలో ఈ రోడ్‌షో దోహదపడింది.

మాదిగ సామాజిక వర్గ నూతన కార్యవర్గ కమిటీ కి సన్మానం

సోషల్ జస్టిస్ ఫోరం జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్

భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే నవంబర్ 4



గణపురం మండలంలోని ధర్మ రావు పేట గ్రామంలోమాదిగ సామాజిక వర్గ కులస్తుల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా కదారి బాబు మాదిగ ఉపాధ్యక్షులుగా కోడెపాక ప్రవీణ్ మాదిగ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ నూతన కమిటీని సోషల్ జస్టిస్ ఫోరం జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ శాలువాతో సన్మానించి అభినందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మాదారపు రాజు గౌడ్ గడ్డం చందర్ మాట్ల భద్రయ్య కొంపెల్లి శంకర్ మాట్ల ప్రేమ్ కుమార్ చిన్నపాక చిరంజీవి కొంపెల్లి రఘు చిన్నపాక పాణి కొడపాక ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

నిశ్చితార్థ వేడుకకు హాజరైన పిఏసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి

భూపాలపల్లి/గణపురం మీడియా టుడే నవంబర్ 4



గణపురం మండల కేంద్రానికి చెందిన పోతర్ల మల్లికార్జున్ రజిత దంపతుల కుమార్తె లక్ష్మీ ప్రసన్న, సాయి కృష్ణల నిశ్చితార్థ వేడుక బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ నిశ్చితార్థ వేడుకకు గణపురం పిఏసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మోకిరాల తిరుపతిరావు, మామిండ్ల సాంబయ్య, మాజీ ఎంపీటీసీ ఎండీ షమా పాషా తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్ లో 22 మందిపై కేసు నమోదు

8 మందికి జైలు శిక్ష, రూ. 22,500 జరిమానా

కోదాడ, నవంబర్ 04 (మీడియా టుడే)-:
మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై కోదాడ ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 22 మందిపై కేసులు నమోదు చేసి, బుధవారం రోజున ట్రాఫిక్ కోర్టులో హాజరుపరిచినట్లు కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి తెలిపారు. కేసును విచారించిన ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ,ప్రథమ శ్రేణి మేజిస్ట్రేట్ ఎం.డి. ఉమర్ నిందితులకు జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. 7 మందికి,ఒక్క రోజు జైలు శిక్ష మరియు రూ. 1,000/- చొప్పున జరిమానా ఒక వ్యక్తికి, 2 రోజుల జైలు శిక్ష మరియు రూ. 2,000/- జరిమానా మిగతా 14 మందికి, రూ. 13,500/- జరిమానా మొత్తంగా 22 మందికి కలిపి రూ. 22,500/- జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించాలని వారు అన్నారు.

కస్టమర్లకు నాణ్యమైన భోజనం అందించాలి

హోటల్ నిర్వాహకులకు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సూచన


నారాయణఖేడ్, నవంబర్ 4:



హోటళ్లకు వచ్చే కస్టమర్లకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించి వారి మనసులను గెలుచుకోవాలని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సూచించారు. బుధవారం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన హోటళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని హోటళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హోటల్ వ్యాపారంలో నాణ్యత, రుచి, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కస్టమర్లకు మంచి సేవలు అందించడం ద్వారా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, ఆత్మ కమిటీ చైర్మన్ వినోద్ పాటిల్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పండరి రెడ్డి, కౌన్సిలర్ మహేష్ చౌహాన్, ఆనంద్ స్వామి, మాజీ ఎంపీటీసీ అశోక్ షెట్, శ్రీను పాటిల్, సర్పంచ్ పండరి, దేవిదాస్, రాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వ్యాపారవేత్తలు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

చేనేత ఎక్స్‌పోలో నాట్య కళా వైభవం!

- కూచిపూడి నృత్యాలతో అలరించిన చిన్నారులు



మీడియా టుడే,ఉప్పల్, నవంబర్ 4:
ఉప్పల్ మినీ శిల్పారామంలో నిర్వహిస్తున్న స్టేట్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పోలో చేనేత వైభవంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన చేనేత కళాకారులు తమ సంప్రదాయ ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారు. ఎక్స్‌పోలో భాగంగా బుధవారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో శ్రీ మయూరి నృత్యాలయ నాట్యగురువు శ్రీదేవి రాజనాల శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనతో ప్రేక్షకులను అలరించింది. మూషిక వాహన, ముద్దుగారే యశోద, గజవదన బేడువే, నమశ్శివాయతే, కామాక్షి స్తుతి, జయ మహేశ్వర, రుక్మిణి ప్రవేశం, కొలువైతివారంగా సాయి, నారాయణీయం తదితర అంశాలపై కళాకారులు అద్భుతంగా నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. నందిత, భవిష్య, వర్ష, త్రిష, నేహా, మేధా, వర్షిక, రూప, గీత, లిప్సిత, శాన్వి, నందన తదితర చిన్నారులు తమ నృత్య ప్రతిభతో ప్రేక్షకులను మెప్పించారు. చేనేత ఉత్పత్తులకు ప్రోత్సాహంతో పాటు భారతీయ సంప్రదాయ కళలను ప్రోత్సహించేలా ఎక్స్‌పోలో సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

శివార్ వెంకటాపూర్ లో కొనసాగుతున్న భూ రి సర్వే

మర్కూక్, నవంబర్ 4 (మీడియా టూ డే)



మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో భూ రి సర్వే కొనసాగుతోంది. బుధవారం రెవెన్యూ అధికారులు గ్రామంలో పర్యటించి రైతుల భూములను సర్వే చేసి వివరాలు నమోదు చేశారు. పాత రికార్డుల ప్రకారం భూముల హద్దులు, విస్తీర్ణం పరిశీలించి రైతుల అభిప్రాయాలు సేకరించారు. భూ సమస్యలు. రైతులు తమ భూ పత్రాలు,ఆధార్ కార్డులతో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్ ఆర్ ఐ బాలయ్య, జీపీ వో రెవిన్యూ సిబ్బంది .గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

రెండు రోజుల్లో సైన్స్ మ్యూజియం పనులు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ప్రియాంక

కోస్గిలో రూ.5 కోట్లతో 'సర్ సి.వి.రామన్ సైన్స్ మ్యూజియం సిద్ధం..

నారాయణపేట జిల్లా కోస్గి, నవంబర్ 4, మీడియా టుడే ప్రతినిధి:



కోస్గి పట్టణంలో రూ.5 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 'సర్ సి.వి. రామన్ సైన్స్ మ్యూజియం' పనులను జిల్లా కలెక్టర్ ప్రియాంక బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.?మ్యూజియం పనులన్నింటినీ మరో రెండు రోజుల్లో పూర్తి చేసి, ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.?మ్యూజియంలో ఏర్పాటు చేస్తున్న విద్యార్థుల విజ్ఞాన పరికరాలు, వాటి అమరిక పనులను ప్రత్యక్షంగా పరిశీలించి పలు సూచనలు చేశారు.?పరికరాలకు నష్టం కలగకుండా గాజు పలకల రక్షణతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో గోవిందరాజులుకు సూచించారు.?ప్రతి పరికరం వెనుక దాని పేరు, ఉపయోగం, శాస్త్రీయ సూత్రాలను తెలిపే పెద్ద సమాచార చార్టులను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే భాషలో ఉంచాలన్నారు.?మ్యూజియం ప్రాంగణంలో పరిశుభ్రత పాటిస్తూ, మొక్కలు నాటి ఆహ్లాదకరమైన గ్రీనరీని అభివృద్ధి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.?విద్యార్థులకు పరికరాల పనితీరును, ప్రయోగాలను వివరించేందుకు ఒక ప్రత్యేక సైన్స్ అధికారిని నియమించాలని విద్యాశాఖకు స్పష్టం చేశారు.?నిర్దేశించిన గడువులోగా పనులన్నీ సమన్వయంతో పూర్తి చేసి మ్యూజియాన్ని ప్రారంభానికి సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.?విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, విజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఈ మ్యూజియం ఎంతగానో ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు.?ఈ తనిఖీ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, బిర్లా ప్లానిటోరియం డైరెక్టర్ సుబ్రహ్మణ్యం తదితర అధికారులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో తన్నీరు హరీష్ రావు పర్యటన

ఇబ్రహీంపట్నం టుడే మీడియా ప్రతినిధి నవంబర్ 4,



ఇబ్రహీంపట్నం మెడికల్ కాలేజీలో చదువుకున్న విద్యార్థులను ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మంగళ్‌పల్లిలో ఉన్న భారత్ కాలేజీలో తాత్కాలికంగా విద్యనభ్యసిస్తున్న మహేశ్వరం ప్రభుత్వ మెడికల్ కాలేజీనీ పరిశీలించి,విద్యార్థులు ఎదుర్కుంటున్న సమస్యలను తెలుసుకుని విద్యార్థులను పరామర్శించిన మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు,సబిత ఇంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. అన్ని మౌలిక వసతులతో కూడిన శాశ్వత మెడికల్ కాలేజీ భవనాన్ని నిర్మించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విద్యార్థులు విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో తమ వంతు కృషిని నిర్వర్తిస్తామని, విద్యార్థులు ఉన్నత చదువులను చదివి ప్రాంతానికి రాష్ట్రానికి దేశానికే మంచి పేరును తీసుకురావాలని ఈ సందర్భంగా తన్నీరు హరీష్ రావు తెలిపారు.

నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకలో మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కర్



నారాయణఖేడ్, నవంబర్ 4: నారాయణఖేడ్ మండలం పిప్రి గ్రామానికి చెందిన యువనేత భూపాల్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకలో మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కర్, పీసీసీ సభ్యులు కే. శ్రీనివాస్, యువనేత సాగర్ షెట్కర్ పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కర్ మాట్లాడుతూ, ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని అన్నారు. సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి భద్రత, ఆత్మగౌరవాన్ని అందిస్తుందని, నిరుపేదల గృహ నిర్మాణ కలలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరుతోందని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారుతి పటేల్, మాజీ జడ్పీటీసీ చందర్ నాయక్, మున్సిపల్ కౌన్సిలర్లు వివేకానంద, మహేందర్, లక్ష్మణ్, నారాయణఖేడ్ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు సాయిలు పటేల్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాయిలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తయార్ అలీ, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శివకాంత్ పటేల్, సంగమేశ్ పటేల్, ఆనంద్ స్వామి, పెద్ద శంకరంపేట మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జంగీర్, పెద్ద శంకరంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాను గౌడ్, ఫయాజ్, ఫరూక్, సత్యం, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వ్యాపారవేత్తలు, పట్టణ ప్రముఖులు హాజరయ్యారు.

ఉప్పల్ అభివృద్ధికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దూకుడు!

మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబుతో వరుస భేటీలు

- కాప్రా, ఉప్పల్‌లో కొత్త ఎంఆర్ఓ కార్యాలయాల నిర్మాణానికి ప్రతిపాదనలు

- కాప్రా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి సొంత భవనం నిర్మించాలని విజ్ఞప్తి

- ఉప్పల్ భగాయత్‌లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి స్థల పరిశీలన

- ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించాలని మంత్రి శ్రీధర్ బాబుకు వినతి



మీడియా టుడే, మేడ్చల్ బ్యూరో సురేష్ ఇడపాక , నవంబర్ 04
ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించడంతో పాటు విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారు. నియోజకవర్గానికి సంబంధించిన కీలక సమస్యలు, అభివృద్ధి ప్రతిపాదనలను రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్తూ వాటి పరిష్కారానికి ప్రయత్నిస్తున్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు కొత్త భవనాల ప్రతిపాదన
కాప్రా, ఉప్పల్ ప్రాంతాల్లో పాత భవనాల్లో కొనసాగుతున్న ఎంఆర్ఓ కార్యాలయాల స్థానంలో ఆధునిక సౌకర్యాలతో కొత్త భవనాలు నిర్మించాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఎమ్మెల్యే కోరారు. కాప్రాలో అద్దె భవనంలో కొనసాగుతున్న సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి సొంత భవనం నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఉప్పల్ భగాయత్‌లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి పొంగులేటి మరుసటి రోజులోగా ఎంఆర్ఓ ద్వారా స్థల పరిశీలన చేయిస్తామని హామీ ఇచ్చారు.

విద్యార్థుల భవిష్యత్తుకు డిగ్రీ కళాశాల అవసరం
ఉప్పల్ నియోజకవర్గ విద్యార్థులకు ఉన్నత విద్యను చేరువ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కేటాయించాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఎమ్మెల్యే కలిసి వినతిపత్రం అందజేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు స్థానికంగానే డిగ్రీ విద్యను అభ్యసించే అవకాశం కల్పించేందుకు కళాశాల అవసరాన్ని వివరించారు. స్థలాన్ని త్వరితగతిన కేటాయించి కళాశాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారంపై సమీక్ష
మరోవైపు శామీర్‌పేట మండలం అంతాయిపల్లిలోని ఐడీఓసీ కలెక్టరేట్‌లో నిర్వహించిన రెవెన్యూ సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో ఉప్పల్ నియోజకవర్గంలోని భూ సంబంధిత సమస్యలు, రెవెన్యూ అంశాలు, పెండింగ్ పనుల పరిష్కారంపై చర్చించారు. ప్రభుత్వ కార్యాలయాల ఆధునీకరణ, విద్యా సదుపాయాల విస్తరణ, రెవెన్యూ సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ఎమ్మెల్యే చేస్తున్న ప్రయత్నాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ ప్రతిపాదనలు కార్యరూపం దాల్చితే ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందే అవకాశం ఉంది.

సదర్ ఉత్సవంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్
నవంబర్ 4:



దీపావళి పండుగను పురస్కరించుకుని మాజీ పార్లమెంట్ సభ్యులు అంజన్ కుమార్ యాదవ్ , రాజ్యసభ పార్లమెంట్ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ గార్డెన్స్ ప్రాంగణంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సదర్ సమ్మేళనం ఘనంగా జరిగింది.ఈ సదర్ సమ్మేళనం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క , వివిధ శాఖల మంత్రివర్యులు, రాష్ట్ర యాదవ కురుమ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ ఛైర్మెన్ మారబోయిన రఘునాథ్ యాదవ్ , యాదవ బాంధవుల సమక్షంలో అత్యంత ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ , పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ , సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్ , గోధ నరేందర్ యాదవ్ తో కలిసి విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్యనారాయణ, రవీంద్ర చారీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

చెరువుల వద్ద ఏర్పాట్లను పరిశీలించిన సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం రమేష్






సైబరాబాద్ మీడియా టుడే న్యూస్ నవంబర్ 4:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపాదిత పర్యటన నేపథ్యంలో, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సున్నం చెరువు మరియు తమ్మిడికుంట చెరువులను స్వయంగా సందర్శించి పరిశీలించారు.ఈ పర్యటనలో కూకట్‌పల్లి జోన్ డి.సి.పి రితిరాజ్, ఐ.పి.ఎస్, మాదాపూర్ డివిజన్ ఎసిపి సిహెచ్. శ్రీధర్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్, పి. రమేష్ మరియు ఇతర ట్రాఫిక్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలను పరిశీలించిన ఉన్నతాధికారులు, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నిర్వహణ మరియు ఇతర అవసరమైన ఏర్పాట్లను సమీక్షించారు. అన్ని శాఖల మధ్య సరైన సమన్వయం ఉండేలా చూసుకోవాలని, ముఖ్యమంత్రి పర్యటన సజావుగా మరియు సురక్షితంగా సాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని సంబంధిత పోలీసు సిబ్బందికి మరియు అధికారులకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ తగిన ఆదేశాలు జారీ చేశారు.

పిలాయిపల్లి కాలువ నీరు వచ్చే విధంగా రింగు పైపులు వేయించిన సర్పంచ్





యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,నవంబర్ 04:రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట మండలం కుమ్మాయిగూడెం గ్రామం పిలాయిపల్లి కాలువ ద్వారా పెద్దకాపర్తి నుండి కొమ్మాయిగూడెం కాకులకుంట కి నీళ్లు వచ్చే దగ్గర కొమ్మాయిగూడెం సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి రింగ్ పైపులు ఏర్పాటు చేపియడం జరిగింది.దీనితో గ్రామ కాకులకుంట కి నీళ్లు సాఫిగా చేరుకుంటున్నాయి. గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ తీర్పాల ఐలయ్య,వార్డు సభ్యులు అశోక్,లింగస్వామి, బాలగోని గణేష్,గోపగోని సహదేవ,మోటే నరేష్ వీరమళ్ళ నర్సింహా, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిజం కోసం ప్రజల కోసం ప్రజలకు న్యాయం చేయడమే పోలీసుల ప్రధాన బాధ్యత

మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త ఐపీఎస్

భూపాలపల్లి/ మహాదేవపూర్
మీడియా టుడే నవంబర్ 4



మహాదేవపూర్ మండలంలోప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడంతో పాటు, బాధితులకు సత్వర న్యాయం కల్పించడమే పోలీసుల ప్రధాన బాధ్యత అని భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ అన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారితో గౌరవంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, పోలీసు సేవల పనితీరును మెరుగుపరిచే లక్ష్యంతో బుధవారం మహాదేవపూర్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులను, పెండింగ్ కేసుల వివరాలను, కేసుల దర్యాప్తు పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలిఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు. కేసుల పరిష్కారంలో జాప్యం జరగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ప్రతి కేసులో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టి బాధితులకు న్యా చేయాలి

పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన మంజీరా హైస్కూల్ విద్యార్థులు



పటాన్‌చెరు ప్రతినిధి, మీడియా టుడే,
నవంబర్ 4 :

ముత్తంగి, రాజీవ్ నగర్‌లోని మంజీరా హైస్కూల్ (జడ్‌పీహెచ్)కు చెందిన 4వ, 5వ తరగతుల సుమారు 150 మంది విద్యార్థులు విద్యా విహారయాత్రలో భాగంగా పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌ను బుధవారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జగన్, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, హమీదా, పీఈటీ మోసెస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ వీ. రవీందర్ విద్యార్థులకు సాదర స్వాగతం పలికి, పోలీస్ స్టేషన్‌లోని అధికారులు, సిబ్బందిని పరిచయం చేశారు. పోలీస్ స్టేషన్ పనితీరు, పోలీసుల విధులు, బాధ్యతలను వివరించారు. అలాగే విద్యార్థులకు క్రమశిక్షణ, రోడ్డు భద్రత, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, మొబైల్ ఫోన్ల సురక్షిత వినియోగం, మంచి నడవడిక వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఎస్‌హెచ్‌ఓ ఎం. రవీందర్ వారికి చాక్లెట్లు, పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్శన ద్వారా విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరు, సమాజంలో పోలీసుల పాత్ర, ప్రజల భద్రత పట్ల పోలీసుల బాధ్యతలపై ప్రత్యక్ష అవగాహన కలిగింది. ఈ కార్యక్రమం విద్యార్థులకు విజ్ఞానదాయకంగా, ఆనందదాయకంగా సాగింది.

లంకాసాగర్ ప్రాజెక్ట్ నిండిన సందర్భంగా గంగాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

మీడియా టుడే / సత్తుపల్లి- నవంబర్ 4



పెనుబల్లి మండలంలోని లంకాసాగర్ ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో నిండిన సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ ప్రాజెక్ట్ వద్ద గంగాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాదేవికి పూలు, వస్త్రాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, లంకాసాగర్ ప్రాజెక్ట్ నిండటం రైతులకు, ప్రజలకు ఎంతో ఆనందదాయకమైన విషయమని, జలవనరులు సమృద్ధిగా ఉండటం ప్రాంత అభివృద్ధికి, వ్యవసాయ రంగానికి ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు తొలగి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని గంగాదేవిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు,సత్తుపల్లి ఎ ఎం సి ఛైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహన్ కమల్ పాషా,కల్లూరు ఎ ఎం సి వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధి కి ఎంఐఎం కృషి

పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా ఎస్ఎస్సీ ఆల్ ఇన్ వన్ గైడ్స్ పంపిణీ

జిల్లా అధ్యక్షుడు ఖాజా లియాకత్ అలీ మోసిన్



, జగిత్యాల మీడియా టుడే - నవంబర్ 04

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యాభివృద్ధికి ఎంఐఎం కృషి చేస్తోందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఖాజా లియాకత్ అలీ మోసిన్ తెలిపారు. పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా సాలారే మిల్లత్ ఎస్ఎస్సీ ఆల్ ఇన్ వన్ గైడ్స్ పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు, యాసర్ ఆర్ఫత్ ఆధ్వర్యంలో ఈ గైడ్స్ పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు నాంపల్లి ఎమ్మెల్యే మజీద్ హుస్సేన్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.జగిత్యాలలోని రూబీ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు, కోరుట్లలోని ఏజేఏఎం ఫంక్షన్ హాల్‌లో, మెట్‌పల్లిలోని డీలక్స్ ఫంక్షన్ హాల్‌లో గైడ్స్ పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. పదో తరగతి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఉచిత గైడ్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు సుమేరోద్దీన్ ఆజాద్, కౌన్సిలర్లు అయ్యూబ్ ఖాన్, రజియోద్దీన్, నౌమన్, ఇక్రాముద్దీన్, బాసిద్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

అకాల మరణం చెందిన మిత్రుడి కుటుంబానికి అండగా చిన్ననాటి స్నేహితులు

రూ.57 వేల ఆర్థిక సహాయం అందజేత



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్

వరంగల్ పట్టణం లోని కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన మూశం సారంగపాణి ఇటీవల అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో చిన్ననాటి మిత్రులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి కుటుంబానికి అండగా నిలిచారు.సారంగపాణితో చిన్ననాటి నుంచి స్నేహబంధం కలిగిన మిత్రులంతా ఒకచోట చేరి తమ వంతు సహకారంగా రూ. 57 వేల ఆర్థిక సహాయాన్ని సేకరించారు. ఈ మొత్తాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వరంగల్ జిల్లా చైర్మన్ బేతి అశోక్ బాబు చేతుల మీదుగా సారంగపాణి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా బేతి అశోక్ బాబు మాట్లాడుతూ,ఆపద సమయంలో స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని అన్నారు.కష్ట కాలంలో బాధిత కుటుంబాలకు మనకు చేతనైన సహాయం అందించడం గొప్ప మానవతా విలువలకు నిదర్శనమని పేర్కొన్నారు.సారంగపాణి మిత్రులు చూపిన ఐక్యత,ఆప్యాయత సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు.స్నేహం అంటే కేవలం సంతోష సమయాల్లో కలిసి ఉండటమే కాకుండా,కష్ట సమయాల్లోనూ ఒకరికొకరు అండగా నిలవడమేనని ఈ చిన్ననాటి మిత్రులు తమ సేవా కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు. మిత్రుడిని కోల్పోయిన బాధలోనూ ఆయన కుటుంబానికి భరోసా కల్పించేందుకు ముందుకు రావడం పలువురి ప్రశంసలు అందుకుంది.ఈ కార్యక్రమంలో లయన్ పోషల సురేందర్, దండు దయాసాగర్,రామ,రమేష్, మహేందర్, యుగేందర్,వెంకన్న,కృష్ణ, జగన్, గోరంటల మనోహర్,మంతెన అమ్రేష్‌తో పాటు పలువురు చిన్ననాటి మిత్రులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తీరని లోటు: స్వాతంత్ర్య సమరయోధుడు వేముగంటి శ్యాంప్రసాదరావు మృతి.. కన్నుమూసిన పోరాట యోధుడు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 4



హుజూరాబాద్ తెలంగాణ ప్రాంతానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్యసమరయోధుడు వేముగంటిశ్యాంప్రసాదరావు (86) ఇకలేరు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన మంగళవారం ఉదయం బీబీనగర్ ఎయిమ్స్ (కా××మీ) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆయన మృతి వార్త తెలిసిన వెంటనే ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలువురు రాజకీయ, సామాజిక ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

?పోరాటాల నుంచి ప్రజా సేవ వరకు..

?పర్వేద గ్రామానికి చెందిన శ్యాంప్రసాదరావు చిన్నతనం నుంచే నిజాం వ్యతిరేక పోరాటాలు, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. సమాజ శ్రేయస్సే ధ్యేయంగా జీవితాంతం క్రమశిక్షణ, విలువలతో కూడిన జీవనాన్ని సాగించారు. ఆయనకు ఒక కుమారుడు వి. మధుకర్ రావు, కుమార్తె రమణి ఉన్నారు.?రమణి, హుజూరాబాద్‌లోని ప్రముఖ న్యాయవాదిగా పేరుగాంచిన దివంగత ఎల్.వి. రమణారావును వివాహం చేసుకున్నారు. శ్యాంప్రసాదరావు మనుమడు, ఎల్.వి. రమణారావు కుమారుడైన ఎల్.వి. అర్జున్(హుజూరాబాద్)ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రజాసేవలో కొనసాగుతున్నారు.?ఎల్.వి. అర్జున్‌ను ఫోన్ ద్వారా పరామర్శించిన పలువురు ప్రముఖులు?శ్యాంప్రసాదరావు భౌతికకాయానికి పలువురు నేతలు నివాళులర్పించడమే కాకుండా, ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.వి. అర్జున్‌కు పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఫోన్ చేసి పరామర్శించారు. అర్జున్ కుటుంబానికి ఈ కష్ట సమయంలో ధైర్యం చెప్పి, తమ అండదండలు ఉంటాయని హామీ ఇచ్చారు.శ్యాంప్రసాదరావు మృతిపై ప్రముఖుల నివాళులు ఢ సంతాపం:శ్యాంప్రసాదరావు భౌతికకాయాన్ని దర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన మరియు ఫోన్ ద్వారా సంతాపం వ్యక్తం చేసిన ప్రముఖులలో...కెప్టెన్ వి. లక్ష్మీకాంతారావు (మాజీ రాజ్యసభ సభ్యులు) ఢ శ్రీమతి సరోజినీ దేవిఈటల రాజేందర్ (మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు)పాడి కౌశిక్ రెడ్డి (హుజూరాబాద్ ఎమ్మెల్యే)వి. నవీన్ చంద్ (తెలంగాణ రాష్ట్ర మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్)వొడితల సతీష్ కుమార్ (మాజీ ఎమ్మెల్యే)వొడితల ప్రణవ్ (కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి)?దాస్యం వినయ్ భాస్కర్ (మాజీ ఎమ్మెల్యే)లక్ష్మణరావు (మాజీ ఎమ్మెల్సీ)కొండ ప్రశాంతి - మురళి మంచికట్ల (కౌన్సిలర్) మరియు ఇతర స్థానిక నాయకులు.?శ్యాంప్రసాదరావు మరణం పర్వేద గ్రామానికి, హుజూరాబాద్ నియోజకవర్గానికి తీరని లోటని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని ప్రముఖులు కొనియాడారు. ఆయన అంత్యక్రియలకు సంబంధించి కుటుంబ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.

హోమియో వైద్య విద్యతో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

- విద్యార్థులకు సూచించిన ఉస్మానియా వర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్ మోలుగారం

- జేఎస్‌పీఎస్ ప్రభుత్వ హోమియో వైద్య కళాశాలలో నూతన విద్యార్థులకు ఇండక్షన్ కార్యక్రమం

మీడియా టుడే,రామంతపూర్, నవంబర్ 04



2026--27 విద్యా సంవత్సరానికి జేఎస్‌పీఎస్ ప్రభుత్వ హోమియో వైద్య కళాశాలలో బీహెచ్ఎంఎస్ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందిన నూతన విద్యార్థులకు ఇండక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మోలుగారం హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అల్లోపతి వైద్యం తర్వాత హోమియో వైద్య విధానానికి కూడా విశేష ప్రాచుర్యం ఉందన్నారు. విద్యార్థులు వైద్య విద్యను నిబద్ధతతో అభ్యసించి, భవిష్యత్తులో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. వైద్య రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అందిపుచ్చుకోవాలని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లింగరాజు మాట్లాడుతూ, ప్రభుత్వ హోమియో వైద్య కళాశాలలో సీటు పొందడం అదృష్టమని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ కృష్ణమూర్తి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ దాసరి పార్థసారథి, డాక్టర్ అనిల్, కళాశాల అధ్యాపక బృందం, నూతన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తాళ్లగూడెంలో కోడిపందాల స్థావరాలపై పోలీసుల మెరుపు దాడులు!

200 నుంచి 300 మంది వరకు పందెం రాయుళ్లు అదుపులోకి?

వాట్సాప్ ప్రత్యేక గ్రూపుల ద్వారా పందాల నిర్వహణ!

తెలంగాణ--చత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో భారీగా కోడిపందాలు..

వారానికి రూ.50 లక్షల నుంచి కోటి రూపాయల వరకు బెట్టింగ్ జరుగుతున్నట్లు సమాచారం!

మీడియా టుడే, ములుగు, నవంబర్ 4:



తెలంగాణ--చత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో గత కొంతకాలంగా గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతున్న కోడిపందాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. కోడిపందాల నిర్వాహకులు ప్రత్యేక వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసుకుని, పందాల నిర్వహణకు సంబంధించిన సమాచారాన్ని క్షణాల్లో చేరవేసుకుంటూ భారీ మొత్తాల్లో బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నట్లు సమాచారం. తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో పందెం రాయుళ్లు ప్రతి వారం సరిహద్దు ప్రాంతాలకు చేరుకుంటున్నట్లు తెలుస్తోంది.

వారానికి రూ.కోటి వరకు బెట్టింగ్‌లు!

సరిహద్దు ప్రాంతాల్లో వారానికి రెండు రోజులపాటు కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు స్థానిక సమాచారం. ఒక్కో వారం సుమారు రూ.50 లక్షల నుంచి కోటి రూపాయల వరకు బెట్టింగ్‌లు జరుగుతున్నట్లు ప్రచారం సాగుతోంది. కోడిపందాల బరి వద్ద జాతరను తలపించేలా ఏర్పాట్లు చేస్తూ, పందెం రాయుళ్లకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

తాళ్లగూడెంలో పోలీసుల ఆకస్మిక దాడులు

ఈ నేపథ్యంలో మంగళవారం చత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా భూపాలపట్నం తాలూకాలోని తాళ్లగూడెం గ్రామంలో కోడిపందాల స్థావరాలపై పోలీసులు ఆకస్మికంగా దాడులు నిర్వహించినట్లు సమాచారం. బీజాపూర్ నూతన ఎస్పీ ఉమేష్ ప్రసాద్ గుప్తా ఆధ్వర్యంలో ఏకకాలంలో నిర్వహించిన ఈ దాడుల్లో సుమారు 200 నుంచి 300 మంది వరకు పందెం రాయుళ్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ సంఖ్యపై అధికారిక నిర్ధారణ రావాల్సి ఉంది.

ములుగు జిల్లా నుంచి పలువురు ఉన్నట్లు ప్రచారం

పోలీసుల అదుపులోకి తీసుకున్న వారిలో ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలానికి చెందిన పలువురు ఉన్నట్లు సమాచారం. లక్ష్మీపురం, దేవాదుల, తుపాకులగూడెం, గుర్రేవుల, రాజన్నపేట, ముప్పనపల్లి, బుట్టాయిగూడెం, ఏటూరునాగారం, సింగారం తదితర గ్రామాల నుంచి కొందరు కోడిపందాలకు వెళ్తున్నట్లు స్థానికంగా చర్చ సాగుతోంది.అలాగే వాజేడు, నూగూరు వెంకటాపురం మండలాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో పందెం రాయుళ్లు పాల్గొంటున్నట్లు సమాచారం. కొందరు సమ్మక్క బ్యారేజీ మీదుగా, మరికొందరు గోదావరి నదిని నాటు పడవల ద్వారా దాటి చత్తీస్‌గఢ్ ప్రాంతానికి చేరుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కుటుంబ సభ్యుల్లో ఆందోళన

పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో భద్రాచలం, మంచిర్యాల, గోదావరిఖని, కరీంనగర్, బెల్లంపల్లి, చెన్నూరు ప్రాంతాలకు చెందిన వారితో పాటు మహారాష్ట్రలోని అంకీస, ఆసరల్లి, టేకడ, పాతగూడెం గ్రామాలకు చెందిన వారు కూడా ఉన్నట్లు సమాచారం. తమ కుటుంబ సభ్యులు కోడిపందాల కోసం వెళ్లి తిరిగి రాకపోవడం, ఫోన్లు స్విచ్ఛాఫ్ రావడంతో వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది.సరిహద్దు ప్రాంతాల్లో కొనసాగుతున్న కోడిపందాల నిర్వహణపై ఇరు రాష్ట్రాల పోలీసులు సమన్వయంతో నిఘా పెంచాలని ప్రజలు కోరుతున్నారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా జరుగుతున్న పందాల నిర్వహణ, భారీగా చేతులు మారుతున్న డబ్బుల వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కోస్గి లో రూ. 5 కోట్లతో సైన్స్ మ్యూజియం: పనులను త్వరితగతిన పూర్తి చేయాలి -- జిల్లా కలెక్టర్ సిహెచ్. ప్రియాంక

కొస్గి మీడియా టుడే నవంబర్ 04 :



కొస్గి పట్టణంలో రూ. 5 కోట్ల భారీ వ్యయంతో నిర్మాణంలో ఉన్న సర్ సి.వి. రామన్ సైన్స్ మ్యూజియం ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిహెచ్. ప్రియాంక, ఐ.ఎ.ఎస్. అధికారులను ఆదేశించారు.మ్యూజియం నిర్మాణ పనులను బుధవారం నాడు ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మ్యూజియం భవన సముదాయంతో పాటు, అక్కడ ఏర్పాటు చేస్తున్న విలువైన వైజ్ఞానిక పరికరాల భద్రతకు సంబంధించి అధికారులు అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు మరియు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మ్యూజియంలో పరికరాల అమరిక, మిగిలిపోయిన ఇతర తుది పనులను రాబోయే రెండు రోజుల్లోనే పూర్తిగా పూర్తి చేసి, ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంచాలని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు మున్సిపల్ చైర్మన్ నాగులపల్లి నరేందర్ మున్సిపల్ కౌన్సిలర్లు పలువురు స్థానిక అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

మోడల్ స్కూల్లో అల్పాహార పథకాన్ని పరిశీలించిన సర్పంచ్ సాంబారీ భారతమ్మ కొమురయ్య

చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , నవంబర్ 04



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్లో విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సాంబారీ భారతమ్మ కొమురయ్య బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న అల్పాహార నాణ్యతను,అక్కడ ఉన్న వసతులను ఆమె స్వయంగా తనిఖీ చేసి, సంతృప్తి వ్యక్తపరిచారు.అనంతరం సర్పంచ్ సాంబారీ భారతమ్మ మాట్లాడుతూ చిగురుమామిడి మండలాన్ని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించే మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు.ఈ పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.ఉదయం పూట నాణ్యమైన అల్పాహారం తీసుకోవడం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని, తద్వారా చదువుపై మరింత ఏకాగ్రత చూపించే అవకాశం ఉంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. పాఠశాలల్లో విద్యార్థులకు నిరంతరం మరింత నాణ్యమైన పౌష్టికాహారం అందేలా అధికారులు, సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్, ఉప సర్పంచ్ పైడిపల్లి వెంకటేష్, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కరువు ప్రాంతం పై మంత్రి ఉత్తరాలు రాయడం కాదు ప్రభుత్వం తో చర్చించాలి

బి ఆర్ యస్ పార్టీ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి




పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా
హుస్నాబాద్ మండలం

హుస్నాబాద్‌నియోజకవర్గ కరువు పై మంత్రి కి పూర్తి అవగాహన కల్గి ఉంది ప్రత్యేక దృష్టి పెట్టి రైతులను ఆదుకోవాలి నియోజకవర్గం లో సరి అయినా వర్షాలు పడక మరో పక్క వ్యవసాయానికి సరిపడే కరెంట్ సరఫరా ప్రభుత్వం చేయలేక కొద్దీ పాటి వేసిన పంటలు ఎండి పోయి పంటల దిగుపడి తగ్గినయ్ హుస్నాబాద్ నియోజకవర్గం పూర్తి గా మెట్ట ప్రాంతం సరి అయినా సాగు నీరు లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు మరో పక్క కోతుల బేడుద తో రోజు రోజు కష్టాలు పడుతున్నారు పంటల కు కనీసం పెట్టిన పడులు వచ్చే పరిస్థితి లేదు వేసిన పంట లో సగం ఎండి పోయినావి తెచ్చిన అప్పుల భారం పడే అవకాశాలు ఉన్నాయి వ్యవసాయానికి తెచ్చిన అప్పులు ఉన్నాయి ఇప్పుడు వాటికీ తోడు ఇవి అవుతాయి అందుగురించి మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టి రాష్ట్ర ప్రభుత్వన్ని ఒప్పించి నియోజకవర్గన్ని కరువు ప్రాంతంగా ప్రకటించే విధంగా చూడాలని రైతుల పక్షాన డిమాండ్ చేస్తున్నాం

మూసీ నదిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

- కేఆర్‌సీ నగర్ వద్ద నీటిలో తేలుతూ కనిపించిన మృతదేహం
- సుమారు 45 ఏళ్ల వ్యక్తిగా గుర్తించిన పోలీసులు
- గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలింపు



మీడియా టుడే,ఉప్పల్, నవంబర్ 04:

ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కేఆర్‌సీ నగర్ వద్ద మూసీ నదిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. బుధవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య కార్మికులు నదిలో శుభ్రత పనులు నిర్వహిస్తుండగా నీటిలో మృతదేహం తేలుతూ కనిపించింది. వెంటనే పెట్రోలింగ్ విధుల్లో ఉన్న ఉప్పల్ పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న కానిస్టేబుల్ మల్లేష్, ఏఆర్‌పీసీ అశోక్ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడికి సుమారు 45 ఏళ్ల ఉంటాయని, నీలం రంగు టీషర్ట్, బూడిద రంగు షార్ట్స్ ధరించి ఉన్నట్లు గుర్తించారు. ఎల్‌ఎన్ కాలనీ పరిసర ప్రాంతాల ప్రజలను విచారించినప్పటికీ మృతుడి వివరాలు తెలియరాలేదు. దీంతో మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించి, మృతుడి గుర్తింపు కోసం పోలీసులు తదుపరి చర్యలు చేపట్టారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విచ్చేసిన స్పందన ఐదవ వార్డు కౌన్సిలర్ సొల్లు సునీత



మీడియా టుడే న్యూస్
సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్
నవంబర్ 4

హుజురాబాద్నియోజకవర్గం లోని ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా వార్డులో ఎవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని 5వ వార్డు కౌన్సిలర్ సొల్లుసునీతతెలిపాం ు.బుధవారం హుజురాబాద్ పట్టణంలోని 5వ వార్డులో కౌన్సిలర్ సొల్లుసునీత ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది.సుస్వాగతంఉచిత కంటిపరీక్ష,ప్రసిద్ధ శరత్ మ్యాక్సివిషన్ ఐ హాస్పిటల్ వైద్య బృందం ఈ శిబిరంలో పాల్గొని వార్డు ప్రజలకు అధునాతన పరికరాలతో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 54 మంది స్థానికులు పాల్గొని కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా సలహాలు, సూచనలు అందించడమే కాకుండా తగిన వైద్య సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, నాయకులు కొలిపాక శంకర్, సిబ్బంది సి ఎల్ ఆర్ పి కే స్వరూప, ఆర్పిజి భాగ్యలక్ష్మి అంగన్వాడి టీచర్ కే అరుణ స్థానిక ప్రజలు నాయకులు పెద్దలు సంఖ్యలో పాల్గొన్నారు.

కుమార్తె ఇంటికి వెళ్తూ అదృశ్యమైన 60 ఏళ్ల మహిళ

- రామంతాపూర్ నుంచి ఘనసారకు బయలుదేరిన జయలక్ష్మి
- గమ్యస్థానానికి చేరుకోకపోవడంతో కుటుంబ సభ్యుల ఆందోళన
- ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు




మీడియా టుడే,రామంతాపూర్, నవంబర్ 04:

రామంతాపూర్‌కు చెందిన భూపతి జయలక్ష్మి (60) అదృశ్యమయ్యారు. నవంబర్ 2వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో శ్రీకాకుళం జిల్లా భామిని మండలం ఘనసార గ్రామంలో నివసిస్తున్న తన చిన్న కుమార్తె స్వాతి ఇంటికి వెళ్లొస్తానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరారు.నవంబర్ 3వ తేదీ ఉదయం 10 గంటల సమయానికి కుమార్తె ఇంటికి చేరుకోవాల్సి ఉండగా, ఆమె అక్కడికి చేరుకోలేదు. దీంతో స్వాతి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి తల్లి రాలేదని తెలిపింది. జయలక్ష్మి వద్ద సెల్‌ఫోన్ లేకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల ఇళ్లతో పాటు తెలిసిన ప్రాంతాల్లో గాలించారు. అయినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో అల్లుడు చెంగల సుందర్‌రావు నవంబర్ 4న ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మురుసు తుఫాను ప్రభావానికి నీట మునిగిన శివ సాయి నగర్ కాలనీ

ఆందోళనలో శివ సాయి నగర్ కాలనీ ప్రజలు

జాడ లేని అధికారులు...



మీడియా టుడే /సత్తుపల్లి నవంబర్- 4

సత్తుపల్లి పట్టణ శివారు కాకర్లపల్లి రోడ్డులో గల శివ సాయి నగర్ కాలనీ మురుసు తుపాను ప్రభావానికి పూర్తిగా మునిగిపోయింది. ఇండ్లలోకి డ్రైనేజ్ వాటర్ ప్రవహిస్తుంది. కాలనీ ప్రజలు ఎంతో ఆందోళన చెందుతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే శివ సాయి నగర్ కాలనీ సర్వనాశనం అవుతుందని భయపడుతున్నారు. 20 సంవత్సరాల నుండి ఇదే ఆందోళన , భయంతో జీవనాన్ని సాగిస్తున్నారు. డ్రైనేజీ సమస్యలు ,పూర్తికాని సిసి రోడ్లు, తాగునీటి సమస్య, వీధిలైట్లు సమస్యలతో బ్రతుకును ఈడుస్తున్నారు. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళిన ఇదిగో చేస్తాము , అదిగో చేస్తాము అంటూ కాలనీని నిర్లక్ష్యం చేస్తున్నారు. కాలనీ ప్రజలు తమ గోడును అనేకసార్లు శాసనసభ్యుల దృష్టికి మరియు మున్సిపాలిటీ చైర్ పర్సన్ దృష్టికి తీసుకొని వెళ్లారు అయినా ఫలితం శూన్యం. ఇంటి పన్నులు కట్టించుకోవడానికి అధికారులు మున్సిపల్ ఆఫీసు నుంచి సమయానికి అధికారులు వస్తున్నారు కట్టించుకుంటున్నారు. కానీ కాలనీలో ఉన్న డ్రైనేజీ గురించి అడిగితే ముఖం సాటేస్తున్నారు. కనీసం కాలనీలో డెంగ్యూ జ్వరాలు ఇంకా అనేక జబ్బులతో బాధపడుతున్నాము అని చెప్పిన బ్లీచింగ్ కూడా చల్లని పరిస్థితి. దోమలు పాములతో నిండి ఉన్న ఈ కాలిని నిర్లక్ష్యానికి గురై కాలనీ ప్రజలు ఆవేదనకు గురవుతున్నారు. ఈ పరిస్థితి ఇలాగే ఉంటే కాలనీ ప్రజలందరూ రోడ్లెక్కి రోడ్లపై వంట వార్పు చేసుకుంటూ ఉండవలసిన పరిస్థితి ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు గుర్తించి శివ సాయి నగర్ కాలనీని సందర్శించి ఇక్కడున్నా సమస్యలు తీర్చాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు. మా పరిస్థితులు ఇలా ఉంటే ఎక్కడున్నారు మున్సిపల్ కమిషనర్ , అధికారులు అంటూ నిలదీస్తున్నారు. ఇప్పటికైనా మా సమస్యను గుర్తించి పరిష్కరించాలని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ కి విజ్ఞప్తి చేస్తున్నారు.

పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడమే జనతా ట్రస్ట్ లక్ష్యం

ఆరోగ్యం ఉంటేనే అన్నీ ఉంటాయి.. పేదవాడికి ఆరోగ్యం అందించడమే నిజమైన సేవ

- డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట,నవంబర్ 4
మీడియా టుడే న్యూస్

ఖానాపురం మండలంలోని రెడ్డి పెద్ద రంగారెడ్డి ఫంక్షన్ హాల్‌లో జనతా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో జనతా ట్రస్ట్, బంధన్ హాస్పిటల్స్, శంకర కంటి ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం, ఐదో విడత ఉచిత కంటి వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దబ్బు ఉన్నవారికి ఎక్కడైనా వైద్యం అందుబాటులో ఉంటుందని, కానీ పేదవారి ఇంటి ముందుకే కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ఉచితంగా తీసుకురావడమే జనతా ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. డబ్బులేక ఏ ఒక్కరూ వైద్యానికి దూరం కాకూడదని, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి మండలంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తామని తెలిపారు. ఆరోగ్యం ఉంటేనే అన్నీ సాధ్యమని, పేదలకు వైద్య సేవలు అందించడం కంటే గొప్ప సేవ మరొకటి లేదని అన్నారు.ఈ శిబిరంలో శంకర కంటి ఆసుపత్రికి చెందిన నిపుణులైన వైద్యులు 976 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 476 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయగా, కంటి శస్త్రచికిత్సలు అవసరమైన 66 మందిని ఉచిత ఆపరేషన్ల కోసం ఎంపిక చేశారు. వీరందరికీ హైదరాబాద్‌లోని శంకర కంటి ఆసుపత్రిలో పూర్తిగా ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులను కూడా ఉచితంగా అందజేయనున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది.అదేవిధంగా బంధన్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ట్రామా, ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్ విభాగాలకు చెందిన సుమారు 12 మంది వైద్య నిపుణులు శిబిరంలో పాల్గొని 268 మందికి పైగా రోగులకు వైద్య సేవలు అందించారు. జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, ఈఎన్‌టీ, పల్మనాలజీ, గైనకాలజీ, డెంటల్, జనరల్ సర్జరీ, పీడియాట్రిక్స్, క్రిటికల్ కేర్ విభాగాల్లో వైద్య పరీక్షలు నిర్వహించారు. రోగులకు బీపీ, షుగర్ పరీక్షలు చేసి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. బంధన్ హాస్పిటల్‌లో చికిత్స పొందే వారికి, శస్త్రచికిత్సలు చేయించుకునే వారికి ప్రత్యేక రాయితీలు, ఆఫర్లు కల్పిస్తామని ఆసుపత్రి ప్రతినిధులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనతా ట్రస్ట్ సభ్యులు, బంధన్ హాస్పిటల్స్, శంకర కంటి ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవిపై రాయపురం సాంబయ్య ఆశలు!

తెలంగాణ రాష్ట్ర చరిత్రలో చట్టసభలకు అవకాశం దక్కని సామాజిక వర్గం.

పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సీనియర్ నాయకుడికి సముచిత గుర్తింపు ఇవ్వాలని ఎరుకల సామాజిక వర్గం ఆకాంక్ష.





వరంగల్ నవంబర్ 4 మీడియా టుడే.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన రాయపురం సాంబయ్య గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవిని ఆశిస్తున్నారు. ఎస్టీ సామాజిక వర్గంలోని ఎరుకల కులానికి చెందిన ఆయన, ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా ఉంటూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారు. పార్టీ పట్ల తనకున్న అంకితభావం, ప్రజల్లో ఉన్న పరిచయాలు, సామాజిక సేవా కార్యక్రమాల నేపథ్యంలో ఈసారి ఎమ్మెల్సీ అవకాశం దక్కుతుందనే ఆశాభావంతో ఉన్నారు.గతంలో మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఎస్టీ రిజర్వ్‌డ్ కావడంతో ఎమ్మెల్యే టికెట్ కోసం ఆశించిన సాంబయ్య, ఎంపీ టికెట్‌ను సైతం ఆశించారు. అయితే పార్టీ అధిష్ఠానం ఆయనకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించలేదు. అయినప్పటికీ ఎలాంటి అసంతృప్తికి తావివ్వకుండా పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ కాంగ్రెస్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేశారు. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం గ్రామగ్రామాన తిరుగుతూ ప్రచారం నిర్వహించి తన రాజకీయ నిబద్ధతను చాటుకున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సాంబయ్య చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రతిపక్షాల విమర్శలకు కాంగ్రెస్ పార్టీ తరఫున సమాధానమిస్తూ, ప్రభుత్వ పనితీరును ప్రజలకు చేరవేస్తున్నారు. పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తున్నారు.ఎన్నికల్లో టికెట్ దక్కకపోయినా పార్టీ కోసం పనిచేయడం, అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండటం ఆయన రాజకీయ ప్రస్థానంలో ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. పదవుల కంటే పార్టీ ప్రయోజనాలకే ప్రాధాన్యతనిస్తూ సీనియర్ నాయకుడిగా తన బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు.ఈ నేపథ్యంలో గవర్నర్ కోటాలో భర్తీ చేయనున్న ఎమ్మెల్సీ స్థానానికి రాయపురం సాంబయ్య పేరును పరిశీలించాలని ఆయన అనుచరులు, ఎరుకల సామాజిక వర్గానికి చెందిన నాయకులు కోరుతున్నారు. రాజకీయంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు, పార్టీ కోసం సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న విధేయులకు గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.ఇన్నాళ్లు పార్టీ కోసం పనిచేసిన సాంబయ్యకు ఎమ్మెల్సీ అవకాశం కల్పిస్తే అది ఆయన సేవలకు దక్కే గౌరవమే కాకుండా, ఎరుకల సామాజిక వర్గానికి రాజకీయంగా సముచిత ప్రాధాన్యత కల్పించినట్లవుతుందని ఆ వర్గం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. మరి కాంగ్రెస్ అధిష్ఠానం రాయపురం సాంబయ్య అభ్యర్థిత్వాన్ని ఏ మేరకు పరిగణనలోకి తీసుకుంటుందో వేచి చూడాలి.

తండాల అభివృద్ధికి బీఆర్ఎస్ హయాంలోనే ప్రాధాన్యం

గిరిజనులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి

గుగులోతు రాజు నాయక్ -అక్కన్నపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు



మహారాజ్ తండా నాయకులు బానోతు భాస్కర్ నాయక్, బానోతు తిరుపతి నాయక్, హాథిరాం అంబానాయక్ తండా నాయకులు లునావత్ జుమ్లా, బీమా, శ్రీరామ్ తండా నాయకులు బానోతు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

అక్కన్నపేట, నవంబర్ 4 : బీఆర్ఎస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా అక్కన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు రాజు నాయక్ మండలంలోని పలు తండాల్లో బుధవారం పర్యటించారు. నూతనంగా మండల అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా హాథిరాం అంబానాయక్ తండా, శ్రీరామ్ తండా, సేవాలాల్ మహారాజ్ తండా, చౌటకుంట తండాలను సందర్శించి పార్టీ నాయకులు, కార్యకర్తలను కలిశారు.ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ గిరిజన ఉప ప్రణాళిక నిధుల ద్వారా అక్కన్నపేట మండలంలోని తండాలకు అనుసంధాన రహదారులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. గిరిజన కార్పొరేషన్ ఏర్పాటు, గిరిజన బంధు కింద రూ.12 లక్షల ఆర్థిక సాయం, తండాలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించడం వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇరుగు రమేష్, భూక్య వీరన్న నాయక్, భూక్య రాజు నాయక్, సేవాలాల్

ఏటా రూ.100కోట్ల బడ్జెట్ కేటాయించే వరకు పోరాటం ఆగేది లేదు

తురకకాశ హక్కుల సాధనకై ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి

జిల్లా సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడేసాబ్ పిలుపు



చిగురుమామిడి మండల రిపోర్టర్
మీడియా టుడే , నవంబర్ 04

తురక కాషా సంక్షేమం కోసం ప్రతి ఏటా రూ.100కోట్ల బడ్జెట్ కేటాయించే వరకు పోరాటం ఆగేది లేదని తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడే సాబ్, జిల్లా అధ్యక్షుడు షేక్ ఖాసీంలు తెలిపారు.తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా సర్వసభ్య సమావేశాన్ని చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో బుధవారం పెద్ద ఎత్తున నిర్వహించారు .కరీంనగర్ జిల్లా తురక కాశ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ కాసిం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘ బలోపేతం,భవిష్యత్తు కార్యాచరణ ,ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడేసాబ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ షరీఫ్, లీగల్ సెల్ ఇంచార్జ్ సయ్యద్ జామిన్ భాష లు హాజరయ్యారు.ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తురక కాశలను ఐక్యం చేస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.సమాజంలో వెనుకబడిన తురక కాశలందరూ తమ న్యాయమైన హక్కుల సాధన కోసం ఏకతాటిపైకి వచ్చి నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రభుత్వాలు తురక కాశల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేయకుండా,వారి సమగ్ర అభివృద్ధి కోసం ప్రతి ఏటా బడ్జెట్ లో రూ.100కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఈ బడ్జెట్ ను అధికారికంగా కేటాయించే వరకు తురక కాశల న్యాయపోరాటం ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగేది లేదని స్పష్టం చేశారు.ముఖ్యంగా సమాజంలో మార్పు తీసుకురావడానికి యువత కీలక పాత్ర పోషించాలని, యువతీ యువకులు మొద్దు నిద్ర వీడి తురక కాశల హక్కుల సాధన కోసం కదలి రావాలని, పోరాటాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ మహాసభలో కొండాపూర్ గ్రామ సర్పంచ్ మార్క రాజ్ కుమార్ గౌడ్ తోపాటు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ రహీం, వలి, ప్రముఖ నాయకులు షేక్ షాదుల్లా, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు జానీ, నిజామాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ కరీం,అష్టల్,జిల్లా వ్యాప్తంగా ఉన్న తురక కాశ సంఘాల ప్రతినిధులు, సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వర్గల్ బీసీ బాలుర హాస్టల్‌లో విషాదం

పదో తరగతి విద్యార్థి ఆత్మహత్య కలకలం

హాస్టల్ లో భద్రత ఏదీ?.. పదో తరగతి బాలుడి బలవన్మరణంతో తల్లిదండ్రుల ఆందోళన

విద్యార్థి మృతి వెనుక వేధింపుల కోణమా?.. విచారణకు డిమాండ్


పాతూర్ గ్రామంలో విషాదఛాయలు



గజ్వేల్ , నవంబర్ 4 (మీడియా టూ డే):

సిద్దిపేట జిల్లా వర్గల్ మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో విషాద ఘటన చోటుచేసుకుంది. మర్కుక్ మండలం పాతూర్ గ్రామానికి చెందిన ఆరే రామ్ చరణ్ (15) అనే పదో తరగతి విద్యార్థి హాస్టల్‌లో మృతి చెందడం కలకలం రేపింది. విద్యార్థి హాస్టల్‌లో ఉరివేసుకొని మృతి చెందినట్లు సమాచారం.ఘటన అనంతరం విద్యార్థి మృతదేహాన్ని పోలీసులు గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కుమారుడి మృతదేహాన్ని ఆసుపత్రికి ఎలా తరలిస్తారని కుటుంబ సభ్యులు పోలీసులను ప్రశ్నించారు. ఈ విషయమై పోలీసులకు, కుటుంబ సభ్యులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.హాస్టల్ వార్డెన్, ప్రిన్సిపాల్‌తో పాటు గణిత ఉపాధ్యాయుడు మహిపాల్ రెడ్డి ఆసుపత్రికి వచ్చే వరకు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించేందుకు అనుమతించబోమని కుటుంబ సభ్యులు స్పష్టం చేస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. తమ కుమారుడి మృతిపై పూర్తి వివరాలు వెల్లడించాలని, ఘటనకు సంబంధించిన బాధ్యుల నుంచి సమాధానం చెప్పించాలని డిమాండ్ చేశారు.విద్యార్థి మృతి ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనతో పాతూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

లక్ష్మీ ప్రసన్న, చందు వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన దొడ్ల వెంకటేష్ గౌడ్



శేరిలింగంపల్లి, నవంబర్ 04 (మీడియా టుడే ప్రతినిధి)

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, ఎన్టీఆర్ నగర్ కాలనీకి చెందిన సీనియర్ నాయకులు నాగరాజు కుమార్తె లక్ష్మీ ప్రసన్న, కుమారుడు చందుల హాఫ్ శారీ, ధోతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై చిన్నారులకు నూతన వస్త్రాలు బహుకరించి, ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, పోశెట్టి గౌడ్, మల్లేష్, ఖలీమ్, హనుమంతు, ఖకీర్, కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ సంచలన లేఖ

బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే హైకోర్టును ఆశ్రయిస్తాం

- ప్రభుత్వానికి ఎమ్మెల్సీ డా. దాసోజు శ్రవణ్ హెచ్చరిక



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, నవంబర్ 04:

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డా. శ్రావణ్ దాసోజు మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు ప్రభుత్వం తెచ్చిన జీఓ 14 సంబంధించి బహిరంగ వినతిపత్రాన్ని విడుదల చేశారు. (1): కేసీఆర్ సాధికారత -- కాంగ్రెస్ అణచివేత: కేసీఆర్ బీసీలకు ఆత్మగౌరవం, స్వయంపాలన కల్పిస్తే... కాంగ్రెస్ ప్రభుత్వం పాశవిక దాడితో వారి హక్కులను కాలరాస్తోంది: ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మండిపాటు (2): బీసీ వ్యతిరేక, ఆధిపత్య అహంకార జీవో 14ను తక్షణమే రద్దు చేయాలి: బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ సంచలన లేఖ (3): ఆత్మగౌరవ భవనాలు: కేసీఆర్ ఇచ్చిన ఆత్మగౌరవ భవనాలపై కాంగ్రెస్ సర్కారు పెత్తనం ఏంటి?: ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ నిలదీత (4): నిర్వహణ హక్కులు: కేసీఆర్ హయాంలో కుల ట్రస్టులకే ఇచ్చిన నిర్మాణ, నిర్వహణ హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు లాక్కుంటోంది?: దాసోజు ప్రశ్న (5): కాపలాదారులా?: కేసీఆర్ బీసీలను యజమానులను చేస్తే... కాంగ్రెస్ తెచ్చిన జీవో 14 వారిని సొంత భవనాల్లో కేవలం కాపలాదారులుగా మార్చింది: దాసోజు తీవ్ర ఆగ్రహం (6): దొరల పాలన: కేసీఆర్ బీసీలకు స్వయం సాధికారత ఇస్తే... కాంగ్రెస్ ప్రభుత్వం గడీల దొరల తరహా నిరంకుశ డిక్టేషన్ అమలు చేస్తోంది: దాసోజు ధ్వజం (7): ఎన్నికలు ఏవి?: కమిటీలకు ఎన్నికలు లేకుండా మంత్రి నామినేషన్లతో నింపడం ప్రజాస్వామ్య విరుద్ధం: దాసోజు శ్రవణ్ (8): ఖర్చులు వారివి -- పెత్తనం మీదా?: కరెంటు బిల్లులు, పన్నులు బీసీలవి... పెత్తనం, అజమాయిషీ మాత్రం కాంగ్రెస్ సర్కారుదా?: తీవ్రంగా మండిపడ్డ దాసోజు (9): సొంత నిధులపైనా ఆంక్షలా?: ప్రజలు చందాలతో, సొంత ఖర్చులతో కట్టుకున్న భవనాలపైనా ప్రభుత్వ ఆధిపత్యమా?: దాసోజు ఫైర్ (10): రాజకీయ సమావేశాలపై బ్యాన్: బీసీల సొంత భవనాల్లో హక్కుల గురించి మాట్లాడకూడదా?... ఈ ఆంక్షలు రాజ్యాంగ విరుద్ధం కాదా?: ఎమ్మెల్సీ దాసోజు (11): ఐక్యతకు గండి: అన్ని బీసీ కులాలు కలిసి ఉమ్మడి సదస్సులు నిర్వహించుకోకుండా అడ్డుకుంటున్న జీవో 14: దాసోజు ఆరోపణ(12): నిధుల లెక్కలేవి?: కేసీఆర్ హయాంలో 41 భవనాలకు మంజూరైన ?95.25 కోట్లలో కాంగ్రెస్ విడుదల చేసింది ఎంత?... నిర్మాణాలు ఎందుకు పూర్తి కాలేదు?: దాసోజు డిమాండ్ (13): న్యాయపోరాటం తప్పదు: బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే జీవో 14ను ఉపసంహరించుకోకపోతే హైకోర్టును ఆశ్రయిస్తాం: ప్రభుత్వానికి ఎమ్మెల్సీ డా. దాసోజు శ్రవణ్ హెచ్చరిక

క్రైస్తవుల విశ్వాసంపై దాడిని సహించేది లేదు.!

అరుణజ్యోతిపై చేయి చేసుకున్న లక్ష్మణ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

మత విశ్వాసాలను గౌరవించాలి.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి: రెవ. పాస్టర్ వరప్రసాద్



మహబూబ్‌నగర్ (మీడియా టుడే ప్రతినిధి) నవంబర్ 04 :

దేవుడిపై విశ్వాసంతో, తాము నమ్ముకున్న క్రైస్తవ మత విశ్వాసాలను వ్యక్తపరుస్తున్న సందర్భంలో అరుణజ్యోతి అనే యువతిపై లక్ష్మణ్ అనే వ్యక్తి చేయి చేసుకున్నట్లు వచ్చిన ఘటనను మహబూబ్‌నగర్ పాస్టర్స్ ఫెలోషిప్ తీవ్రంగా ఖండించింది. ఒక వ్యక్తి మత విశ్వాసాలను ఆచరించడం, వాటిని వ్యక్తపరచడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని, అలాంటి సందర్భాల్లో దాడులకు పాల్పడటం ఆమోదయోగ్యం కాదని పేర్కొంది.ఈ ఘటనపై మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాస్టర్స్ ఫెలోషిప్ చీఫ్ ప్యాట్రన్ రెవ. డాక్టర్ ఎస్. వరప్రసాద్ మాట్లాడుతూ.. క్రైస్తవ మత విశ్వాసాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అరుణజ్యోతి అనే యువతిపై జరిగిన దాడి ఘటనపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి, బాధ్యుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న లక్ష్మణ్‌పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మతం, కులం, వర్గంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ ఇతరుల విశ్వాసాలను గౌరవించాలని, మతపరమైన స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలను అరికట్టాలని కోరారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ నేపథ్యంలో నవంబర్ 10, 2026 మంగళవారం క్రైస్తవులందరూ ఐక్యంగా ముందుకు వచ్చి తమ నిరసన, సంఘీభావాన్ని తెలియజేయాలని పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు పిలుపునిచ్చారు. క్రైస్తవ సమాజం ఐక్యతతో నిలిచి, శాంతియుతంగా తమ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అదేవిదంగా ఈ నెల 10 వ తేదిన ఎంబి చర్చ్ నుండి టూ టౌన్ పోలీస్ స్టేషన్ మీదుగా తెలంగాణ చౌరస్తా వరకు చేపట్టిన ర్యాలీ లో ప్రతి ఒక్క క్రైస్తవులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బి.ఐ. జాకబ్, సెక్రెటరీ జె.ఐ. డేవిడ్‌కోశాధికారి టి.ఎ. స్టీఫెన్ -- (ట్రెజరర్)క్రిస్టియన్ మైనారిటీ పట్టణ అధ్యక్షులు దాసరి శామ్యూల్ ప్రభాకర్, క్రిస్టియన్ జేఏసీ అధ్యక్షులు కాశపోగు ప్రసాద్,చర్చి కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లేక్ వ్యూ కాలనీలో నూతన సెవెరేజ్ లైన్ పనులు ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు











శేరిలింగంపల్లి, హైదర్ నగర్, నవంబర్ 04
(మీడియా టుడే ప్రతినిధి)

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని లేక్ వ్యూ కాలనీ రోడ్ నంబర్ 1లో నూతన సెవెరేజ్ లైన్ పనులను జలమండలి అధికారులు, కాలనీ వాసులతో కలిసి మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే రోడ్ నంబర్ 3లో పునర్నిర్మించాల్సిన సెవెరేజ్ లైన్ పనులకు అంచనాలు సిద్ధం చేసి ప్రతిపాదనలు రూపొందించాలని కోరారు. డివిజన్‌లో ప్రజల నుంచి వచ్చిన వినతులు, తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణనలోకి తీసుకుని అత్యవసర ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తూ సమస్యలులేని ఆదర్శ కాలనీలుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సహకారంతో హైదర్ నగర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి సూపర్‌వైజర్ నరేంద్ర, జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ చట్టాన్ని సవరించిన తర్వాత ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలి



రాయికల్-మీడియా టుడే-నవంబర్ 3:

రాయికల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం అంబెడ్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోడిప్యూటీ తహసీల్దార్ అరుణ్ కుమార్ కు ఎస్సి వర్గీకరణ చట్టాన్ని సవరించిన తర్వాత ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ను తిరస్కరించి ఎస్సి వర్గీకరణ చట్టాన్ని తీసుకొచ్చారని..దింతో మాలలకు ఒక రోస్టర్ పాయింట్ లేకుండా పోయిందని, రోస్టర్ విధానం వలన మాలలు విద్యా, ఉద్యోగాలతో పాటు ప్రమోషన్లు కోల్పోతున్నారని అన్నారు. తెలంగాణ జనాభాలో మూడవ స్థానంలో ఉన్న మాలలకు 5శాతం రిజర్వేషన్లు కేటాయించగా...సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అణచివేయబడుతున్నామని అన్నారు. తక్షణయే ప్రభుత్వం అదనంగా మరో రెండు శాతం పెంచి రోస్టర్ పాయింట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెంగలి గంగాధర్, పుర్రె శ్రీనివాస్, ముక్కెర శ్రీనివాస్, ముక్కెర ప్రసాద్, బురం గంగారాజం, కళేశ్వరం రవి, బైరి రాజేందర్, అచ్చ స్వామి, కొండ కళ్యాణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి






జగిత్యాల-మీడియా టుడే-నవంబర్ 3:

తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని బుధవారం మోడల్ స్కూల్ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రసూనాంబ, జిల్లా విద్యాశాఖాధికారి రాముకు వినతిపత్రం అంద ోశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుదీర్ఘంగా ఉన్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను 15 రోజుల లోపు పరిష్కరించాలని ప్రభుత్వానికి నోటీసు అందించగా గడువు పూర్తయిన స్పందన లేకపోవడంతో ఉపాధ్యాయులు, ఉద్యోగులు దశల వారీగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నామని... అందులో భాగంగా అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారికి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలి



రాయికల్-మీడియా టుడే-నవంబర్ 3:

అత్యవసర సమయంలో వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా మేనేజర్ ఐలయ్య సూచించారు. రాయికల్ పట్టణంలో 108, 102 అత్యవసర సేవల వాహనాలను జిల్లా మేనేజర్ యశోద ఐలయ్య బుధవారం తనిఖీ చేశారు. వాహనాల్లో అందుబాటులో ఉన్న అత్యవసర వైద్య పరికరాల పనితీరును, మందుల నిల్వలను, వాటి గడువు తేదీలను క్షుణ్ణంగా పరిశీలించారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రతి వాహనం అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఈఏంటి చెలిమెల మల్లేశం, పైలట్ అతిఫ్ అలీ,102 పైలట్ మారంపల్లి నాగరాజు తదితరులున్నారు.

పండుగల ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమాలు



రాయికల్-మీడియా టుడే-నవంబర్ 3:

పండుగల ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం చింతలూరు గ్రామంలో దరావత్ ప్రభాకర్ సునీతల ఇదిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమానికి బుధవారం ఎమ్మెల్యే హాజరై చీర కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో మొదటి ప్రాధాన్యతగా గుడిసెలు, రేకుల షెడ్లలో నివసిస్తున్న నిరుపేదలకు అవకాశం కల్పిస్తున్నామని... సిఎం రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల చొరవతో త్వరలోనే రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని, దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు, అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనిత రమేష్, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు శేఖర్ రెడ్డి, మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కోల శ్రీనివాస్, సురేందర్ నాయక్, మోహన్ ప్రసాద్, అల్లెపు నర్సయ్య, అనుపురం శ్రీనివాస్, మోహన్ రావు, ప్రణయ్, బాపురావు పాల్గొన్నారు.

ఇటు తుఫాన్లు.. అటు కరువు

అల్లాడుతున్న రాష్ట్రాన్ని అన్ని విధాలా ఆదుకోండి



అమరావతి, నవంబరు 4

ఆంధ్రప్రదేశ్‌లోని తీర ప్రాంతం తుఫాన్లతో ఇబ్బందులు పడుతుంటే.. మరోవైపు తీవ్ర వర్షాభావం, ఎల్‌నినో కారణంగా రాయలసీమ, ఇంకొన్ని ప్రాంతాలు కరువుతో అల్లాడుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తీవ్ర వర్షాభావంతో వ్యవసాయ రంగానికి జరిగిన నష్టాన్ని, ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను తీర్చేలా అన్ని విధాలా సాయం అందించి, ఆదుకోవాలని కేంద్రబృందానికి విజ్ఞప్తి చేశారు. కరువు పరిస్థితుల అంచనాకు వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖల బృందం సోమ, మంగళవారాల్లో కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో పర్యటించింది. కరువు పరిస్థితులపై అధ్యయనం చేసింది.బుధవారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో సీఎంను కలిసింది. వర్షాభావం, వరుస తుఫాన్లు, పంట నష్టాలు, రైతుల సమస్యలకు ప్రభుత్వం చేపడుతున్న ఉపశమన చర్యలను ఆయన వారికి వివరించారు. 'ఈ ఏడాది సాధారణం కంటే గణనీయంగా వర్షపాతం తగ్గింది. దీంతో ఖరీఫ్‌లో పంటలు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా సీమ జిల్లాల్లో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. సాగునీటితో పాటు తాగునీరు, పశుగ్రాసం సమస్యలు కూడా తలెత్తాయి.అనంతపురం జిల్లాలో దేశంలోనే రెండో అత్యల్ప వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలో 21 జిల్లాల్లోని 412 మండలాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించాం. కరువు నష్టాన్ని అంచనా వేసి, సాయం కోరుతూ ఇప్పటికే కేంద్రానికి విజ్ఞాపన సమర్పించాం. వారం రోజుల్లో మరో రిపోర్టు అందజేస్తాం' అని చెప్పారు. మరోవైపు కోస్తా జిల్లాల్లో తుఫాన్ల కారణంగా పంటలు, ఇతర మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లిందన్నారు. ఈ విభిన్న ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో రాష్ట్రాన్ని ఆదుకునేందుకు కేంద్రం ప్రత్యేకంగా స్పందించి, తగిన సహాయం అందించాలని కోరారు.ప్రకృతి వ్యవసాయాన్ని మరింత విస్తృతంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. అయితే ఈ తరహా సాగుకు వీబీ-జీరామ్‌జీ పథకం కింద కనీస పని దినాలను 200 రోజులకు పెంచి, వ్యవసాయ రంగానికి అవసరమైన పనులకు ఈ పథకాన్ని వినియోగించుకునేలా అవకాశం కల్పించాలని కేంద్ర బృందాన్ని కోరారు. తద్వారా రైతులకు మానవ వనరుల సమస్య తీరతాయన్నారు. 'ప్రస్తుత పరిస్థితుల్లో అర్హులైన కరువు బాధిత కుటుంబాలకు డ్రాట్ కార్డులు జారీ చేసే అంశాన్ని కేంద్రం పరిశీలించాలి.దీనివల్ల కేంద్ర సహకారంతో నిత్యావసర సరుకులను సబ్సిడీపై వారికి అందించే వీలుంటుంది. అలాగే రైతుల రుణాల రీ-షెడ్యూలింగ్ వంటి ఉపశమన చర్యలు అందేలా కేంద్రం సహకరించాలి. భూగర్భ జలమట్టాలు గణనీయంగా పడిపోయాయి. జల్ జీవన్ మిషన్(జేజేఎం) పథకాన్ని మరింత విస్తరించాలి. రైతులకు పంటల బీమా పరిహారంతో పాటు ఇన్‌పుట్ సబ్సిడీ కూడా అందేలా రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అయితే పంటల బీమా క్లెయిమ్స్‌పై కేంద్రం చొరవ తీసుకోవాలి' అని విజ్ఞప్తిచేశారు.శ్రీలంకలోని కొలంబో పోర్టులో నిలిచిపోయిన మిర్చి కంటెయినర్ల అంశంపై ఆయా దేశాలతో సంప్రదింపులు జరపాలని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు సీఎం చంద్రబాబు బుధవారం లేఖ రాశారు. చైనా, బంగ్లాదేశ్, ఇండోనేసియా, థాయ్‌లాండ్, సింగపూర్ లాంటి దేశాలకు వెళ్లాల్సిన 150కి పైగా మిర్చి కంటెయినర్లు కొలంబో పోర్టులో నిలిచిపోయాయని వివరించారు.అర్నబ్, మురసు తుఫాన్లతో పంట నష్టపోయిన రైతులకు తక్షణం తాత్కాలిక సాయాన్ని ప్రకటించాలని కేంద్రాన్ని చంద్రబాబు కోరారు. రైతుల కష్టాలు, సమస్యలపై కేంద్రానికి లేఖలు రాయడంతో పాటు పలుమార్లు కేంద్రమంత్రులతో ఫోన్‌లో మాట్లాడారు. అర్నబ్ తుఫాన్ కారణంగా రూ.4,563 కోట్ల మేర రాష్ట్రానికి నష్టం వాటిల్లినట్లు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రాథమిక నివేదిక పంపింది. మురసు తుఫాన్ కారణంగా 7 జిల్లాల్లోని 465 గ్రామాలు తీవ్రంగా ప్రభావితమైనట్లు కేంద్ర హోం మంత్రికి సీఎం మరో లేఖ రాశారు.కరువు ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి, పంట నష్టాలను అంచనా వేసింది. రైతులతో నేరుగా మాట్లాడి, సమస్యలు తెలుసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం అందించిన వివరాలు, క్షేత్రస్థాయి పరిశీలన ఆధారంగా 15 రోజుల్లో కేంద్రానికి నివేదిక సమర్పిస్తామని బృందం తెలిపింది. ఆ నివేదిక ఆధారంగా రాష్ట్రానికి అందించాల్సిన సాయంపై కేంద్రం తదుపరి చర్యలు తీసుకుంటుంది.

వచ్చే ఏడాదిలోగా రీ సర్వే పూర్తి చేస్తాం: పొంగులేటి

హైదరాబాద్, నవంబరు 4

రైతుల ప్రయోజనాల కోసమే రాష్ట్రంలో భూముల రీ సర్వే చేపడుతున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. భూ సమస్యల పరిష్కారం రైతుల సమక్షంలోనే జరగాలని అధికారులను ఆదేశించారు. రీ సర్వే జరిగే గ్రామాల్లో ప్రతీ రోజూ తహసీల్దార్లు పర్యటించాలని, ఆర్డీవోలు, అదనపు కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించడమే కాకుండా వారానికి ఒకసారి గ్రామాలకు వెళ్లాలని సూచించారు. వచ్చే ఏడాదిలోగా రాష్ట్రంలోని ప్రతీ అంగుళం భూమి సమగ్రంగా సర్వే చేసి భూయజమానులకు వివాద రహిత భూ హక్కులు కల్పించడమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలకు సంబంధించిన భూ సమస్యలపై బుధవారం మేడ్చెల్ జిల్లా కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు.